ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారము, మార్చి 11, 2002

11శా. స. VII స. వాల్యూం -- III నంబరు -- 2

శకసంవత్సరము - 1923, ఫాల్గుణం - 20

## MONDAY, THE 11th MARCH, 2002

**11 L.A. VII S. VOL-- III No. - 2**

***20- PHALGUN , 1923 - S.E.***

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( ఏడవ సమావేశము : పద్నాల్గవరోజు )

**సోమవారము, మార్చి 11, 2002**

సభ ఉ. **8** గం.**30** ని. లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

విషయ సూచిక


1. సభాకార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. జీరోఅవర్

4. అర్జీల సమర్పణ

5. ప్రభుత్వ ప్రతిపాదనలు – ప్రభుత్వ లెక్కల సమితి, అంచనాల సమితి మరియు ప్రభుత్వ రంగ సంస్థల సమితికి సభ్యుల ఎంపిక గురించి

6. రెవెన్యూ శాఖామంత్రి స్టేట్‌మెంట్
   నిజామాబాద్ తదితర జిల్లాలలో వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు సహాయ కార్యక్రమం గురించి

7. ప్రభుత్వ దృష్టికి తేబడిన ఆత్యవసర ప్రజా ప్రాముఖ్యంగా అంశములు
   1. సాగునీటి ప్రాజెక్టు స్థలాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి పరచుట గురించి
   2. కళాకారులకు (వృద్ధులు) పింఛను చెల్లింపులో జాప్యం, సాంస్కృతిక శాఖ

8. 2002 – 2003వ సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థన – నాల్గవ రోజు

| | | | | |
|---|---|---|---|---|
| అభ్యర్థన నెం . | LI | (51) | – | శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానములు, పర్యావరణం |
| అభ్యర్థన నెం . | XLVIII | (78) | – | చిన్నతరహా నీటిపారుదల |
| అభ్యర్థన నెం . | XLVI | (46) | – | పెద్దతరహా నీటిపారుదల, మురుగునీటి పారుదల, వరద నియంత్రణ |
| అభ్యర్థన నెం . | XLVII | (47) | – | మధ్యతరహా నీటిపారుదల |
| అభ్యర్థన నెం . | XLI | (49) | – | విద్యుచ్ఛక్తి అభివృద్ధి |

(కొనసాగింపు)

-----

## సభాకార్యక్రమము

* * **

**( Members from Opposition Parties were on their legs and started repeatedly pleading with Speaker to allow the notices given by them for various Adjournment Motions)**

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam Speak er, in NTR Nagar more than 40 houses were demolished yesterday. These houses are belonging to poor people It looks as if an

earth-quake had demolished all the houses. Let the Government repond to that. Kindly allow our Adjournment Motion.

SRI D. NAGENDER (Asifnagar) : The Hon'ble Revenue Minister never bothers about poor people, because he is a raja.

SRI N. INDRASENA REDDY (Malakpet) : Madam Speaker, it is an important issue. Actually, the said incident happened in my constituency.

SRI D. NAGENDER : Yes Madam, the said incident happened in his constituency, but it is unfortunate that he has not even bothered to give an Adjournment Motion on this.

SRI ASADUDDIN OWAISI : Madam Speaker, all the house-hold articles of the inmates of NTR Nagar were thrown out. Now, they are all living under the sky. The Government owes a responsibility to reply for this.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్):- జస్టిస్ పున్నయ్యగారి రిపోర్టు వున్నదా, లేదా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, నా నియోజక వర్గానికి సంబంధించిన ఇష్యూ. ఇప్పుడు కొన్ని ఇళ్లు కూలగొట్టారు. ఇంకా మూడు, నాలుగు వేల ఇళ్ల వరకు వున్నాయి. గత 15 సంవత్సరాల నుంచీ వాళ్ల అక్కడ వున్నారు. నల్లాలు ఇచ్చామని, రోడ్లు వేశామని చెబుతూ మరల కూలగొట్టే కార్యక్రమం చేపట్టారు. వాళ్లకు నోటీసు ఇవ్వకుండానే ఈ కార్యక్రమం చేశారు. రెవిన్యూ మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

శ్రీ డి. నాగేందర్:- స్టేట్‌మెంట్ ఇవ్వమనండి మేడమ్. ఎన్.టి.ఆర్. నగర్ మీద స్పీచ్‌లుమాత్రం ఇస్తారు. కనీసం ఆ మెటీరియల్ ఎక్కడకు తీసుకువెళ్లారో చెప్పమనండి. అక్కడ ఏమైనా భూకంపం వచ్చి ఇళ్లు పోయాయా? ఇది ముఖ్యమైన ఇష్యూ. అక్కడి ప్రజలు కోలుకోలేని పరిస్థితిలో వున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య:- ఎన్.టి.ఆర్. మీద ఇంత కోపమా?

మేడమ్ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, వారు వాడుకునే వస్తువులను కూడా తీసుకుపోయారు. మానవతా దృక్పధంతో ఆలోచన చేయాలి. పేద ప్రజలనుఈ రకంగా హింసించడం మంచి సాంప్రదాయం కాదు. ప్రభుత్వాన్ని నడిపించే తీరు ఇదేనా అని అడుగుతున్నాను. వేలాది మందిని రోడ్ల మీద పడవేశారు. మొన్న ఎన్నికల సమయంలో మంత్రులు వీధి, వీధికి వచ్చి ఓట్లు అడిగారు. ఇప్పుడేమో ఇళ్లు కూలగొట్టే కార్యక్రమం. ఇంత నిర్దాక్షిణ్యంగా ప్రజలను వేధిస్తూ వుంటే ఎలా?

డాక్టర్ జి. చిన్నారెడ్డి(వనపర్తి):- అధ్యక్షా, మేము ఆర్.డి.ఎస్. ప్రాజెక్టు విషయం మీద అడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము. 27 ఎకరాల స్టాండింగ్ క్రాప్ దాని క్రింద వున్నది. ప్రభుత్వం నీరు ఇవ్వకపోతే పంటలు ఎండి పోతాయి. రైతులు బాధ పడుతున్నారు. ముందుగానే మహబూబ్‌నగర్ జిల్లా కరువు జిల్లా. రైతాంగం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఏప్రిల్ వరకు

వాటర్ రిలీజ్ చేస్తామనే స్టేట్‌మెంట్ ఇప్పించండి. ప్రభుత్వానికి ఆ విధంగా డైరక్షన్ ఇవ్వండి. స్టాండింగ్ క్రాప్ ఎండి పోతున్నది. నీరు ఇప్పించే ప్రయత్నం చేయాలి. చాలా ముఖ్యమైన సమస్య. మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు నిన్న ఆ ప్రాంతాకి వెళ్లి చూచి వచ్చారు కాబట్టి వారిని ఒక మాట చెప్పమని కోరుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా రైతులను కాపాడాలి. ఈ ప్రాజెక్టు క్రింద 87 ఎకరాలు వుంటే కేవలం 37 ఎకరాలకు మించి ఎప్పుడు కూడా నీరు రాలేదు. ఇప్పుడు ఆ 27 ఎకరాలకు నీరు ఇవ్వకపోతే రైతులు అన్యాయమైపోతారు.

MADAM SPEAKER : First of all, I would request all of you to kindly resume your respective seats. Let me read out the Adjournment Motions first.

I have received three notices for Adjournment Motions.

First Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhar Reddy and others with regard to " Saving of Standing Crops in 30,000 acres under Rajolibanda Diversion Scheme (RDS) Ayacut in Mahabubnagar District by releasing atleast 2 TMC of water from Tungabhadra Dam immediately " , has been Disallowed.

Second Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others with regard to " " Saving of Standing Crops in 30,000 acres under Rajolibanda Diversion Scheme (RDS) Ayacut in Mahabubnagar District by releasing atleast 2 TMC of water from Tungabhadra Dam immediately " **,** has been Disallowed.

Third Adjournment Motion given notice of by Sri Asaduddin Owaisi and others with regard to " Demolition of 45 houses at NTR Nagar, in LB Nagar Municipality, as these houses were built more than 20 years ago and belongs to the poor people of SC, BC and Minority Community ", has been Disallowed.

డా. జి. చిన్నారెడ్డి:- రైతులను కాపాడాలి. ఆర్.డి.ఎస్. విషయంలో రైతులనుకాపాడతామని స్టేట్‌మెంట్ ఇప్పించండి.

శ్రీ డి. నాగేందర్:- స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల):- స్టేట్‌మెంట్ ఇప్పించండి.

మేడమ్ స్పీకర్:- స్టేట్‌మెంట్ ఇస్తారు లెండి. కూర్చోండి. రెవిన్యూ మినిష్టర్‌గారు చెప్పండి.

SRI P. ASHOKA GAJAPATHI RAJU : I will certainly look into the matter. I will get it verified.

శ్రీ డి. నాగేందర్:- ఇంత మందిని రోడ్ల మీదకు తేసుకువచ్చి ఏమి తెలియనట్లు మాట్లడుతారు. మంత్రిగారికి ఈ ఇన్సిడెంట్ పట్టినట్లు లేదు.

SRI ASADUDDIN OWAISI : Madam Speaker, they are virtually living under the sky. They have not eaten anything for the last two days.

P. ASHOKA GAJAPATHI RAJU : Madam Speaker, I need some time. I will certainly get it verified.

శ్రీ డి. నాగేందర్:- ఇంత సీరియస్ ఇష్యూ అయినా మంత్రిగారు ఎంత సింపుల్‌గా, ఈజీగా సమధానం చెబుతున్నారు.

మేడమ్ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

డా. జి. చిన్నారెడ్డి:- తమరు ఒక స్టేట్‌మెంట్ ఇప్పిస్తానని చెప్పండి. తప్పకుండా కూర్చుంటాము. 27 వేల ఎకరాల పంటను కాపాడాలని మనవిచేస్తున్నాను.

ఉ.8-40

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

మేడమ్ స్పీకర్:- ప్రశ్న 127 (3812) సభ్యుని అభ్యర్థన మేరకు వాయిదా వేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్:- స్టేట్‌మెంట్ ఇప్పించండి మేడమ్.

SRI Y. RAMAKRISHNUDU : Madam Speaker, I have a submission to make. With regard to Rajolibanda Scheme, the concerned Minister want to do some briefing to the House. But right now he is not available. He would come before the House after some time and do the necessary briefing.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, ఇంకా 3 వేల ఇళ్లు కూలగొడతామంటున్నారు. ముందు వాటిని ఆపండి.

శ్రీ డి. నాగేందర్:- ఇప్పటికి వాళ్లకు వసతి లేదు. కుటుంబాలు రోడ్డు మీదకు వచ్చాయి. స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మేడమ్ స్పీకర్:- వారు చెప్పినది మీరు వింటే గదా?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, 45 వేల ఇళ్లు కూలగొట్టారు.

మేడమ్ స్పీకర్:- 45 వేలు కాదు. 45 ఇళ్లు మాత్రమే. రాజశేఖరరెడ్డిగారు స్పీచ్‌లోకి వెళ్లవద్దు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- స్టేట్‌మెంట్ ఇప్పించండి.

MADAM SPEAKER : Do you want a statement on this. Ok , it is alright. But all of you first resume your respective seats.

మేడమ్ స్పీకర్:- నేను చెబుతున్నాను గదా. మీరు వింటే గదా. ఇకా చాలా స్టేట్‌మెంట్స్ వున్నాయి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- తమరు డైరక్షన్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్:- మంత్రిగారు హౌస్‌లోకి వస్తారని అంటున్నారు గదా.

## తాండూరు మండలం, ఊగిపూరు గ్రామ పేదలకు భూమి కేటాయింపు

ప్రశ్న నెం **.128(3822)**

SRI K. LAXMAN (Musheerabad) : Madam Speaker, will the Minister for Revenue be pleased to state:

a) Whether the Government are aware of the fact that some influenced people are getting benefits from lands assigned to the poor for cultivation in Sy.No. 129 of Oogipur village, Tandur Mandal : and
b) If so, the steps taken by the Government in the matter.

**MINISTER FOR REVENUE (SRI P. ASHOKA GAJPATHI RAJU )** :

Madam Speaker,
a) An extent of Acs..53.29 guntas was assgined to 26 landless poor persons in Sy.No129 of Oogipur village of Tandur Mandal, Ranga Reddy District. However, 28 persons obtained mining leases including 21 original assignees in an extent of Acs.40.03 guntas.
b) The Assistant Director of Mines and Geology, Hyderabad, has been directed to take action against the leaseholders. Action has also been initiated to cancel the assignment already made for violation of conditions of assignments.

డా. కె. లక్ష్మణ్:- అధ్యక్షా, తాండూరు మండలంలోని యోగిపూర్ విలేజ్ విషయంలో మంత్రిగారు ఆ ఇల్లీగల్ లీజ్ హోల్డర్స్ మీద యాక్షన్ తీసుకుంటామని చెప్పడం జరిగింది. వాస్తవంగా గత రెండు దశాబ్దాలుగా ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి, సంబంధిత అసిస్టెంట డైరక్టర్, మైన్స్ అండ్ జియాలజీ దృష్టికి తీసుకరావడం జరిగింది. ల్యాండ్‌లెస్ పూర్‌కు మాత్రమే ఈ గవర్నమెంట్ ల్యాండ్‌ను ఎసెస్ చేశామని మంత్రిగారు చెబుతున్నారు. But that is not the ground reality. I will even give the names. The assignees are not from the weaker sections. I will prove that. One lady, by name Prabhavathi, who is in fact working in a Government Sechool, is also enjoying the lease. She is the lease holder of a particular land.. వాస్తవంగా పేద వాళ్ల ఉపాధి కోసం, వారి వ్యవసాయ నిమిత్తం ఎసైన్ చేసిన

గవర్నమెంట ల్యాండ్‌ను వ్యవసాయ నిమిత్తం గాకుండా ఈ విధంగా అందరు లీజుకు తీసుకుని ఇల్లీగల్ ట్రాన్సాక్షన్ జరిగి క్లొన్ని సందర్భాలలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో కూడా రిజిస్ట్రేషన్స్ జరిగిన ఉదంతాలు వున్నాయి. మంత్రిగారు దానిని గమనించారా? అది తాండూర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో అనేక మంది 129 సర్వే నెంబర్‌లో లీజుకు ఇచ్చి ఇప్పుడంతా కూడా రిజిస్ట్రేషన్ చేసుకుని వారంతా ఈ రోజు లైమ్ స్టోన్ లీజింగ్ యాక్టివిటీ టేకప్ చేస్తున్నారు. ఇవాళ లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారు. ఈ ఎసైనీస్ అందులోనే కూలీలుగా పని చేస్తున్న ఉదంతాలు మంత్రిగారి దృష్టికి వచ్చిందా? వచ్చివున్నట్లయితే ఏమి చర్య తీసుకుంటున్నారు? ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ప్రభావతి లాంటి వాళ్లు అనేక మంది ఈ రోజు లీజ్ హోల్డర్స్‌గా కొనసాగుతున్నారు. వారి మీద ఏమి చర్య తీసుకుంటున్నారు? ఈ గవర్నమెంట్ ల్యాండ్‌ను రిజిష్టర్ చేసిన సబ్ రిజిస్ట్రార్ మీద కూడా ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా?

శ్రీ పి. అశోక గజపతి రాజు:- అధ్యక్షా, ఆ గ్రామంలోని సర్వే నెం. 129లో ఎక్స్‌టెరట్ ల్యాండ్ 81 ఎకరాల 22 కుంటలు. అందుల 53 ఎకరాల 29 కుటలు 1982-83లో 26 మంది వీకర్ సెక్షన్ వాళ్లకు ఇచ్చారు. ఆ 26 మంది ఒరిజనల్ ఎసైనీలు. ఇంకా 21 మంది ఒరిజనల్ ఎసైనీలు పొసెషన్‌లో వున్నారు. 5 మంది ఎసైనీలు ఇద్దరికి అమ్మి వేశారు. The condition on which it was given was agriculture. యాక్చువల్‌గా అక్కడ మైనింగ్ జరుగుతూ వున్నది. చాలా సంవత్సరాల నుంచీ లీజుకు ఇచ్చే కార్యక్రమం నడుస్తున్నది. Mining Department on the strength of the No-Objection Certificate given by MRO.. has given the permission. No, doubt, it is a clear violation. This is the situation. With regard to the name mentioned by the Hon'ble Member, I have to inform that her name was not included in the list.

డా. కె. లక్ష్మణ్:- ఎం.ఆర్.ఓ.లు అంతా కూడా ఎన్.ఓ.సి.లు ఇచ్చారని చెబుతున్నారు. వాస్తవంగా ఎన్.ఓ.సి.లు ఏ ప్రాతిపదిక మీద ఎం.ఆర్.ఓ.లు ఇవ్వడం జరిగింది. ఎందుకంటే అగ్రికల్చర్ పర్పస్‌కు ఎసైన్ చేసిన ల్యాండ్‌లో మైనింగ్ యాక్టివిటీ టేకప్ చేయడానికి అభ్యంతరం లేదని చెప్పడం జరిగిందంటే దీని వలన స్పష్టంగా అర్థం అవుతున్నది. అంటే ఈ ట్రాన్సాక్షన్ చేస్తున్న వ్యక్తులతో అధికారులు కుమ్మకైన విషయం స్పష్టమవుతున్నది. అలాంటి వారి మీద ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా? That lady changed her name to some other name and mortgaged the land to some other person. ప్రభావతి తన పేరు మార్చుకుని ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ చేసుకున్నాననే నెపం మీద వీకర్ సెక్షన్ పేరు మీదనే కొన్నారు. అక్కడ కూడా వీకర్ సెక్షన్ పరిధిలోకి రాదు. ఎప్పుడైతే ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ అని అంటే ఇద్దరిలో ఎవ్వరైనా కూడా ఒక వేళ డౌన్ సెక్షన్ ఎస్.సి. కానీ ఎవ్వరైనా వుంటే ఆ పరిధిలోకి రారు. ఆ రెండింటికి వర్తించవు. ఆ లేడీ వీకర్ సెక్షన్ పేరు మీద ల్యాండ్ పొందింది. దాని మీద ఇద్దరు ఎంజాయ్ చేస్తున్నారు. అది ఏ మాత్రం అగ్రికల్చర్‌కు ఉపయోగపడదనే నిర్ధారణకు వచ్చినట్లయితే దానిని మీరు టోటల్‌గా మైన్స్ అండ్ జియాలజీకి హ్యాండోవర్ చేస్తారా? అలాంటి గవర్నమెంట్ ల్యాండ్ ఎసైన్ చేయకుండా మైన్స్ అండ్ జియాలజీకి హ్యాండోవర్ చేసి మీరే డైరెక్ట్‌గా లీజుకు ఇచ్చినట్లయితే ఓపన యాక్షన్ కానీ, లేకపోతే మైన్స్ అండ్ జియాలజీ నార్మ్స్ ప్రకారంగా ఇచ్చినట్లయితే ఈ ట్రాన్సాక్షన్ చేయడానికి ఆస్కారం వుండేది కాదు. ప్రభుత్వం దాని మీద ఏమెనా చర్య తీసుకుంటుందా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు వ్యవసాయ యోగ్యం కాని భూమి అని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూమిని అగ్రికల్చర్‌కు ఎసైన్‌మెంట్ ఏ రకంగా చేశారు? 1982లో ఆఫీసర్ చేసినట్లు చెప్పారు. ఆ ఆఫీసర్ రిటైరై వుంటారు. రిటైరైన వాళ్ల పెన్షన్ ఇప్పుడు ఆపడానికి చర్యలు తీసుకుంటారా? అదే రకంగా తరువాత వచ్చిన వాళ్లు ఇది వ్యవసాయానికి యోగ్యం కాదని మైనింగ్ లీజుకు ఇచ్చారు కాబట్టి వాళ్ల మీద ఏమైనా చర్య తీసుకుంటారా? లబ్ది దారులు లబ్ది పొందడం లేదు. మధ్యలో వేరే అడ్డుపడుతున్నారని కంప్లైయింట్ ఇచ్చిన తరువాత కూడా వారి మీద చర్య తీసుకోలేదు. మరి ఆ అధికారుల మీద

చర్య తీసుకుంటారా? ఒకే కుటుంబానికి చెందిన అనేక మందికి ఇచ్చారని చెప్పారు. వారి విషయంలో ఏమి చర్య తీసుకుంటారు? ఎప్పటిలోగా చర్య తీసుకుంటారు? ఇప్పుడైనా వెంటనే అక్కడ మైనింగ్ జరగకుండా ఆపుతారా, లేదా?

ఉ.8.50

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు): – షెడ్యూల్డు కులాల వారిలో ఎవరికయితే వ్యవసాయం చేసుకోవడానికి భూములు ఇవ్వబడ్డాయో, ఆ భూముల్ని వాస్తవానికి ఎవరూ సాగు చేసుకోవడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా గాని, కడప జిల్లాలో కాని ఎస్.సి.లుఅనేక మంది సాగు చేసుకోవడం లేదు. కాబట్టి ఎస్.సి.లకు కేటాయించిన భూములను వేరే వాళ్లు ఎవరూ సాగు చేసుకోకుండా ఉండే విధంగా ప్రభుత్వం జిల్లా కలెక్టర్లందరికీ జనరల్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు :– అధ్యక్షా, 1982 సంవత్సరంలో మనం అసైన్ చేయడం జరిగింది. 1993 వరకు అక్కడ వ్యవసాయమే జరిగింది. తరువాత, సక్సెసివ్ ఎం .ఆర్.ఓ.లు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్స్ ఇచ్చారు. 26 మంది అసైనీస్‌లో 21 మంది ఒరిజినల్ అసైనీస్ are doing mining work. Instead of agriculture they are doing mining work. This is the position as on ground. The Hon'ble Member has stated that he will pass on some information. Based on that information, we will definitely act on it. It is very difficult to believe that they belong to single family. Because some people came from minorities, some people came from scheduled castes and some people came from backward classes. There are various communities involved in this whole exercise. So it is very difficult to comprehend that they are single family. Any way, the Hon'ble Members have brought it to our notice, we will have a second look at it. From the year 1993 onwards the M.R.Os., are not expected to give "N.O.C." on assigned lands for the purpose of mining activities. The successive M.R.Os., are also doing it. About dozen M.R.Os., are involved in this issue.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– 1993 నుండి డజను మంది ఎం .ఆర్.ఓ.లను ట్రాన్స్‌ఫర్ చేశారన్నమాట.

SRI P. ASHOK GAJAPATHI RAJU: This is the situtation. Since the Hon'ble Members have brought it to our notice, we will definitely look at it. We will take action as per rules. We have initiated action to cancel the mining licenses, which is one angle of it. But on ground, the land is unfit for cultivation as on today.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– అధ్యక్షా, మంత్రిగారే రెండు సమాధానాలు చెపుతున్నారు. ఒకటేమో, 1993 వరకు అక్కడ అగ్రికల్చర్ చేశారన్నారు. అంటే అప్పటివరకు అది అగ్రికల్చర్‌కు ఫిట్ అంటున్నారు. ఇంకొక వైపు అగ్రికల్చర్‌కు ఫిట్ కాదంటున్నారు. ఇట్లా నేను ఎక్కడా చూడ లేదు స్పీకర్‌గారు. వారు ఆ రకంగా చెపుతారేమిటండీ? ఒకసారి ఫిట్ అంటారు, మరొక్కసారి కాదంటారు. తరువాత మంత్రిగారు మాట్లాడుతూ, 1993 నుండి 12 మంది ఎం .ఆర్.ఓ.లు మారారు, వారంతా డబ్బులు తిని చేశారని అనే ఇంప్రెషన్‌లో మాట్లాడుతున్నారు. మొదట్లో దీని మీద కంప్లయింట్ గవర్నమెంట్‌కు వచ్చింది. అయినా కాని దాని మీద యాక్షన్ తీసుకోలేదు. అక్కడ ఉన్న లబ్దిదారులే చెపుతున్నారు. కంప్లయింట్ వచ్చిన ఎం .ఆర్.ఓ.ల మీద యాక్షన్ ఎందుకు తీసుకోలేదు. వెంటనే ఆ లైసెన్స్‌లను క్యాన్సిల్ చేసి వారి మీద యాక్షన్ తీసుకొంటారా? అదే విధంగా 1982 నుండి ఈ

కేసులో ఇన్‌వాల్వ్ అయిన ఎం ఆర్.ఓ.ల మీద యాక్షన్ తీసుకొంటారా? చాల మంది ఎం .ఆర్.ఓ.లు వారు రిటైర్ అయ్యే ఒకటి, రెండు రోజుల ముందు ఇటువంటి ఆర్డర్స్ పాస్ చేస్తూంటారు. అట్లా ఇవ్వకుండా కనీసం ఆపగల్గిన వాళ్లవుతారు.

SRI P. ASHOK GAJAPATHI RAJU: When the land was assigned in the year 1982 it was fit for agriculture.

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డి :– మళ్లీ అదే చెపుతారేమిటండీ?

SRI P. ASHOK GAJAPATHI RAJU: Unfortunately, when the mining operations started they began digging the land. The stones are cut to the depth of 9-20 feet. Once the top soil is removed and once the stones are mined, it is very unlikely that any agriculture activity can take place. Today, the position is like that. I am giving the status report on the present situation. The conditions of assigned lands are very, very clear. In violation of the conditions of the assigned lands, "N.O.C." have been issued by the M.R.Os. This is the fact, which I know. I do not know as to whether the M.R.Os., have taken money or not. My good friend might know that.. All I can say is that since then so many M.R.Os., were there and action as per service rules will be taken against all of them.

SRI N. INDRASENA REDDY: It indicates that the Government wants to go for mining operations.

SRI P. ASHOK GAJAPATHI RAJU: We have to make up our mind. If Hon'ble Members have any suggestions to make, they are welcome to give. We will think about it.

డా. కె.లక్ష్మణ్ :– మంత్రిగారి సమాధానంలో స్పష్టంగా అర్థమవుతున్నది. మొదలు వ్యవసాయ కోసం ఇవ్వడం జరిగిందన్నారు. ఒక డికేడ్ వ్యవసాయం చేసిన తరువాత, అది వ్యవసాయానికి కుదరడం లేదని చెప్పి, సక్సెసివ్ ఎం.ఆర్.ఓ.లు ఎన్.ఓ.సి. ఇవ్వడం జరిగింది. ఆ తరువాత మైనింగ్ యాక్టివిటీస్ జరుగుతున్నాయి. అది కూడ ఇల్లీగల్‌గా జరుగుతున్నది ఎటువంటి పర్మిషన్ లేకుండా. ఆ ల్యాండ్స్‌ను కూడ రెస్టోర్ చేశారని చెపుతున్నారు. నా దగ్గర డిటేల్స్ ఉన్నాయి. I will pass on the information to the Hon'ble Minister.

మేడమ్ స్పీకర్ :– మీ సజేషన్ ఏమిటి?

డా.కె. లక్ష్మణ్ :– కోట్లాది రూపాయలు విలువ చేసే భూములు అవి. ఈనాడు మధ్యదళారీలు లక్షలాది రూపాయాలు సంపాదిస్తున్నారు. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ముందుకు వచ్చి ఒక హౌజ్ కమిటీని వేసినట్లయితే, వాస్తవాలన్నీ బయటకు రావడానికి అవకాశం ఉంటుంది. ఒకవేళ ఆ భూములు మైనింగ్‌కు ఉపయోగపడతాయనుకొంటే, ఆ భూముల్ని మైన్స్ అండ్ జియాలజీ డిపార్టుమెంట్‌కు హ్యాండోవర్ చేస్తే ప్రభుత్వానికే ఆదాయం వస్తుంది కదా ! అట్లా చేయకపోవడం వల్ల ఒకవైపు ప్రభుత్వ ఆదాయనికి గండి పడుతుంటే, మరొకవైపు మధ్యదళారీలు ఆదాయాన్ని స్వాహా చేస్తున్నారు. అది ఎంతవరకు సబబు? నిజానికి ప్రభుత్వానికి ఆదాయం రాబట్టుకోవాలనే దాంట్లో పారదర్శకత్వం కనుక ఉంటే, వెంటనే హౌజ్ కమిటీని వేసినట్లయితే నిజానిజాలు బయటకు వస్తాయి. గవర్నమెంట్‌కు కూడ ఉపయోగకరంగా ఉంటుంది.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు :– అధ్యక్షా, నేను తమరి ద్వారా హౌజ్‌కు మనవి చేసేదేమిటంటే, 26 మంది ఒరిజినల్ అసైనీ ఉన్నారు. దాంట్లో 21 మంది ఈ రోజు వరకు ఇప్పటి వరకు కూడ ఉన్నారు. It is not as if those twenty one people are not doing agriculture. They are doing the mining work. That is the difference. About five people have

sold their assigned lands. The sale of assigned land is also illegal. This angle is also there. Today, it is not fit for agriculture. I will take the suggestions of the Hon'ble Members and will come to a conclusion The Hon'ble Member said that he will pass on some information and based on that information we will make up our mind and act on it.

## దేవాదాయ భూములకు రక్షణ

ప్రశ్న నెం .129 (4281)

Smt. Pinninti Varalakshmi (Visakhapatnam-II) , and Sri N. Swami Das(Thiruvuru) Will the Minister for Endowments be pleased to state:

a) Whether it is a fact that the Government are taking appropriate steps for the protection of Endowment lands which are being encroached;
b) Whether it is a fact that the Government have decided to issue Pattedar Pass Books for Temple lands (Devuni Manyam); and
c) If so, the time from when it will be implemented?

**MINISTER FOR ENDOWMENTS (SRI D. SIVA RAMA RAJU):**

a) Yes, sir.
b) Yes, sir.
c) It is under implementation.

SMT. P. VARALAKSHMI: Hon'ble Speaker, I am sure the Government is well aware of the fact that the endowment lands are spread through out the State and thousands of acres are fast disappearing because of encroachments. These temple lands which are given by various devotees for taking up regular activities of the temple and for the survival of the temples are now being encroached upon only due to the negligence of the Government. These lands are very valuable and the crores of rupees worth lands are now in the hands of land grabbers.

My first question is that whether the Government has taken any steps to survey the endowments lands? How many acres of land is there and how many acres of land has been encroached? Whether the Government has computerised the survey report so as to prevent further encroachments and loss of revenue to the Government? Whether the Government has taken any decision to offer the land for sale to the tenants who have taken these lands for cultivation under lease at market value or to go for public auction?

I would also like to know as to whether the Government has taken any steps to dispose off the temple lands by selling it at market value to the protected tenants as per G.O.Ms. No.442, Revenue department, dated 19-09-1995. The revenue collected from the tenants in possession of cultivable lands was supposed to be used for the regular activities and for survival of the temples.

Thirdly, it is true that the Government has denied to offer the Ramalingeswara Temple land at Anantagir Mandal, Nalgonda District to one Mr. Danala Vengaiah at market value as per the third column of G.O.Ms.No.442, dt. 19-09-1995 and the case is pending in the court of law. Many such cases are pending in the courts. Has the Government taken any steps to dispose off these cases in the near future? I would also like to know as to whether the temple lands are auctioned for the public.
ఉ.9.00

శ్రీ డి. శివరామరాజు :– మేడమ్ స్పీకర్, వరలక్ష్మి గారు అడిగేరు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న వాల్తేరు ప్రాంతంలో అతి ముఖ్యమైన సింహాచల దేవస్థానానికి 11 వేల చిల్లర ఎకరాలు దేవస్థానానికి ఉండాగా దాదాపు ఐదారు వందల ఎకరాలు తప్ప మిగతావన్నీ అన్యాక్రాంతం అయినాయి. దాని కోసం ప్రతి సర్వే నెంబరునూ, మేడమ్‌కు కూడా తెలుసు, అవి ఏ కేటగిరీకి ఆ కేటగిరీ విడదీసి 400 ఎకరాల వేకెంట్ ల్యాండును 'ఉడా' కి అప్పగించి, ఆక్షను పెట్టాము. ఆక్షను పెడితే ఫస్టు ఫేజ్‌లో రూ.3 కోట్ల 70 లక్షల, 30 వేల 893 రాగా, రెండవ ఫేజ్‌లో రూ.3 కోట్ల, 14 లక్షల, 90 వేల 701 రాగా, తదుపరి ఫేజ్‌లో రూ.3 కోట్ల 2 లక్షల 4 వేల 686 నిన్న, మొన్న, 8,9,10 తేదీలలో జరిగిన ఆక్షనులో వచ్చిన ఎమౌంటు. వేకెంటుగా ఉన్న వాటిని ఆక్యుపై చేసి, లోగడ తమరు చెప్పిన జీఓలు కేన్సిల్ చేసి, ఎకౌంటెట్ జనరల్, లా మినిస్టరు, లా సెక్రటరీ, రెవెన్యూ మినిస్టరు, ఫైనాన్సు మినిస్టరు, నేను కూర్చుని ఆ 11 వేల ఎకరాలలో రెగ్యులర్ చేయగా దానికి రూ.3 కోట్లు వచ్చింది. అది కూడా మంచి స్పీడుగా నడుస్తోంది.

ఇక లీజు ల్యాండ్సు సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంటు ప్రకారం గార్డెన్సు తప్ప మిగిలింది తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. ఆ ల్యాండ్సు కూడా సుప్రీం కోర్టు ఆర్డర్సు మింజువలే ఏప్రిల్ లో మొదలు పెట్టి పబ్లిక్ ఆక్షనుతో టెంపుల్ మేనేజ్‌మెంటుకు జమకట్టి, మిగిలిన టౌన్సులో ఉన్న వాటి విషయంలో ఒక పోలసీ కోసం సబ్ కమిటీ వేశారు. అందులో రెవెన్యూ మినిస్టరు రెవెన్యూ ల్యాండ్సు కోసం, మునిసిపల్ మినిస్టరు మునిసిపల్ ల్యాండ్సు కోసం, నేను నా ల్యాండ్సు కోసం అవి అన్యాక్రాంతం కాకుండా చేయాలని కృషి చేస్తున్నాం. ప్రభుత్వం తప్పకుండా కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను.

తమరు ఒకసారి న్యాయం ఆలోచించాలి. ఈ ఎండోమెంట్సు విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు నాకు ఎంతో స్వేచ్ఛ ఇచ్చారు. ఎప్పుడూ అడ్డు రాలేదు. నన్ను క్యాబినెట్ నుంచి తీసివేయమని వారికి ప్రెషర్సు కూడా వచ్చాయి. పోర్టు ఫోలియో మార్చమని అన్నారు. అయినప్పటికీ వారు కఠినంగా ఉండి, ఈ వ్యవహారం తేల్చమని చెప్పారు గానీ ఒక్కముక్క కూడా ఇందులో ఇంటర్‌ఫియర్ కాలేదు.

గౌరవ సోదరీమణి హాథీరాంమఠ్ అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. వారు చెప్పిన సలహాలు తీసుకుని, దేవాలయ ఆస్తులను కాపాడటానికి సర్వ ప్రయత్నాలూ చేస్తామని హామీ ఇస్తున్నాను.

శ్రీమతి పి. వరలక్ష్మి :– మంత్రి గారూ, నేనడిగిన మొదటి ప్రశ్న ఏమిటంటే, ఇటువంటి టెంపుల్ ల్యాండు ఎన్ని ఉన్నాయి? ఎన్ని ఎన్‌క్రోచ్ అయ్యాయో వాటిని సర్వే చేయించి, కంప్యూటర్ రికార్డులలో పెట్టారా?

రెండవది, కొన్ని ల్యాండ్సును కల్టివేషను పర్పస్‌కు టెనెంట్సుకు ఇచ్చారు. వచ్చిన ఆదాయం ద్వారా ధూపదీప నైవేద్యాల కొరకు దాతలు ఉద్దేశించి, కల్టివేషనుకు ఇచ్చారు. ఆ విధంగా కల్టివేషను చేస్తున్న రైతులకు మార్కెట్ వాల్యూకు అమ్ముతారా? ఇటీవల నా దృష్టికి వచ్చింది, నేనిందాకా కోట్ చేశాను, నల్గొండ జిల్లాలో కల్టివబుల్ ల్యాండ్సును తీసుకుని హౌసింగ్ కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిసింది. దీని వల్ల ప్రభుత్వానికి నష్టం. అటు వాటి మీద ఆధారపడిన రైతులకు కూడా నష్టం. కనుక దయచేసి, కల్టివేషను చేసుకునే ఫార్మర్సుకు వాటిని మార్కెటు వాల్యూకు ఇచ్చే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

శ్రీ డి. శివరామరాజు :– మేడమ్ స్పీకర్, వారు అడిగినదానికి సమాధానం, మొత్తం ఆస్తి 3 లక్షల 72 వేల ఎకరాలు వెట్, డ్రై, గార్డెన్, ఫారెస్ట్ సైట్సుతో కలిపి ఉన్నది. అందులో ఎన్‌క్రోచ్‌మెంటుకి గురైన వెట్ ల్యాండు 5,902.68 సెంట్స్ / కుంటాస్. డ్రై ల్యాండ్ 21,062.11 ఎకరాలు, సైట్సు 78.33 ఎకరాలు ప్లస్ 9, 53,103.99 యార్డ్స్. మొత్తం 27 వేల ఎకరాల 43.12 ప్లస్ 9,53,103.99 యార్డ్స్ ఎన్‌క్రోచ్ అయ్యాయి. ఈ ఎన్‌క్రోచ్‌లో పొసెషన్ లోకి తీసుకున్నది, వెట్ 88 ఎకరాల 66 సెంట్లు. డ్రై ఒక వెయ్యీ 609. వేకెంట్ సైట్‌లో 0.49 సెంట్సు, 17,170 స్క్వేర్ యార్డ్స్. అలాగే షాప్స్ అండ్ బిల్డింగ్సు 23.

కల్టివేట్ చేస్తున్న రైతులకు అమ్ముతారా అని అడిగేరు. డైరెక్టుగా అమ్మడానికి సిద్ధంగా లేము. అవసరాన్ని బట్టి ఉపయోగం లేదంటే, అమ్మడమో లేక ఓపెన్‌గా లీజుకి ఇవ్వడమో సుప్రీం కోర్టు జడ్జిమెంటు ప్రకారం ఏది లాభసాటిగా ఉంటే దానిని చేస్తాము తప్ప చేస్తున్న ప్రతి వారికీ అమ్మము. కాని చట్ట ప్రకారం రెండున్నర ఎకరాల వెట్ ల్యాండు, 5 ఎకరాల డ్రై ల్యాండు ల్యాండ్ లేని పేదవారికి చట్ట ప్రకారం హక్కు కల్పించిన చోట్ల, వాటి జోలికి వెళ్లము. మిగిలింది, ఆ పద్ధతి ద్వారా అన్యాక్రాంతం కాకుండా చూస్తామని చెబుతున్నాను.

ఉ.9.10

డా.జి. ఉమ (తెనాలి) :- అధ్యక్షా, భక్తితో భగవంతుని పూజ కోసం దాతలు దానం చేసిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. దేవాలయ భూములకు సంబంధించి ఉన్న నిబంధనలు, వాటి అమలులో ఉన్న లొసుగులను ఆధారం చేసుకుని అన్యాక్రాంతం అవుతున్నాయి. కాబట్టి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? ఈనాడు భూముల ద్వారా వస్తున్న ఆదాయం చాలా తక్కువగా ఉంటున్నది. గ్రామాలలో కౌలు కింద ఉన్న దేవాలయ భూముల ద్వారా వస్తున్న ఆదాయాన్ని పెంచే ఆలోచన ఏదీ అధికారులు చేయడం లేదు. రాష్ట్రంలో ప్రతి దేవాలయ భూముల నుంచి ఎంత ఆదాయం వస్తోంది? వాటిని కంప్యూటరైజ్ చేసుకుని, ప్రతి జిల్లాలో ఆ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో మినిస్టరు గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ) :- మంత్రి గారు దేవాలయ భూములకు పట్టాదారు పాస్‌బుక్కు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ పంపిణీకి విధానం ఏమిటి? దానితోబాటు ఈ రోజు దేవాలయ భూములు చాలామటుకు గ్రామాలలో అతి తక్కువ ధరకు లీజుకు తీసుకుని చేస్తున్నారు. ఉదాహరణకు మా ఆళ్లగడ్డలో చింతగుంట్ల గ్రామం ఉంది. అక్కడ ఎకరం 5 లేక 6 వేలు ఉంటే, దేవాలయ భూములు రూ.200 లకు పోతున్నాయి. దానికి వ్యతిరేకంగా చర్య తీసుకోవాలంటే, కోర్టుకు పోయి ఆటంకాలు కల్పిస్తున్నారు. కాబట్టి వారు కోర్టుకు పోకుండా ఏదైనా ఎమెండమెంటు తీసుకువచ్చే అవకాశం ఉందా? అదే కాకుండా స్థానికంగా ఉండే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు రైతులతో లాలూచీ పడి కోర్టులలో వారికి సహకరిస్తున్నారు చాలా చోట్ల. కాబట్టి దీనిని గురించి కొత్త చట్టం ఏదైనా తెచ్చే ఆలోచన ఉందా?

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు):- నమస్కారం అమ్మా . పాప ప్రక్షాళన చేసుకుందామనుకుని, పుణ్యం మూటకట్టుకుందామని భగవంతునికి కైంకర్యం చేసిన ఆస్తులు రాష్ట్రంలో దాదాపు 4 కోట్ల 30 లక్షల ఎకరాలుంటాయి. దీనిలో కనీసం 2 కోట్ల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. ఇది వాస్తవం.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, భూ మండలం అంతా దేవుడిది అయితే అప్పుడే అది 4 కోట్లు అవుతుంది. నిజానికి అంత లేదు. కొంచెం మాత్రమే.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- దాదాపు ప్రతి సంవత్సరం అన్ని దేవస్థానాల ఆదాయం కలిపి రూ.600 కోట్లు దాకా మనకు వస్తోంది. అది కూడా ట్రస్టుబోర్డ్సు వెయ్యని గ్యాప్ పీరియడ్‌లో అవుతున్నాయి. పైగా, ఒకే అధికారికి చెక్ పవర్సు, డెసిషన్ పవరు ఉండటం వల్ల ఈ కార్యక్రమాలు యధేచ్ఛగా, నిరాఘాటంగా జరిగిపోతున్నాయి. వాళ్లకు, ట్రస్టు బోర్డు మెంబర్సుకు కంబైండ్‌గా డెసిషన్ మేకింగ్ పవర్ ఇస్తే ఇవి తగ్గుతాయి. మరి ఇద్దరూ కలిసిపోతే వారు గుడిలో లింగాన్ని, గుడిని కూడా మింగేస్తారు. అప్పుడు మనం ఏం చేయలేం.

ట్రస్టు బోర్డు నియామకాలు రాజకీయంగా ఉంటున్నాయి. దురదృష్టకరమైన పరిస్థితి ఏమిటంటే, పుట్టి బుద్ధెరిగి ఏ రోజూ దేవాలయానికి దేవుడిని చూడటానికి రాని వారికి ట్రస్టు బోర్డు మెంబర్‌షిప్ ఇవ్వడం జరుగుతోంది.

అలాగే ధూపదీప నైవేద్యాలకు కూడా ఖర్చు చేయలేని దీనస్థితిలోని దేవాలయాలున్నాయి. వాటిని కనీసం 6ఎ ప్లస్ 8 స్థాయి దేవాలయాలకు ఎడాప్షన్ ఇస్తే బాగుంటుంది.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం) :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. చిన్న చిన్న దేవస్థానాలు, తక్కువ ఆదాయం వచ్చేవి చాలా ఉన్నాయి. ధూపదీప నైవేద్యాలకు కూడా సరిపడా ఆదాయం రాకపోవడం, భూములు అన్యాక్రాంతం కావడం, సేద్యం చేయలేని పరిస్థితులు ఉన్న చోట్ల ఆ భూములను ఎస్‌సి, ఎస్‌టిలు కొనుక్కోవడానికి గతంలో ప్రతిపాదనలు చేసింది. అటువంటి వారికి అమ్మడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా? ఆ విధంగా చేయడానికి అవకాశం ఉందా? గతంలో ఎస్‌సి కార్పొరేషను ద్వారా దేవస్థానం భూములు కొంటామని చెప్పారు. దళితులు కౌలుదార్లుగా ఉన్న చోట్ల తక్కువ ఆదాయం ఉన్న చోట్ల ఈ విధంగా చేస్తారా అని మీద్వారా అడుగుతున్నాను.

Smt. R. SHOBHA (Madanapalli): Madam Speaker, I would like to know how many cases of encroachment of Endowment lands are pending in the courts and whether sufficient strength of officers were posted to look into these encroachments. Recently, the Government of Karnataka filed petitions to get back the lands belonging to Hathiram Mutt. What steps are being taken by our Government to protect these lands.

శ్రీ డి. శివరామరాజు :- మేడమ్ స్పీకర్, ఈ భూములున్న చోట్ల చాలా వరకూ అన్యాక్రాంతం అయిపోయాయని చెప్పారు, ఇది నగ్న సత్యం. ఇది స్వాతంత్ర్యం రాక ముందు నుంచి ఉంది. 1947 వ సంవత్సరం తర్వాత ఎవరూ పది ఎకరాలు ఇచ్చిన వాళ్లు లేరు. అప్పటో మహానుభావులు కొందరు దశాబ్దాలు, శతాబ్దాల కిందట ఇచ్చిన కోట్లాది విలువైన ఆస్తులివి. ఈ ప్రభుత్వం వచ్చేసరికి రూ.12 కోట్లు లీజు మీద వచ్చేది. తర్వాత రూ.18 కోట్లకు పెరిగింది. ఈనాడది రూ.24 కోట్లు లీజు మీద వస్తున్నట్లు రికార్డు ఉంది. అట్లాగే గ్రాస్ ఇన్‌కంలో ప్రభుత్వం వచ్చేసరికి రూ.265 లక్షలు ఆదాయం ఆనాడు వస్తే, ఈనాడు రూ.450 కోట్లు వస్తోంది.

తమరు అర్థం చేసుకోండి. అంతా పవిత్రంగా ఉందని అనడం లేదు. మీరు సహకరిస్తే, సుప్రీం కోర్టు జడ్జిమెంటు ప్రకారం చేస్తాము. కొన్ని కోట్లు అంటున్నారు, అంత లేదు. వాటిని ఖచ్చితంగా వసూలు చేయడానికి సుప్రీం కోర్టు బలమైన తీర్పు ఇచ్చింది.

దత్తత గురించి అడిగేరు. టెంపుల్స్ దత్తత అనేది మంచి ప్రపోజలు. వీలున్నంత వరకూ ఆలోచిస్తాము.

మేడమ్ చెప్పినట్లు హతిరామ్ మఠం ఆస్తులు వారు చెప్పినదే కాకుండా, ఇతరచోట్ల కూడా అనగా బొంబాయిలో ఒక వీధి, నాసిక్‌లో కూడా వందల ఎకరాలుంది. కర్ణాటకలో ఉంది. మద్రాసులోనూ, తిరుపతిలో కూడా అనేక చోట్ల హతిరాం మఠాల ఆస్తులున్నాయి. ఆ ప్రకారం మఠాల ఆస్తుల వివరాలు సేకరించాము.

మొత్తం 3 లక్షల 72 వేలు ఎకరాలుంటే, ఇన్‌ఛార్జిలను వేసిన మూలంగా అవి 3 లక్షల 76 వేలకు పెరిగి, 4 వేల ఎకరాలు కొత్తగా కనుక్కొని నోటీసులు ఇచ్చి స్వాధీనం చేసుకునే ప్రయత్నం జరుగుతోంది. అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నాము.

ట్రస్టు బోర్డ్సుకి ఎప్పుడో ఇచ్చాము. అసిస్టెంటు కమిషనరు, డెప్యూటీ కమిషనరు, కమిషనరు, గవర్నమెంటు పరిధిలలో చేస్తూనే ఉన్నారు. సమస్య లేదు. ఏవైనా మిగిలిపోతే, లిస్టు ఇస్తే వేయిస్తాము.

ఉ 9 . 20

## ఎస్.సి./ఎస్.టి. విద్యార్థులపై వెచ్చించిన నిధుల రీఇంబర్స్‌మెంటు

ప్రశ్న నెం . 130(3952)

సర్వశ్రీ డా పి శంకర రావు(షాద్‌నగర్), డి ఎస్ రెడ్యానాయక్(డోర్నకల్), డా వై ఎస్ రాజశేఖర రెడ్డి, ఎం మారెప్ప(ఆలూరు) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. షెడ్యూల్డుకులాలు/షెడ్యూల్డు తెగల విద్యార్థులకు ఫీజు, అయిన ఇతర చార్జీలకు సాంఘిక సంక్షేమ శాఖ నుండి రీ ఇంబర్స్‌మెంట్ ఫండ్స్‌ను పొందడంలో విశ్వవిద్యాలయాలు సమస్యలను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా ?
ఆ.అయితే, ఈ విషయంలో ఏమిచర్యను తీసుకుంటున్నారు ?

**సాంఘిక సంక్షేమ శాఖమంత్రి (శ్రీ జె ఆర్ పుష్పరాజు )**

అ. లేదండీ . 2001–2002 సంవత్సరంలో విశ్వవిద్యాలయాలలోని విద్యాసంస్థలలోని పోస్ట్‌మెట్రిక్ కోర్సులను చదువుతున్న అర్హులైన షెడ్యూలు కులాల విద్యార్థులు అందరి విషయంలో డిసెంబరు వరకు రెన్యువల్ అయిన కేసులకు సంబంధించి ట్యూషన్‌ఫీజు, ఇతర ఫీజును రీ–ఇంబర్స్ చేయడమయింది . 2001–2002 సంవత్సరానికి జనవరి నుండి మార్చి వరకు రెన్యువల్స్ అయినవాటికి ఫీజులను, క్రొత్త దరఖాస్తులను ఇప్పుడు చేపట్టడమయింది . నాటిని మార్చి 2002 నాటికి చర్య తీసుకోవడమవుతుంది .
ఆ. పై విధంగా చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ డి. గోపాల్ (సూర్యాపేట) : మేడమ్ స్పీకర్, మీద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే, యూనివర్సిటీలలో దళితవిద్యార్థులకు ఫీజులు, స్కాలర్‌షిప్స్ రీఇంబర్స్‌మెంట్ చేయనందున వారు ఇబ్బందిపడుతున్న మాట వాస్తవమేనా ? మొన్ననే సెంట్రల్ యూనివర్సిటీని విజిట్ చేసినపుడు అక్కడి ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు సరైన టైంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఫీజులు చెల్లించనందున వారిని బయటకు వెళ్లగొట్టడం జరిగింది . మెస్ బిల్లులు కూడా ప్రభుత్వం చెల్లించలేదు . 1994 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు నెలకు రు 600 కాదు, ఎంత ఖర్చయితే అంత చెల్లించడం జరుగుతుందని చట్టం తెచ్చాము . దానిని ఎందుకు ఇంప్లిమెంట్ చేయడంలేదు ? దయచేసి సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ జె. ఆర్. పుష్పరాజు : మేడమ్ స్పీకర్, గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎరియర్స్ అన్నీ తీర్చడం జరిగింది . రెన్యువల్స్ డిసెంబరు నెలవరకు ఇచ్చాము . పోతే ఇప్పుడు ఫ్రెషష్ చేసి మిగిలిన ప్రాసెస్ చేసి ఇవ్వడం జరుగుతుంది . చిట్టచివరి విద్యార్థి వరకు ఈ మార్చి 31 లోపల స్కాలర్‌షిప్స్, ఇతర ఫీజులు రీ ఇంబర్స్ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను .

శ్రీ డి. గోపాల్ ః అధ్యక్షా, యూనివర్సిటీలకు చెల్లించవలసిన ఎమౌంట్ ఏదయితే ఉందో, దాని విషయంలో ఎవరికయినా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసి , డబ్బు పేచేస్తామని చెప్పి పరీక్షలకు వారు హాజరయ్యే విధంగానూ, మెస్ బిల్లులు కట్టే విధంగాను మంత్రిగారు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ జె ఆర్ పుష్పరాజు ః మేడమ్ స్పీకర్, ఇందాకే మనవిచేసినట్లుగా 2001-2002 సంవత్సరానికి బడ్జెటరీ ప్రొవిజన్ రు 108 కోట్లు ఉంటే ఈనాడు ముఖ్యమంత్రిగారు ప్రకటించిన స్పెషల్ ప్యాకేజి వలన కేంద్రం నుండి రావలసిన నిధులు పూర్తిగా రావడం వలన రు 170 . 63 కోట్లు రావడం జరిగింది . రు 108 కోట్లకు గాను రు 170 ఇస్తాము . అంటే బడ్జెటరీ ఎమౌంట్ కంటే రు 62 కోట్లు అధికంగా ఇస్తున్నాము . ఈ విషయంలో ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . మార్చి 31 లోపల రాష్ట్రవ్యాప్తంగా పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్, ఎరియర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను . మార్చి 31 లోపల మనం సెషన్‌లోపలే ఉంటాము . చిట్టచివరి విద్యార్థివరకు స్కాలర్‌షిప్స్, రెన్యూవల్స్ ఇవ్వడం జరుగుతుంది .

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, ఎస్‌సి ఎస్‌టి విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్స్, ఫీజు రీఇంబర్స్‌మెంట్‌లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి రెన్యూవల్స్ మనకు ఉన్నాయా లేదా ? రీ ఇంబర్స్‌మెంట్ చేసిన తరువాత ఎయిడెడ్ కాలేజీలు, స్కూల్స్ యుటిలైజ్ చేసుకుంటుంటే, మనం ఈ విద్యార్థులను పట్టి పీడిస్తున్నారు . ఈ విషయం మీ దృష్టికి వచ్చిందా రాలేదా ? వస్తే ఏ రకమైనచర్యలు తీసుకుంటున్నారు ? చెప్పండి .

శ్రీ పి డేవిడ్ రాజు (సంతనూతలపాడు)ః అధ్యక్షా, తమద్వారా గౌరవమంత్రివర్యులను అడుగుతున్నాను . ప్రైవేటు విద్యాసంస్థలలో మెడికల్, ఇంజనీరింగ్ వంటి టెక్నికల్ కోర్సులు చదివే ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు వేలాది రూపాయలు ట్యూషన్ ఫీజు క్రింద చెల్లిస్తున్నారు . దానికి గాను ప్రభుత్వం తిరిగి ఆ విద్యార్థులు చెల్లించిన ఫీజులు రీ ఇంబర్స్ చేస్తున్నారా లేదా తెలియజేయాలని కోరుతున్నాను .

శ్రీ జె ఆర్ పుష్పరాజు ః మేడమ్ స్పీకర్, ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులకు రెండు రకాలుగా ఫ్రీసీటు, పేమెంట్ సీటు అని ఉండడం జరుగుతుంది . మెడిసెన్‌లో చేరిన దళిత విద్యార్థులకు పూర్తి స్వంత హాస్పిటల్ కలగిన కాలేజ్ అయినప్పుడు సంవత్సరానికి రు 90 వేలు, స్వంత హాస్పిటల్ కలిగినా గవర్నమెంట్ హాస్పిటల్ మీద ఆధారపడి నిర్వహించబడుతున్న ప్రైవేటు కాలేజికి రు. 70వేలు, పూర్తిగా గవర్నమెంట్ హాస్పిటల్ మీద ఆధారపడి నిర్వహించబడుతున్న కాలేజీలకు రు 60 వేలు చొప్పున ప్రతి విద్యార్థికి ఫీజు రీఇంబర్స్‌మెంట్ చేయడం జరుగుతోంది . అదే మాదిరిగా బిడిఎస్ కోర్సు కు రు 57 వేలు ఇవ్వడం గ్రుతోంది . ఇంజనీరింగ్‌కు సంబంధించి రు 36 వేలు, రు 8 వేలు డెవలప్‌మెంటు ఫీజు క్రింద రాష్ట్రప్రభుత్వం రీఇంబర్స్ చేయడం జరుగుతోంది .

## శ్రీకాకుళం జిల్లా, కవిటి వద్ద కొబ్బరి పరిశోధనా కేంద్రాన్ని నెలకొల్పుట

ప్రశ్న నెం . 131(4487)

శ్రీ ఎం వి కృష్ణారావు(ఇచ్ఛాపురం) – గౌరవనీయులైన చక్కెర, ఉద్యానవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. గౌరవ ముఖ్యమంత్రిగారు 1999 లో శ్రీకాకుళం జిల్లా కవిటి మండలాన్ని సందర్శించినపుడు ఆ మండలంలో కొబ్బరి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ యిచ్చిన విషయం వాస్తవమేనా ?
ఆ. అయితే, ఆ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

**చక్కెర, ఉద్యానవనాల శాఖ మంత్రి( శ్రీ పి నారాయణస్వామి నాయుడు)**

అ. అవునండీ, గౌరవ ముఖ్యమంత్రిగారు కొబ్బరి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించారు .

ఆ. అంతేకాకుండా, ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో సంప్రదించి ఈ విషయాన్ని పరిశీలించడమవుతుంది .

శ్రీ ఎం వి కృష్ణారావు : ముఖ్యమంత్రిగారు సూత్రప్రాయంగా కాదండీ, ఏర్పాటుచేయడానికి అంగీకరించారు . అది ఏర్పాటుచేయడానికి కావలసిన 35 ఎకరాల ఎండోమెంట్స్ ల్యాండ్ ఐడెంటిఫై చేయడం జరిగింది . దానికి కాంపెన్సేషన్ ఇవ్వడానికి ఇచ్చాపురం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ముందుకు వచ్చింది . ఐ డెంటిఫై చేసిన 35 ఎకరాల భూమి హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌వారు ఎప్పుడు తీసుకోబోతున్నారు ? కోకోనట్ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటుచేయడానికి గాను ఈ బడ్జెట్‌లో ఏదయినా కేటాయింపు మంత్రిగారు చేస్తున్నారా ?

శ్రీ జి అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం) : అధ్యక్షా, ఆరోజు శ్రీకాకుళం జిల్లాలో సైక్లోన్ డీవేస్టేషన్ వలన ముఖ్యమంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు వచ్చారు . వచ్చి ఎస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది . ఇది కాకుండా ఎర్రనల్లి అనే తెగులు కూడా ఈ కొబ్బరికి వస్తున్నది . దీనివలన చాలావరకు రైతాంగం దెబ్బతింటున్నారు . ముఖ్యమంత్రిగారు ఎస్యూరెన్స్ ఇచ్చినపుడు ఖచ్చితంగా ఆటోమ్యాటిక్‌గా అవుతుంది, ఇందులో మాకు ఎటువంటి బేధాభిప్రాయం లేదు . మంత్రివర్యులు ఒకసారి డిపార్ట్‌మెంట్‌ను కన్సల్ట్ చేసి , ఈ విషయం పర్స్యూ చేసి ఇప్పించాలని కోరుతున్నాను .

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి : అధ్యక్షా, ఈ మధ్య కొబ్బరికి నల్లితెగులు ఇతర జబ్బులు వస్తున్నాయి . దీనికి ఆచార్య ఎన్ జి రంగా విశ్వవిద్యాలయం ద్వారా కాకుండా, దీనిపై అవగాహన ఉన్న ప్రత్యేకసంస్థను ఏర్పాటుచేయడం మంచిది . శ్రీకాకుళం జిల్లా కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర ప్రాంతాలలో కొబ్బరి పంట అధికంగా ఉండే ప్రాంతాలల్లో కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లా ప్రాంతాలలో కొబ్బరి పరిశోధన కేంద్రానికి సంబంధించి ఏదన్నా సంస్థ ఏర్పాటుచేసే ఆలోచన ఉందా అని మీద్వారా మంత్రివర్యులను అడుగుతున్నాను .

శ్రీ కె అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, ఈ కొబ్బరి పరిశోధన కేంద్రం శ్రీకాకుళం జిల్లాలో ఎప్పటినుండో అడుగుతున్నాము . అది ఎప్పుడో స్థాపించవలసిన అవసరం ఉంది . గత రెండు సంవత్సరాల ముందు సూపర్ సైక్లోన్ రావడం వలన ముఖ్యమంత్రిగారు పర్సనల్‌గా సందర్శించి అక్కడ హామీ ఇవ్వడం కూడా జరిగింది .

ఉ.9.30

దానికి కావలసిన ఏర్పాట్లు అన్ని కూడా ఆ ప్రాంతాలలో మేము ఇచ్చాము. ఇప్పటికే ఆలస్యమైంది. ఎందుకంటే, ఈ ఆంధ్ర రాష్ట్రంలో కోనసీమ తరువాత ఎక్కువ కొబ్బరి పంట పండించే జిల్లా శ్రీకాకుళం జిల్లా కాబట్టి ప్రతి సంవత్సరం అనేకమైన వ్యాధులు వచ్చి రైతాంగం చాలా నష్టపోతున్నారు కాబట్టి ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ సంవత్సరం దానిని స్థాపించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.నారాయణ స్వామి నాయుడు : అధ్యక్షా, కొబ్బరి పరిశోధనా కేంద్రం, తూర్పు గోదావరి జిల్లాలోని అంబాజీపేటలో పూర్తి స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయి. అయినను, శ్రీకాకుళం జిల్లాలో కొబ్బరి తోటల పరిశోధనకు సంబంధించి వివిధ పరీక్షలను జరుపుట కొరకు ఒక అనుబంధ సంస్థను నెలకొల్పుట కొరకు తగు చర్యలు తీసుకోవడం జరిగింది. అంతే కాకుండా ఎర్రమల్లి వ్యాధి గురించి గౌరవ సభ్యులు అడిగారు. దాని గురించి రు.3.70 కోట్లు ఇది వరకే వివిధ జిల్లాలలోని సంబంధిత అధికారులకు పంపించడం జరిగింది. ఆ చర్యలు వారు తీసుకుంటున్నారు. అంతే కాకుండా అచ్చన్నాయుడు గారు అడిగారు, వారికి నేను ముందే చెప్పాను. తప్పకుండా ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థను శ్రీకాకుళం జిల్లాలోని కవిటి మండలంలో స్థాపించడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని మీ అందరికీ మనవి చేస్తున్నాను.

MADAM SPEAKER: From now onwards, Single Supplementaries.

## గిరిజన స్వయం ప్రతిపత్తి మండలాల ఏర్పాటు

ప్రశ్న నెం.132(4144)

సర్వశ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం), నోముల నర్సింహయ్య గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

అ.త్రిపుర, పశ్చిమ బెంగాల్, అస్సాం, మధ్యప్రదేశ్ మొదలగు రాష్ట్రాలలో ఏర్పాటు చేసిన విధంగా రాష్ట్రంలోని గిరిజనుల ఆర్థిక స్థితిని మెరుగు పరచడానికి స్వయం ప్రతిపత్తి గల గిరిజన మండళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?
ఆ. అయితే, దానికి సంబంధించిన వివరాలు ఏమిటి?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎం.మణికుమారి)**

అ. లేదండి
ఆ.ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, ఇంత అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం వచ్చేసరికి సింగిల్ సప్లిమెంటరీ అంటున్నారు.

మేడమ్ స్పీకర్ : సభ్యులందరూ సహకరిస్తే అన్ని క్వశ్చన్లూ 9.30 లోపలే వచ్చేస్తాయి.

శ్రీ సున్నం రాజయ్య ః కొంచం టైమ్ ఇవ్వాలి. త్రిపుర, బెంగాల్, మధ్య ప్రదేశ్, అస్సాం వంటి రాష్ట్రాలలో గిరిజనుల సమగ్ర సంక్షేమం, సమగ్రాభివృద్ధి కోసం, హక్కుల పరిరక్షణ కోసం, ఒక స్వయం పరిపాలనా మండలిని ఏర్పాటు చేసారు. మన రాష్ట్రంలో కూడా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి, వరంగల్లు, అదిలాబాదు, ఖమ్మం జిల్లాలలో ఐ.టి.డి.ఎ.లు, శ్రీశైలంలో 'మాడా' ప్రాజక్ట్, నెల్లూరులో యానాది ప్రాజక్ట్ వున్నాయి. గొలుసుకట్టుగా ప్రక్క ప్రక్కనే ఆనుకుని వున్న గిరిజన ప్రాంతాలకు ఒక కౌన్సిల్‌ను ఏర్పాటు చేసి, షెడ్యూల్డు ప్రాంతంగా ప్రకటించడానికి మీరు ఆలోచిస్తున్నారా లేదా?

మిగతా రాష్ట్రాలలో జరిగినట్లుగానే మన రాష్ట్రంలో కూడా సమాజానికి, నాగరిక ప్రపంచానికి దూరంగా వున్న గిరిజనుల సమగ్రాభివృద్ధికి, భాష, నాగరికత, విద్య, వ్యవసాయాలలో అభివృద్ధి చెందడానికి ఒక కౌన్సిల్ ఏర్పాటు చస్తే బాగుంటుంది. ఆ విధంగా చేయవలసిన అవసరం కూడా వుంది. బెంగాల్‌లో కొండ ప్రాంతాల అభివృద్ధికి డార్జిలింగ్ కేంద్రంగా హిల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసారు. త్రిపురలో గిరిజన ప్రాంతాలకన్నిటికీ కలిపి ఒక కౌన్సిల్‌ను ఏర్పాటు చేసారు. మన రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలలో కొండ ప్రాంతాలైనటువంటి వెనుకబడిన ప్రాంతాలలో, మొత్తం 10 ఐ.టి.డి.ఎ.లకూ కలిపి భద్రాచలం కేంద్రంగా ఒక మండలిని ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నారా లేదా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీమతి ఎం.మణికుమారి ః అధ్యక్షా, రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ ప్రకారంగా అస్సాం, మేఘాలయ, త్రిపుర మొదలైన రాష్ట్రాలలో గిరిజన ప్రాంతాలలో పరిపాలనా నిమిత్తం, కొన్ని గిరిజన ప్రాంతాలను స్వయం ప్రతిపత్తిగల జిల్లాలు మరియు ప్రాంతాలుగా గుర్తించడం జరిగింది. ఈ ప్రాంతాలలో ప్రాంతీయ గిరిజన మండలులను ఆర్టికల్ 244(2) ప్రకారం ఏర్పాటు చేయడం జరిగింది. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం అనుసూచిత ప్రాంతాలు కలిగిన ప్రాంతాలలో మరియు 6వ షెడ్యూల్ వర్తించిన చోట్ల గవర్నర్ గారు రాష్ట్రపతి గారికి వార్షిక నివేదికను అనుసూచిత ప్రాంతాలలోని పరిపాలనా విధానాలపై సమర్పించినందుకు గిరిజన సలహా మండలిని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విధంగా ఇప్పటి వరకు రాష్ట్రంలో10 ఐ.టి.డి.ఎ. ప్రాంతాలున్నాయి. అదే విధంగా ట్రైబల్ సబ్ ప్లాన్ ఏరియాలోవున్న వాటికి 'మాడా' ఏర్పాటు చేసుకుని, గిరిజనులందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నాము కాబట్టి స్వయం ప్రతిపత్తి గల మండలాలను ఏర్పాటు చేసే ప్రసక్తే లేదని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య ః అధ్యక్షా, రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ ప్రకారం మిగతా రాష్ట్రాలలో చేసారు. మన అసెంబ్లీ ఒక తీర్మానాన్ని చేసి రాష్ట్ర పతికి పంపిస్తే, మన రాష్ట్రంలోకూడా గిరిజనులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి వీలుంటుంది. మినిస్టర్‌గారు అవసరం లేదని దాట వేస్తున్నారు. మన రాష్ట్రంలో ఒక తీర్మానం చేస్తే, వారిని 6వ షెడ్యూల్‌లో చేర్చడానికి వీలుంటుంది.

శ్రీమతి ఎం.మణికుమారి ః మన దగ్గర 5వ షెడ్యూల్ ప్రకారం జరిగిందని చెబుతున్నాను. మనది 6వ షెడ్యూల్ వర్తించని రాష్ట్రంగా వుంది కాబట్టి చేసే ప్రసక్తే లేదని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య ః అధ్యక్షా, ప్రభుత్వం దీనికి ఒక రూపం తీసుకురావడానికి గాని, ఒక చట్టం తీసుకు రావడానికి గాని సుముఖంగా లేనందుకు, రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం అవకాశాలు కల్పించకపోవడానికి నిరసనగా మా పార్టీ తరపున మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

## డి.డి.ఆర్.సి.లను తిరిగి ఏర్పాటు చేయుట

ప్రశ్న నెం.133(4500)

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి(బాల్కొండ) – గౌరవనీయులైన ఆర్థికశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. జిల్లా అభివృద్ధి సమీక్షా సంఘాన్ని (డి.డి.ఆర్.సి.) పునర్వ్యవస్థీకరిస్తున్న మాట వాస్తవమేనా?
ఆ. అయితే, అందుకు గల కారణాలేమిటి, క్రొత్త సంఘం యొక్క స్వరూపమేమిటి, సమర్ధవంతమైన పర్యవేక్షణకు ఇచ్చే అధికారాలేమిటి, జిల్లాలలో చేపడుతున్న అభివృద్ధి పనులేమిటి?

**ఆర్థిక, ప్రణాళిక, శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి (శ్రీ వై.రామకృష్ణుడు)**

అ. లేదండి
ఆ.ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి : అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టర్ గారు చాలా టెక్నికాలిటీస్‌లోకి పోయి అనవసరంగా సభా సమయాన్ని ఎక్కువ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. The DDRCs have been repeatedly and continuously from time to time reconstituted and whenever there is a Cabinet expansion అటువంటి సందర్భాలు జరుగుతూనే వున్నాయి. మరి వారు 'లేదు' అనే మాట చెబుతున్నారు. అధ్యక్షా, there is an apprehension that the DDRCs are being misused by the Government. అనేది ఒకటి. ఎక్కడెక్కడైతే ఎలక్టెడ్ బాడీస్ వున్నాయో, జిల్లా పరిషత్తులలో కాని, గతంలో కూడా మేము స్పష్టంగా చెప్పడం జరిగింది. మండల వ్యవస్థలో మీరు నోడల్ అధికారులను పెట్టి మండలాలను డైల్యూట్ చేసారు. ఈ రోజు డి.డి.ఆర్.సి. లో కూడా they are superceding the constitutionally elected Zilla Parishads which is against the very spirit of the constitutional amendment. కాని, nevertheless, the Government is still continuing the DDRCs. అయితే నా ప్రశ్న మినిస్టర్ గారికి ఏమిటంటే ప్రత్యేకమైన నిధులు ఈ డి.డి.ఆర్.సి.ల కంట్రోల్‌లో వున్నాయా? వుంటే, ఆ నిధులను మీరు ఏ విధంగా డిస్‌పర్స్ చేస్తున్నారు. దానికి ఏమైనా పద్ధతి, గైడ్‌లైన్స్ అనేవి వున్నాయా? ఉంటే పాటిస్తున్నారా? ఈ డి.డి.ఆర్.సి. లు how often they are supposed to meet డి.డి.ఆర్.సి. లు నెలకొకసారి కలవాలనో, రెండు నెలల కొకసారి కలవాలనో ఖచ్చితంగా రూల్స్ ప్రకారం కాని, యాక్ట్ ప్రకారం కాని నిర్ణయించారా? ఆ ప్రకారం డి.డి.ఆర్.సి.లు కలుస్తున్నాయా?

ఒకవేళ if they are not meeting as per the guidelines, what are the reasons for it and what steps are being initiated by the Government to meet as per the said guidelines. గతంలో ఈ రిఫార్మ్స్ మాట మాట్లాడిన సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక సభలో చెప్పారు, that there is a thinking in the Government to convert these DDRCs into Planning Boards. ఈ జిల్లా వ్యవస్థను కూడా ఇంకా పటిష్టంగా నడపడానికి if the DDRCs are converted into Planning Boards, ప్లానింగ్ బోర్డ్స్‌లో ఎలక్టెడ్ జడ్.పి.టి.సి. సభ్యులందరినీ కూడా దీంట్లో సభ్యులుగా వుంచి మీరు ఏదైనా నిర్ణయాలు తీసుకుంటారా? And finally, Madam Speaker, I am just concluding. During the course of every DDRC meeting they are moving resolutions.
ఉ.9.40

చివరగా ఈ డిడిఆర్‌సి మీటింగ్స్ ప్రతి జిల్లాలో ఎప్పుడయినా జరిగినప్పుడు వారు ఆ జిల్లాకు సంబంధించి కొన్ని తీర్మానాలు మూవ్ చేస్తున్నారు. ఆ తీర్మానాల్లో ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం లేకుంటే యాక్షన్ తీసుకోవడానికి ఏదయినా కమిటి ఉందా? ఇప్పటివరకూ ఈ జిల్లాల నుండి వచ్చిన తీర్మానాలు ఎన్ని, దాని మీద ఏమి చర్యలు తీసుకున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు: సురేష్‌రెడ్డిగారు నిలబడుతూనే అలిగేషన్ పెట్టడమేకాకుండా, వారు డీవియేట్‌అయి వేరే మండల్ నోడల్ ఆఫీసర్స్ గురించి చెప్పడం జరిగింది. టైమ్ లేదు. ఇది సింగిల్ సప్లిమెంటరి. డిడిఆర్‌సిలు రీకాన్‌స్టిట్యూట్ చేయడం లేదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. మనము ఆర్టికల్ 243 జడ్‌డి, జడ్‌ఇ ప్రకారంగా 73, 74వ అమెండ్‌మెంట్ ప్రకారంగా డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటిలను అపాయింట్ చేయవలసిన అవసరం ఉంది. కాబట్టిడిడిఆర్‌సి స్థానంలోడిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీలు, రాజ్యాంగ అమెండ్‌మెంట్ 73, 74 ప్రకారంగా కాన్‌స్టిట్యూట్ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. క్యాబినెట్ అప్రూవ్ చేసింది. కాబట్టి డిడిఆర్‌సి రీకాన్‌స్టిట్యూట్ చేయవలసిన అవసరం లేదు. కొత్త కమిటీలను డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీలని అంటాము. అవి త్వరలో వస్తున్నాయని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. దానికి స్పెసిఫికేషన్‌గా డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమీషన్ ఏ విధంగా కాన్‌స్టిట్యూట్ చేయాలో కంపోజిషన్ దాని ఫంక్షన్ ఇచ్చారు. 73,74 అమెండ్‌మెంట్, ఆర్టికల్ 243 జడ్‌డి, జడ్‌ఇ రెండింటిలో స్పష్టంగా చెప్పారు. వాటికి అనుగుణంగా రేపు డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీలు కాన్‌స్టిట్యూట్ అవుతాయి. ఆ కంపోజిషన్ ఫంక్షన్ గురించి మనం ఒక చట్టం తయారుచేయవలసిన అవసరం ఉంది. ఛైర్మన్, మెంబర్స్ గురించి వారు చెప్పారు. మిగతా మెంబర్స్ ఎలా ఉంటారనేది ఆ కంపోజిషన్ గురించి మనం చట్టం తయారుచేయాలి. చట్ట ప్రకారంగా అన్నీ చేయాలి. దానిని ప్రిపేర్ చేస్తున్నాము. ఎగ్జామిన్ చేస్తున్నాము. అది రాగానే డిడిఆర్‌సిలీ డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీలు వస్తాయి. అవి ఏమేమి శాంక్షన్స్ ఇస్తున్నారు, ఇప్పుడున్న డిడిఆర్‌సి గురించి అడిగారు. నీరు, మీరుకు శాంక్షన్ ఇస్తున్నాము. డీసెంట్రలైజ్డ్ ప్లానింగ్ క్రితం సంవత్సరం నుండి పెట్టాము. దీనికి ఫండ్స్ డిడిఆర్‌సి ఇస్తుంది. జన్మభూమి ఫండ్స్ కూడా డిడిఆర్‌సి ఇస్తుంది. అది కాకుండా ప్రతి క్వార్టర్లీ మీట్ అవ్వాలని అనుకున్నాము. రెవ్యూ గురించి ఎప్పుడయినా ప్రభుత్వం నుండి స్పెషల్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చినప్పుడు ఫుడ్ ఫర్ వర్క్, ఇవన్నీ రెవ్యూ చేయడానికికూడా వారు చేసే కార్యక్రమాలు కొన్ని ఉన్నాయి. ఆ జిల్లాలో ఏవయినా కార్యక్రమాలు సక్రమంగా అమలుజరిగాయాఅనే దాని మీద రెవ్యూ చేసే అవకాశం వారుచూస్తున్నారు. ఆ విధంగా ఫంక్షన్ చేస్తున్నది. ఇప్పుడు మనకు వచ్చిన దాని ప్రకారంగా ఈనాడు రీకాన్‌స్టిట్యూట్ చేయవలసిన అవసరం లేదు. We are going for DDRC as per the 73rd and 74th Constitutional Amendments.

డా.యం.వి. మైసూరారెడ్డి(కమలాపురం): ఇది సింగిల్ సప్లిమెంటరీఅని నాకు తెలుసు. ఒక్క క్లారిఫికేషన్...

మేడమ్ స్పీకర్: మనం ఒక సిస్టంను అడాప్ట్‌చేస్తున్నాము. ఆ విధంగా వెళితే ఏ విధమయిన అభ్యంతరం లేదు. మీరు అడిగిన తరువాత ఇంకొకరు అడుగుతారు, అలాగే కంటన్యూ అవుతుంది. దయచేసి కోఆపరేట్ చేయండి. ఇంకా సమాచారం కావాలంటే ఇంకొక ఫార్మ్‌లో రండి, నేను అలౌ చేస్తాను.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: డిడిఆర్‌సి స్థానంలో రాజ్యాంగపరంగా డిపిసిని రీకాన్‌స్టిట్యూట్ చేస్తామని అన్నారు. అయితే సరే. రీకాన్‌స్టిట్యూట్ చేసే సమయంలో మా అభిప్రాయాలు చెబుతాము. But, as of today, the DDRCs are not meeting according to the guidelines. కాబట్టి ఈ ఫంక్షన్ అవుతున్న డిడిఆర్‌సిలు ఏ ఉద్దేశ్యంతో పెట్టారోదాని ప్రకారంగా పని చేయడం లేదు. క్వార్టర్లీ సమావేశమవ్వాలని మంత్రిగారు అన్నారు. Actually, they are supposed to meet once in two months. But, now they are meeting once in a quarter. రెండవది ఫండ్స్ గురించి అడిగాను. వారు చెప్పారు. డీసెంట్రలైజ్డ్ ప్లానింగ్ క్రింద కొన్ని నిధులున్నాయని అన్నారు. అవి డిస్‌పోజ్ చేయడానికి గైడ్‌లైన్స్ ఉన్నాయి. అవి ఫాలో కావడం లేదు. ఫాలో కావడానికి ఏమయినా చర్యలు తీసుకుంటారా? మీరు నీరు, ఫుడ్ ఫర్ వర్క్ ఉన్నాయని అన్నారు. కొన్నిచోట్ల

ఫుడ్‌ఫర్ వర్క్ జరగలేదు. దానికి స్పెసిఫిక్ గైడ్‌లైన్స్ లేవు. వారికి ఏ జిల్లాల వారీ వీలునుబట్టి నడిపిస్తున్నారు. Till the constitution of DPBs, let these DDRCs be continued. కాబట్టి డిపిఆర్‌సి ఫంక్షన్ కావడానికి స్పెసిఫిక్‌గా ప్రభుత్వం నుండి క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకొని మళ్లీ ఒకసారి కలవడానికి నిర్ణయాలు తీసుకుంటారు. The more specific point is about resolutions of DDRCs, because the DDRCs have got their own limitations. కాబట్టి నిర్ణయాలు తీసుకునే పరిస్థితి డిడిఆర్‌సిలో ఉంది. సమావేశంలో నిర్ణయాలు డిడిఆర్‌సి కేవలం తీర్మానం రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తున్నారు. దాని మీద ఏమి చర్య తీసుకుంటున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడుః డిడిఆర్‌సిలన్నీ ఎఫెక్టివ్‌గా పనిచేస్తున్నాయి. దానిలో అనుమానం ఏమీ లేదు. ఇక్కడ ఒక స్కీమ్‌కి సంబంధించినంతవరకూ ఒక రకమయిన నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ఫుడ్ ఫర్ వర్క్ ఏ విధంగా చేయాలి, ఏ విధంగా డిస్ట్రిబ్యూట్ చేయాలి, ఏ విధంగా రెవ్యూచేయాలనేది గౌరవసభ్యులందరికీ సర్క్యులర్, ఉత్తర్వులు, డిటేల్స్‌అన్నీ ఇచ్చాము. దాని ప్రకారంగా ఏదయినా ఉంటే రెవ్యూ చేస్తున్నారు. శాంక్షన్ డిడిఆర్‌సి ఛైర్మన్‌కి లేదు. అక్కడ ఫ్లాగ్ హాయిస్టింగ్ ఎవరయితే చేస్తున్నారో అతనికి శాంక్షన్స్‌ఇవ్వడం జరిగింది. ఆ విధంగా మొత్తం పంచాయితీలకు, మండలాలకు ఇస్తున్నాము. కాబట్టి ఒక సిస్టమ్యాటిక్‌గా దానికి కావలసిన రూల్స్, రెగ్యులేషన్స్ అన్నీ కూడా ఎస్టిమేట్ చేయడం జరిగింది. అదే విధంగా, నీరుమీరు, జన్మభూమి, డీసెంట్రలైజ్డ్ ప్లానింగ్ కమిటీలు ఇవన్నీ పవర్స్ ఛైర్మన్‌కి ఇవ్వడం జరిగింది. కొన్ని పవర్స్ ఆ కమిటి డిడిఆర్‌సికి ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ఫంక్షన్ చేస్తున్నారు.మాకు వచ్చిన విధంగా అయితే ఏ విధమయిన అవకతవకలు లేవు. అన్నీకూడాపక్కాగా జరుగుతున్నాయి. మిగతావి ఏమయినా ఉంటే, వారు డిడిఆర్‌సిలో మాట్లాడవచ్చు. ఆ తీర్మానాలకు సంబంధించినంతవరకూ ఇక్కడ ప్రభుత్వానికి వస్తున్నాయి. 'ప్రోస్ అండ్ కాన్స్ ' ఎగ్జామిన్ చేస్తున్నాము. దాని తరువాత ఏ విధంగా చేయాలనేది ప్రభుత్వం ఆలోచిస్తుంది.

## విదేశీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలచే పరిశ్రమల ఏర్పాటు

ప్రశ్న నెం **.134**(4323)

Sri Dadi Veerabhadra Rao (Anakapalli) - Will the Minister for Major Industries be pleased to state:

a) Is it a fact that foreign entrepreneurs agreed to establish major industries in our State; and
b) if so, the particulars?

**MINISTER FOR MAJOR INDUSTRIES(SRI K. VIDYADHAR RAO )**

a) Yes, Sir,
b) From 1991, 664 Foreign Direct Investment proposals were received with foreign equity of Rs. 12,484 crores as per the report of Secretariat for Industrial Assistance (SIA), Department of Industrial Policy & Promotion, Ministry of Commerce & Industry, Government of India. Out of these 268 projects have gone into production with Foreign Equity of Rs. 2,704.57 crores.

శ్రీ దాడి వీరభద్రరావు: 1991 నుండి ఎన్ని పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు వచ్చాయో మంత్రిగారు చెప్పారు. సరళీకృత విధానం అమలుపరచిన తరువాత 1991 నుండి 1995 వరకూ ఎంత మంది విదేశీ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఎన్ని పరిశ్రమలు నెలకొల్పడానికి ఎంత పెట్టుబడి పెట్టారు? ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి కృషి ఫలితంగా 1995 నుండి ఇప్పటివరకూ ఎంత ఇన్వెస్ట్‌మెంట్ చేయడం జరిగింది. విశాఖపట్టణంలో అటువంటి పారిశ్రామికవేత్తలు ఏ పరిశ్రమలు నెలకొల్పడానికి అంగీకారం తెలియపరిచారో తెలియచేస్తారా?

శ్రీ కె. విద్యాధరరావు : 1991 నుండి 95వరకూ 249 ప్రపోజల్స్ వచ్చాయి. 2,635 కోట్ల విలువ ఈక్విటి పెట్టుబడితో ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు ఫారెన్ ఇక్విప్‌మెంట్ నెలకొల్పుతామన్నాయి. 1996 నుండి 2001 వరకూ 415 ప్రపోజల్స్ వచ్చాయి. రు.9,847 కోట్లకు ప్రపోజల్స్ వచ్చాయి. ఇందులో 91 నుండి 95 వరకూ దేహ్యాన్ గాన్ ఇన్‌టు ప్రొడక్షన్. ఆక్ఛ్యుల్‌గా కమర్షియల్ ప్రొడక్షన్‌లో వెళ్లి 46 యూనిట్స్ రు.149 కోట్ల ఈక్విటీతో ఈనాడు దేహ్యాన్ గాన్ ఇన్‌టు ప్రొడక్షన్
ఉ.9.50

1996 నుండి 2001వరకు ముఖ్యమంత్రి గారు అధికారం చేపట్టినప్పటి నుండి 222 ప్రపోజల్స్ వచ్చాయి.2554 కోట్ల రూపాయల ఈక్విటితో వారు ప్రొడక్షన్ నిమిత్తం వెళ్లారు.

విశాఖపట్టణం గురించి సభ్యులు చెప్పారు. కొన్ని ముఖ్యమైన వివరాలు చెపుతాను. మినోల్టా అక్వా ఫుడ్స్ లిమిటెడ్, వీరు ల్యాబొరెటరీస్, విజయనగరంలో వరల్డ్ వైడ్ డైమండ్, విశాఖపట్టణంలో వివరాలు తరువాత వారికి పంపిస్తాను.

MADAM SPEAKER: Q.No.135(3853) postponed at the request of the Member.

## కర్నూలు జిల్లాలో పర్యాటకాభివృద్ధి

ప్రశ్న నెం.136( 3867)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల) : గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారంతెలియజేస్తారా?

అ) కర్నూలు జిల్లాలో పర్యాటక అభివృద్ధికోసం గుర్తించిన ప్రదేశాలు ఏవి? వాటి అభివృద్ధికి తీసుకొన్న చర్యలు ఏమిటి?
ఆ) కర్నూలు నగరరంలో పర్యాటక శాఖ ఏదైనా ప్రత్యేక పథకాలను చేపట్టనున్నదా ?
ఇ) కర్నూలు జిల్లా కోయిలకుంట్ల నియోజకవర్గంలోని ప్రపంచ ప్రఖ్యాత బేలూరు గుహల అభివృద్ధి కోసం పర్యాటక శాఖ ఖర్చు చేస్తున్న నిధుల మొత్తం ఎంత ?
ఈ) ప్రస్తుతం అది ఏ దశలో ఉన్నది?

**పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి ( శ్రీ టి.శ్రీనివాసయాదవ్)**

అ) కర్నూలు జిల్లాలోని పర్యాటక రంగ అభివృద్ధి కోసం శ్రీశైలం, బైర్‌లూటి, బేలం గుహలను పర్యాటక శాఖ గుర్తించింది. కర్నూలు పట్టణం, శ్రీశైలంలలో యాత్రినివాస్‌ను నిర్మించడం, బైర్‌లూటిలో ఎకో–టూరిజం ప్రాజక్టు (జంగిల్ లాడ్జి), బేలం గుహల అభివృద్ధి వంటి పనులను సంస్థ చేపట్టింది.

ఆ) అవునండి. ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ కర్నూలు పట్టణంలోని యాత్రి నివాస్‌లో రూ.135.00 లక్షల అంచనా వ్యయంలో 24 డబల్ రూమ్స్, 2 డార్మిటరీలు, 2 లాంజీలు, ఆఫీసురూమ్, రెస్టారెంట్, స్కేటింగ్ రింగ్‌లు, స్పోర్ట్స్ గది టిక్కెట్టు కౌంటర్లను నిర్మించే పనిని చపట్టింది.

ఇ) రూ.74.00 లక్షల ప్రాజెక్టు వ్యయానికి గాను కోయిలకుంట్ల నియోజకవర్గంలోని ప్రపంచ ప్రఖ్యాత బేలుగుహల అభివృద్ధికై ఇప్పటి వరకు పర్యాటక శాఖ రూ.50.00లక్షలను ఖర్చు చేసింది.

ఈ) ఈ తేదీ నాటికి ప్రాజెక్టుల దశ ఈ క్రింది విధంగా ఉన్నది.

1. శ్రీశైలంలోని యాత్రినివాస్‌ను 2002, జూన్ ఆఖరునాటికి పూర్తి చేయడమవుతుంది.
2. కర్నూలులోని యాత్రినివాస్‌ను 2002, సెప్టెంబరు చివరినాటికి పూర్తి చేయడమవుతుంది.
3. బైర్లుటిలోని ఎకో-టూరిజం ప్రాజెక్టు (జంగిల్ లాడ్జి) ను 2002, సెప్టెంబరు ఆఖరునాటికి పూర్తిచేయడమవుతుంది.
4. బేలం గుహల అభివృద్ధి పనుల 1వ దశను ఇప్పటికే పూర్తిచేయడం జరిగింది. దీనిని యాత్రికులు ప్రజలకోసం ప్రారంభించడమయింది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు అన్నిటికి సమాధానం చెప్పారు. కర్నూలు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాల్లో శ్రీశైలం, మహానంది, అహోబిళం, యాగంటి, లాంటివి ఉన్నాయి. ప్రకృతి రమణీయంగా ఉండడం వల్ల అక్కడ సినిమా షూటింగ్‌లు కూడా జరుగుతున్నాయి. కాబట్టి వీటిని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటోందా?

కర్నూలు జిల్లాలో పురాతన కట్టడాలు, చారిత్రాత్మకమైన ప్రదేశాలు ఉన్నాయి. వాటిని పరిరక్షించడానికి, అభివృద్ధి చేయడానికి, పర్యాటక శాఖ చర్యలు తీసుకొంటోందా ?

కర్నూలు సిటిలో యాత్రి నివాస్‌ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మంచిది. కర్నూలు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. కర్నూలులో టూరిజం ఆఫీసు ఉంది. కాబట్టి కర్నూలుని సెంటర్‌గా చేసుకొని, ప్యాకేజీ టూర్స్‌ని డెవలప్‌చేయడానికి, ప్రయత్నం చేస్తారా ?

కర్నూలు జిల్లాలోని బైర్లూటిలో ప్రపంచ ప్రశిద్ధమైన బేలం గుహలు ఉన్నాయనీ వాటి నిమిత్తం రూ.74.00 లక్షల ప్రాజక్టుకి గాను రూ.50.00 లక్షలు ఖర్చుచేయడం జరిగిందని చెప్పారు. వాటితో ఏ ఏ పనులు చేశారు. మిగిలిన రూ.24.00 లక్షలతో ఏ ఏ పనులు చేయబోతున్నారు. అకామడేషన్ కోసం కానీ, ల్యాండ్ స్కేపింగ్, గార్డెనింగ్, ఫౌంటేన్స్ లాంటివి ఏర్పాటు చేస్తున్నారా ?

కర్నూలు జిల్లాని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి, టూరిజం కార్పోరేషన్ సి.ఎమ్.డి. గారు మూడు కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటన ఇచ్చారు. ఇవి దేని కోసం ఉద్దేశించబడినవి. మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి.శ్రీనివాసయాదవ్ :- అధ్యక్షా, ఇప్పటి వరకు కర్నూలు జిల్లాలో అనేకమైన కార్యక్రమాలు చెప్పట్టబడినాయి. గౌరవ సభ్యులు ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాల గురించి మాట్లాడారు. తప్పకుండా త్వరలోనే ఒక ప్రణాళికను తయారుచేసుకోవడం జరిగింది. శ్రీశైలంలో ఇప్పటికే అనేక కార్యక్రమాలను పర్యాటక శాఖ చేపట్టడం జరిగింది. మహానంది, అహోబిళం తదితర చోట్ల వీలైనంత తొందరలోనే కార్యక్రమాలు చేపట్టడానికి చర్యలు తీసకోవడం జరుగుతుంది.

పురాతన కట్టడాల గురించి చెప్పారు. వాటి విషయం పరిశీలించి, ఆర్కియాలజీ శాఖ వారి ద్వారా మరమ్మత్తులు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది. కర్నూలు పట్టణంలో టూరిజం సెంటర్‌ని ఏర్పాటు చేసి ఒక ప్యాకేజీ టూర్స్ నిర్వహించే నిమిత్తం అడిగారు. ఇక్కడ నుండి నాలుగు బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. భవిష్యత్తులో ఇక్కడ ఒక ప్యాకేజీని ఏర్పాటు చేయాలని అనుకొంటున్నాము. తప్పకుండా చేపట్టడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

బేలం గుహల అభివృద్ధి కోసం రూ.74.00 లక్షల్లో రూ.50.00 లక్షలను దీపాలంకరణ, రెస్టారెంట్స్, స్ట్రక్చర్స్ పని, స్నాక్స్‌బార్, టాయిలెట్ వంటి కార్యక్రమాలు చేయడం జరిగింది.

ఫేజ్ 2 లో మిగిలిన కార్యక్రమాలు చేయడానికి ఒక ప్రణాళిక తయారు చేయడం జరిగింది. రాష్ట్ర పర్యాటక శాఖ అన్ని ప్రాంతాలలో పర్యాటక రంగాన్ని ముందుకు తీసుకుపోవడమే కాకుండా, భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Q.NO.136 A (4536 U) is postponed at the request of the Member. Question No. 136 B (4549 M) is postponed at the request of the Member.

## జీరో అవర్

శ్రీమతి వి.సునితాలక్ష్మారెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, ప్రభుత్వం ఉర్దుని రెండవ అఫీషియల్ ల్యాంగ్వేజీగా చేసి, ప్రోత్సహిస్తామని చెప్పింది. స్కూల్స్, కాలేజీలు సాంక్షన్ చేసినప్పటికీ వాటిని నడిపించడానికి కావాల్సిన లెక్చరర్ల పోస్టులను మంజూరు చేయక నిర్లక్ష్యం చేస్తోంది. దీనికి ఉదాహరణగా మా నర్సాపురంలో ఉర్దూ మీడియం జూనియర్ కాలేజీని తీసుకోవచ్చు. 1999వసంవత్సరంలో ఉర్దూ మీడియం జూనియర్ కాలేజీని ప్రారంభించారు. ఈ కాలేజీలో బి.పి.సి., సి.ఇ.సి., హెచ్.ఇ.సి. కోర్సులు ఉన్నాయి. కాలేజీ ప్రారంభించినప్పటికీ ఇప్పటి వరకు లెక్చరర్స్‌ని పోస్ట్ చేయలేదు. వీరు లేకపోవడం వల్ల కాలేజీ సక్రమంగా జరగడం లేదు. అక్కడున్న మైనారిటీలంతా కలిసి ఒక సొసైటీని ఏర్పాటు చేసుకొని కాలేజీకి కావాల్సిన లెక్చరర్ ముగ్గుర్ని అప్పాయింట్ చేసుకోవడం జరిగింది. చందా రూపంలో కొంత సొమ్ము వసూలు చేసి లెక్చరర్లకు జీతం క్రింద ఇవ్వడం జరుగుతోంది. ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థులు 24 మంది, మొదటి సంవత్సరం విద్యార్థులు 20 మంది పరీక్షలకు హాజరౌతున్నారు. లెక్చరర్లు మాత్రం ముగ్గురే ఉండడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థులు ఫైనల్ ఎగ్జామ్స్ వ్రాయాల్సి ఉంది. సొసైటీ ఫామ్ చేసి జీతాలు ఇవ్వడం వల్ల ఆలస్యం అవుతోంది. అందువల్ల, లెక్చరర్స్‌కి సాలరీలు ఇచ్చే పరిస్థితి కూడా లేకుండాపోతోంది. ఎగ్జామినేషన్స్ రావడం వల్ల విద్యార్థులు భయపడి సబ్జక్టులపైన కాన్‌సన్‌ట్రేషన్ చేయలేకపోతున్నారు.

ఉ.10.00

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే శ్రద్ధ వహించి ఉర్దూను ఏ విధంగా ఎంకరేజ్ చేస్తామని చెపుతున్నారో అదేవిధంగా అక్కడి వారికి కావలసిన లెక్చరెర్ పోస్ట్‌లను శాంక్షన్ చేయాలని, ఆ విధంగా ఎంకరేజ్ చేయవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్ :- అధ్యక్షా, నర్సాపురం జూనియర్ కాలేజీలలో లెక్చరర్స్ గురించి నోట్ చేసుకున్నాను. మంత్రి గారికి తెలియజేస్తాను .

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి :- మేడమ్ స్పీకర్, నిన్నటి రోజున చిత్తూరు జిల్లాలో పెద్దతిప్ప సముద్రం, పాకల్లు గ్రామం, చిన వెంకట రామన్న పల్లె గ్రామంలో జరిగినటువంటి దారుణ హత్యల గురించి తెలియజేస్తున్నాను. చిత్తూరు జిల్లాలో నిన్న మధ్యాహ్నం 12.00 గంటలకు పెద్దతిప్ప సముద్రం వద్ద రోడ్డు వేస్తూ వుంటే ,రోడ్డు వేయవద్దని కొంత మంది వ్యక్తులు వచ్చి అడ్డగించారు. దానికి సంబంధించి దావా వేయడం జరిగినప్పటికీ, ఆ దావా వారికి వ్యతిరేకంగా వచ్చినప్పటికీ కూడా ఆ గ్రామానికి చెందిన మాజీ శాసన సభ్యురాలి గారి ప్రోద్బలంతో కొంతమంది వచ్చి రోడ్డు వేస్తున్న వారిని అడ్డగించడమే కాకుండా ,అక్కడ ఇద్దరు వ్యక్తులను హత్య చేశారు. అదే సమయంలో ఆ ప్రాంతానికి చెందిన ఎస్ఐ , ఆ ప్రాంతానికి రక్షణ కల్పించవలసిందిగా డిఎస్‌పిగారికి ఒక విజ్ఞాపన చేసుకున్నప్పటికీ ఆ విషయమై ఏ విధమైన చర్యలు తీసుకోబడలేదు. కమ్మవారి పల్లికి చెందిన సురేంద్ర, నరసింహులు తదితరులు రోడ్డు కొరకు కొన్న భూములలో బావి వుందని చెప్పి కోర్టు లో దావా వేశారు. కోర్టులో దావా పరిష్కారం అయ్యింది. కనుక అక్కడ ప్రభుత్వం స్ఫూర్తితో వేయబడుతున్న రోడ్డును వేయకుండా నిలుపుదల చేయాలని కొంత మంది వ్యక్తులు దౌర్జన్యంగా వచ్చి అడ్డగించడం చేయడం మూలంగా అక్కడి వున్న సుమారు 8 మంది వ్యక్తులు గాయపడటం జరిగింది. వారు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇద్దరు వ్యక్తులు చనిపోయారు. ప్రభుత్వం ఈ విషయమై వెంటనే స్పందించి , ఈ సంఘటనకు పాల్పడిన సంబంధిత అధికారులపై చర్య తీసుకోవాలని, ఇలాంటి పరిస్థితి మరల ఉత్పన్నం కాకుండా తగు చర్యలు తీసుకోవలసిందిగా గౌరవ హోం శాఖా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. ఇది మా దృష్టిలో వుంది. తగు చర్యలు తీసుకుంటాము.

**جناب سید سجاد**۔ شہر حیدرآباد اور پورے آندھراپردیش میں اردو مدارس کا کوئی پرسانے حال نہیں ہے۔ کوئی توجہہ دینے والا نہیں ہے ۔ حیدرآباد کے اندر اردو مدارس میں اردو ایس ۔جی۔ بی۔ٹی۔ کے 100 مدارس ہونگے اسمیں اردو Assistants کے پوسٹ بھی ہیں ان مدارس کے اندر کسی بھی قسم کی سہولتیں مہیا نہیں ہیں۔ پینے کے پانی کا انتظام نہیں ہے' بچوں کو بیٹھنے کیلئے فرنیچرس نہیں ہے' بلاک بورڈ نہیں ہے اور ٹیچرس کی تعداد کم ہے ۔ جس کی وجہہ سے نتیجے ٹھیک نہیں نکل رہے ہیں ۔ کئی طلباء فیل ہورہے ہیں ۔کس طریقہ سے مسلمان طلباء تعلیمی میدان میں آگے آسکینگے ۔ اردو کو دوسری سرکاری زبان تو بنادیئے لیکن حکومت اس طرف کوئی توجہہ نہیں دے رہی ہے ۔ اردو زبان کی ہمت افزائی نہیں کی جارہی ہے ۔ حکومت نے تعلیم کیلئے 300 کروڑ روپیئے دینے کا اعلان تو کردیا لیکن اب تک اردو مدارس کیلئے ایک روپیہ بھی جاری نہیں کیا گیا ۔ آپ اردو مدارس کامعائنہ کریں تو آپکو معلوم ہوجائیگا ۔ میڈیم اسپیکر صاحبہ آپ وزیر تعلیم کوہدایت دیں کہ وہ اردو مدارس کا دورہ کریں' تب انہیں معلوم ہوجائیگا کہ اردو مدارس کا کیا حال ہے ۔ کلکٹر حیدرآباد کو کئی بار اس تعلق سے توجہہ مبذول کروائی گئی لیکن انھوں نے کوئی توجہہ نہیں دی ۔ اردو مدارس کیلئے پیسے دینے کے وعدے کئے جاتے ہیں لیکن وعدے پورے نہیں کئے جاتے ۔ سابق وزیر تعلیم کا port folio تبدیل ہوگیا ہے ۔ میں حکومت سے پرزور مطالبہ کرتا ہوں کہ صرف نعروں سے کچھ ہونے والا نہیں ہے آپ کو عملی اقدام کرنے کی ضرورت ہے ۔ ہم کو معلوم ہے آپ کی اردو دشمن پالیسی ہے ۔ ہم کو اس کا احساس ہے ۔ آپ کوئی اردو مدارس کو up grade نہیں کئے ہیں ۔ آپ بتائے کتنے پرائمری اسکولس کواپر پرائمری اسکولس بنائیں ہیں اور کتنے اپر پرائمری اسکولس کو ہائی اسکولس بنائے ہیں۔ up gradation کرنے کے تعلق سے اس ایوان میں وعدہ کیا گیا تھا لیکن ایک سال کا عرصہ گذر چکا لیکن کوئی عمل نہیں ہوا ۔ میں آپ کہ ذریعہ حکومت سے مطالبہ کرتا ہوں کہ وزیر تعلیم ہمارے ساتھ اردو مدارس کا معائنہ کرنے کیلئے چلیں اور دیکھیں کہ اردو مدارس کا کیا حال ہے ۔

**جناب این۔ محمد فاروق** ۔ متعلقہ منسٹر صاحب ایوان میں موجود نہیں ہے' سیّد سجّاد صاحب نے کہا کہ اردو مدارس میں پینے کے پانی کاانتظام نہیں، بلاک بورڈ کا انتظام نہیں ہے' اردو مدارس کے نتیجے اچھے نہیں نکل رہے ہیں اور 300 کروڑ روپیے تعلیم کیلئے دینے کا وعدہ کئے لیکن کچھ بھی نہیں کئے ۔ ان باتوں کو میں نوٹ کرلیا ہوں منسٹر صاحب کودے دونگا ۔

---

శ్రీ నోముల నర్సింహయ్య ః- అధ్యక్షా, నేను ప్రస్తావించే సమస్య రెవెన్యూ మినిస్టరు అశోక గజపతి రాజు గారికి సంబంధించింది . ప్రత్యేకించి సూర్యాపేట పట్టణానికి సంబంధించిన 72,73 సర్వే నెంబర్లలో 16 ఎకరాల భూమి వుంది. సుమారుగా దీనిలో 1000 నుండి 1600 కుటుంబాల వారు గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. స్వయంగా బావులు తవ్వుకున్నారు. ఆ ప్రాంతానికి పోలీసులు, ఎమ్ఆర్ఓ అధికారులు, రెవెన్యూ సిబ్బంది అందరూ కలసి పోయి నిన్న రాత్రి దాడి చేసి గుడిసెలన్నిటినీ కూలగొట్టిన పరిస్థితి ఉంది.

అధ్యక్షా, తమ ద్వారా మనవి చేసేదేమంటే మెమో నెంబర్ 2854 ప్రకారం 1978 లో పోలీసు డిపార్ట్‌మెంట్ వారు ఎట్టి పరిస్థితులలోనూ ఇన్వాల్వ్ కాకూడదని ఉంది. ఆ విధంగా మెమో యివ్వబడింది. జస్టిస్ పున్నయ్య కమిషన్‌లో ఎక్కడయితే ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు దళితులకు సంబంధించిన గుడిసెలు వుంటాయో అక్కడ ఆ ప్రాంతాన్ని రెసిడెన్షియల్ జోన్‌కు సంబంధించి నిర్ధారణ చేసి తగిన విధంగా వారికి , వారి పట్టాలకు రక్షణ ఇవ్వమని చెప్పడం జరిగింది. అయినప్పటికీ అధికారులు దానిని ఖాతరు చేయకుండా అక్కడ గుడిసెలను కూలగొట్టే పనులలో వున్నారు. అలా కూలగొడుతూ వుండగా అప్పుడు అక్కడి ఎమ్ఆర్‌ఓ అయిన సుందరం కాళ్ల మీద పడి గుడిసెలను కూలగొట్ట వద్దని ఒక మహిళ కాళ్ల మీద పడి ప్రాధేయపడుతూ వుంటే అక్కడి అధికారి ఆమెను తన్నడం జరిగింది. ఇప్పుడామె ఆసుపత్రిలో ఉంది . నేను తమరిని కోరేది ఈ ఎస్‌సి, ఎస్‌టిలు ఎవరూ ప్రభుత్వానికి డిస్పోజబుల్ వస్తువులు కాదు. మీరు వారికోసం ఏమైనా చేస్తామని చెబుతారు . కానీ వాస్తవంలో అది జరగడం లేదు. మిలీనియం సిటీలో మా దగ్గర వేల ఎకరాల భూమిని ఆక్రమించు కోవడం జరిగింది. కానీ వారి దగ్గరకు ఇప్పటి వరకూ రెవెన్యూ అధికారులు పోలేదు. కానీ, అధికారులు పేద వాళ్లు వేసుకున్న గుడిసెలను మాత్రం కూలగొడుతున్నారని తమరి ద్వారా మని చేస్తున్నాను. ఏదైనా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నది. అనేక సార్లు దళితులను వాడు కుంటుంది. కాని ఎక్కడైనా బావ గానీ, వంగ తోట కాడ కాదన్నట్లుగా ప్రభుత్వం చేస్తున్నది.

శ్రీ పి. అశోక గజపతి రాజు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాను. విషయం తెలుసుకొనడానికి ప్రయత్నిస్తాను.

శ్రీమతి ఎ. శారదాంబ (కళ్యాణదుర్గం):- అధ్యక్షా, అనంతపురం జిల్లా, కళ్యాణ దుర్గం నియోజక వర్గంలో డ్రైనేజ్ సిస్టం లేకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. 32 వేల మంది పైన జనాభా ఉన్నప్పటికీ అక్కడ పంచాయతీ వారిని ఈ విషయమై అడిగితే తమకు నిధులు లేవన్న సాకు చెపుతున్నారు. డ్రైనేజ్ సిస్టం లేకపోవడం మూలంగా పిల్లలకు మెదడు వాపు వ్యాధి వచ్చి చనిపోవడానికి అవకాశం ఏర్పడుతున్నది. పంచాయత్ వారికి మేము ఈ విషయం తెలియజేశాము. వారు తమకు నిధులు లేవు కనుక ఏమీ చేయలేమని అంటున్నారు. అందువల్ల మాకు ఏదైనా నిధులు ఏర్పాటు చేసి మా యొక్క గ్రామానికి ఈ డ్రైనేజ్ సిస్టమును ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా పంచాయత్ శాఖా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ గద్దె బాబూ రావు(చీపురుపల్లి) :- అధ్యక్షా, ఇది ఎండోమెంట్స్ మంత్రి గారికి సంబంధించిన విషయం . స్వర్గీయ పివిజి రాజు గారు సింహాచలం దేవస్థానానికి సుమారు 11 వేల ఎకరాల భూమిని ఆలయాల అభివృద్ధి కొరకు, అక్కడి పూజారుల భవితవ్యం కొరకు రాయడం జరిగింది. ఒక అడవివరంలోనే 9 వేల ఎకరాల భూమిని శ్రీ పివిజి రాజు గారు రాయడం జరిగింది. ఆయన ఆఖరు రోజులలో ఆ దేవుని దగ్గర నివసించడం జరిగింది ఈ దేవస్థానం కింద సుమారు 120 దేవస్థానాలు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం జిల్లాలలోవున్నాయి అధ్యక్షా ఈ మధ్యన ముఖ్య మంత్రి గారు కోర్టు సహాయంతో ఈ సింహాచలం దేవస్థానపు భూములను ఎవరైతే ఆక్రమించుకున్నారో, ఆ ఆక్రమించుకున్న వారు మార్కెట్ వాల్యూలో 75 శాతం డబ్బు కడితే వారికే భూములను ఇవ్వడానికి ఒక పథకం పెట్టడం జరిగింది. దానితో కొన్ని కోట్ల రూపాయలు వచ్చిన మాట వాస్తవమా?
ఉ.10.10

విశాఖపట్టణంలో ఏ చట్టాన్ని వర్తింప చేశారో అదే మాదిరిగా ఈనాటివరకు సింహచలం దేవస్థానం క్రింద ఉన్న ఆస్థులు ఆక్రమణదారుల నుంచి మార్కెటు వాల్యుకి నూటికి 75 శాతం కట్టడానికి సిద్దంగా వుంటే తప్పునిసరిగా ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లా, చీపురుపల్లి నియోజకవర్గం, జి.సిగడం మండలం, నిద్దాం గ్రామంలో ఉన్న 382 ఎకరాలు ఖాళీగా వుంది దాంట్లో 50, 60 ఎకరాలు ఆక్రమించుకున్నారు, మిగిలింది ఖాళీగా వుంది. ఖాళీగా ఉన్న మంచి భూములను వేలం వేయండి లేదా లీజ్ కన్నా ఇవ్వండి. దీని విషయంలో రెవెన్యూ మంత్రి అశోకగజపతి రాజుగారికి చెప్పడం జరిగింది, ఎండోమెంటు మినిష్టర్ గారికి చెప్పడం జరిగింది. దీని మీద ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారు మీ ద్వారా ఎండోమెంట్సు మినిష్టర్‌గారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్.చంద్రమోహనరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి చెప్పి చర్యలు తీసుకొనే విధంగా యాక్షు చేస్తాము.

## అర్జీల సమర్పణ

శ్రీమతి కె.సురేఖ (శాయంపేట): అధ్యక్షా, రైతుల పంట భూముల లోన్సుకు సంబంధించినది.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమవర్పించారు)

శ్రీమతి వి. సునీతారెడ్డి: అధ్యక్షా, నారాయణపూర్‌లోని దోసంచెరువు వాగుకు బ్రిడ్జి కట్టడానికి గురించి ఈ పిటీషన్ పిటీషన్ కమిటికి రిఫర్ చేస్తున్నాను.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమవర్పించారు)

## ప్రభుత్వ లెక్కల సమితి, అంచనాల సమితి మరియు ప్రభుత్వ రంగ సంస్థల సభ్యుల ఎంపిక గురించి ప్రతిపాదన

SRI P. ASHOK GAJAPATHI RAJU: (ON BEHALF OF SRI N. CHANDRABABU NAIDU): Madam, I beg to move:

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 226 of the Rules of Procedure and Conduct of Busines in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Public Accounts for the year 2002-203."

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 228 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Praesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on

Estimates for the year 2002-2003."

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 231 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Public Undertakings for the year 202-203."

MADAM SPEAKER: Motions moved. In accordance with the regulations made by this House for the conduct of elections according to the principlels of the proportional representation by means of single transferable vote, I fix the following programme of dates for elections to the Committee on Public Accounts, Committee on Estimates and the Committee on Public Undertakings for the year 2002-2003:

Last date for filing of nomiations: 3.00 P.M on 22nd March, 2002 (Friday)
Date for scrutiny of nominations: 11.00 A.M on 23rd March, 2002 (Saturday)
Last date for withdrawal of candidatures: 3.00 P.M on 26th March, 2002 (Tuesday)
Date of Poll, if necessary, shall be held: From 9.00 A.M to 2.00 P.M on 28th March, 2002 (Thursday)

Now, Tea break for ten minutes.

(The House then adjourned for Tea break at 10.14 A.M)

(తేనీటి విరామానంతరం సభ తిరిగి గం.10.38 ని.లకు సమావేశమైనది )
( శ్రీ ఎమ్.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

ఛైర్మన్: స్టేట్‌మెంట్, మినిష్టర్ ఫర్ రెవెన్యూ.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: వన్ మినిట్ స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇవ్వండి సర్.

ఛైర్మన్: మీరు స్పీకర్ వద్ద పర్మిషన్ తీసుకున్నారా?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి(నిర్మల్): అధ్యక్షా, పర్మిషన్ తీసుకున్నాను. మన రాష్ట్రం ఐ.ఐ.టి. సెలక్షన్స్‌లో చాలా ముందు ఉన్నది. చాలామంది విద్యార్థులు ఐ.ఐ.టి.కి సెలెక్ట్ అవుతున్నారు. సాధారణంగా ఐ.ఐ.టి. ఎగ్జామ్స్ తరువాత ఎమ్.సెట్ ఎగ్జామ్స్ ఉంటూ ఉంటాయి. కాని ఈ సంవత్సరం ఎమ్.సెట్ ఎగ్జామ్స్ ఐ.ఐ.టి. కంటే ముందుగా పెడుతున్నారు. ఐ.ఐ.టి. ఎగ్జామ్స్ అయిన తరువాత ఎమ్.సెట్ పెట్టమని విద్యార్థులు గవర్నమెంట్‌ను రిక్వెస్ట్ చేశారు, మాకు కూడా రిప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రతి

సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఎమ్.సెట్ ఎగ్జామ్ ఐ.ఐ.టి. ఎగ్జామ్ తరువాత పెట్టినట్లయితే మన రాష్ట్రం నుండి ఎక్కువమంది విద్యార్థులు ఐ.ఐ.టి.కి సెలెక్ట్ అవ్వటానికి అవకాశం ఉంటుంది. ఐ.ఐ.టి. ప్రిపరేషన్ వేరు, ఎమ్.సెట్ ప్రిపరేషన్ వేరు. ఐ.ఐ.టి.కి మూడు గంటల సమయంలో 90 ప్రశ్నలు అడుగుతారు, అదే ఎమ్.సెట్‌లో అయితే 200 ప్రశ్నలు అడుగుతారు. కాబట్టి ప్రిపరేషన్ కూడా చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఎగ్జామ్స్ నిర్వహించే తేదీలలో తేడావల్ల మన రాష్ట్రం నుండి సెలెక్ట్ అయ్యే అభ్యర్థులు ఈమారు అవకాశం కోల్పోతారు. ఆవిధంగా కాకుండా ఎక్కువమంది విద్యార్థులు ఐ.ఐ.టి.కి సెలెక్ట్ అవ్వాలంటే ఎగ్జామ్ టైమ్ టేబుల్ మార్చాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. 10, 15 రోజుల గ్యాప్ వచ్చినప్పటికీ ప్రిపరేషన్‌కు సరిపోతుంది.

శ్రీ ఎమ్. దామోదర్‌రెడ్డి: అధ్యక్షా, ఈ విషయం నా దృష్టికి కూడా వచ్చింది. ఏప్రిల్ 29వ తేదీనాడు పరీక్ష జరుగుతుందని మనం ఆల్‌రెడీ నోటిఫై చేశాము, డేట్స్ ఫైనలైజ్ చేశాము. ఐ.ఐ.టి. స్టూడెంట్స్ ఈ సమస్యను నిన్న నా దృష్టికి తీసుకురావటం జరిగింది. దీనిగురించి తప్పకుండా పరిశీలిస్తాము.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. నేను ప్రివిలేజ్ మోషన్ నోటీసు ఇచ్చాను. దానిని మీరు రిజెక్ట్ చేస్తున్నారా లేక ఉంచుతున్నారా?

ఛైర్మన్: మీరు ప్రివిలేజ్ మోషన్ ఇచ్చారు. స్పీకర్‌గారు కన్సిడరేషన్‌లో ఉందని తెలుస్తోంది. It is under the consideration of the Hon'ble Speaker. She will let you know.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: డ్రాగ్ చేయటం ఇబ్బందికరం. You must give me chance before taking any action. దీనిగురించి నాకు చెప్పుకునే అవకాశం కల్పించండి. డిస్కస్ చేసేప్పుడు నాకు చెప్పాలి. యాక్షన్ తీసుకునే ముందు నా వాదన కూడా వినాలి.

CHAIRMAN: Let us not go into discussion on it. It will be decided by the Hon'ble Speaker. She will hear you.

## రెవెన్యూ శాఖామంత్రి స్టేట్‌మెంట్

## నిజామాబాద్ తదితర జిల్లాలలో వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు సహాయ కార్యక్రమం గురించి

SRI P. ASHOK GAJAPATHI RAJU: Under the influence of the North-East Monsoon and in view of the depression in Bay of Bengal, hailstorm occurred from 5th to 8th January, 2002 in the Districts of Nizamabad, Karimnagar, Mahabubnagar and Adilabad.

The District-wise details of damages are furnished hereunder based on the reports received from the District Collectors, under various crops:

| | |
|---|---|
| Karimnagar | 830 hectares |
| Nizamabad | 1474 hectares |
| Adilabad | 660 hectares |
| Mahabubnagar | 258 hectares |
| Total | 3222 hectares |

Out of this, the total agricultural crops were in 3072 hectares and horticulture crops were in 150 hectares.

The matter has been examined by the Government based on the reports received from the Dist. Collectors and the Commissioner of Agriculture and Director of Horticulture. The Government vide Circular Memo No.1039/Relief(2)/2002, dated 26.02.2002, decided to extend relief to the affected farmers as follows:

1. Seed should be supplied on subsidy to all the affected farmers when the farmers take up next crop.

2. Insurance claims should be preferred in favour of eligible farmers.

3. Bank loans and water rates should be rescheduled in the affected areas.

Accordingly orders were issued in Circular Memo. No.1039/Relief.I(2)/2002, dated 26.2.2002, to the Commissioner of Agriculture/Director of Horticulture and District Collectors to take immediate necessary action on the above decision. The District Collectors in future, as a matter of policy, would extend the above assistance to all the affected farmers.

I would also take this opportunity to inform this House that in the said crops we have a scale of relief which we are extending as follows:

| | |
|---|---|
| Groundnut | Rs.1250 per hectare |
| Paddy | 1000 per hectare |
| Redgram | 1000 per hectare |
| Greengram | 1000 per hectare |
| Blackgram | 1000 per hectare |
| Bengalgram | 1000 per hectare |
| Chillies | 1250 per hectare |
| Maize | 1000 per hectare |
| Cotton | 1250 per hectare |
| Sun Flower | 1000 per hectare |
| Safflower | 1000 per hectare |
| Wheat | 1000 per hectare |
| Jowar | 750 per hectare |
| Seasamum | 1000 per hectare |
| Banana | 1250 per hectare |
| Mango | 250 per hectare |
| Mustard | 1000 per hectare |

**శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ రెవెన్యూ మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో జనవరి 5 నుండి 8 వరకు జరిగిన వాటిగురించి ప్రస్తావించటం జరిగింది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో ఫిబ్రవరి 11వ తేదీన 7.30 మరియు 8.00 గంటల మధ్య సమయంలో ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్, ముథోల్ కాన్‌స్టిట్యుయెన్సీలలో, నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ

** As asterisk bdfore the name indicates confirmation by the Member

కాన్స్టిట్యుయెన్సీలలో ఎక్కువగా వడగండ్లవాన పడటంవలన సుమారు 15,000 ఎకరాలలో డ్యామేజ్ జరిగింది. ఈ విషయమై కలెక్టర్‌గారికి రిపోర్ట్ కూడా పంపటం జరిగింది. ప్యాడి, మొక్కజొన్న, సజ్జ, నువ్వులు, మిర్చి మొదలగు పంటలకు నష్టం జరిగింది. 500 ఇళ్లు కూలిపోయాయి. 100 ఇళ్లు పూర్తిగా నేలమట్టం అయ్యాయి. 1000 పోల్స్ పడిపోయాయి. 5, 6 రోజులపాటు విద్యుచ్ఛక్తి సరఫరా జరగలేదు. ఈవిధమైన నష్టం జరిగింది. వడగండ్ల వాన రాళ్ల వర్షం మాదిరిగా కురిసింది. పోచంపాడు ప్రాజెక్ట్‌లో ఫిషింగ్ చేసుకునే ఫిషర్‌మెన్ కమ్యూనిటీకి వలలు, తెప్పల డ్యామేజ్ కారణంగా సుమారు రూ.27 లక్షల నష్టం తేలింది. ఎ.డి., ఫిషరీస్‌ద్వారా కలెక్టర్‌గారికి రిపోర్ట్ పంపించటం జరిగింది. గత సంవత్సరం కూడా ఆదిలాబాద్ జిల్లాలో వడగండ్ల వాన కురిసినప్పుడు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లు కలిసి ఇంత నష్టం జరిగిందని చెప్పటం జరిగింది. అయినప్పటికీ రైతులకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించలేదు. వడగండ్లవాన వలన, కరువువలన తెలంగాణా ప్రాంతంలోని రైతంగా ఎక్కువగా నష్టపోతున్నారు. సర్కారు జిల్లాల్లో సైక్లోన్ వచ్చినప్పుడు నష్టపోయిన కొబ్బరిచెట్టు ఒక్కింటికి వెయ్యి రూపాయలు ఇచ్చారు. తెలంగాణా ప్రాంతంలో ఎటువంటి నష్టపరిహారం ఇవ్వటంలేదు. కేవలం విత్తనాలు వంటి వాటికి తప్ప క్రాప్ డ్యామేజ్‌కు పేమెంట్ చేయలేదు. రైతులందరినీ సమాన దృష్టితో చూడండి. తెలంగా ప్రాంతాన్ని వేరేవిధంగా, ఆంధ్ర ప్రాంతాన్ని వేరేవిధంగా, రాయలసీమ ప్రాంతాన్ని వేరేవిధంగా చూడకండి. రైతును రైతనే దృష్టితోనే చూడాలి, నష్టపరిహారం ఇవ్వాలి. ఒక్కొక్క ఎకరానికి రూ.10,000 నష్టపరిహారం చెల్లించాలి. కోతకు వచ్చిన మొక్కజొన్న క్రాప్ పూర్తిగా నష్టపోవటం జరిగింది. దీనికి ఎకరానికి రూ.2,500 నష్టపరిహారం క్రింద చెల్లించాలి. లోన్స్ రీషెడ్యూల్ చేస్తామని అంటున్నారు. దానివల్ల పెద్దగా ఒరిగేదేమీ లేదు. మరలా లోన్ ఉంటుంది, ఇంట్రెస్ట్ ఉంటుంది. కనుక ఎకరానికి ఇంత నష్టపరిహారం ఇస్తామనేవిధంగా ప్రభుత్వం ముందుకురావాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు కూడా సభలో ఉన్నట్లయితే బాగుండేది. ప్రతిసంవత్సరం వడగండ్లవాన వలన, కరువువలన తెలంగాణా ప్రాంతంలోని రైతంగా ఎక్కువగా నష్టపోతున్నారు. రైతులందరికీ నష్టపరిహారం సమానంగా ఇచ్చేవిధంగా ప్రభుత్వం చూడాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: క్రాప్ నష్టపోవటం జరిగింది కాబట్టి నష్టపరిహారం ఇవ్వాలని కలెక్టర్స్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చామని చెబుతున్నారు. వరికి హెక్టారుకు రూ.500 ఇస్తామని చెప్పారు. తుఫాను, వడగండ్లవాన మొదలైన నేచురల్ కెలామిటీస్‌వలన రైతులు నష్టపోతున్నారు. ఈవిధంగా నేచురల్ కెలామిటీస్ వచ్చినప్పుడు ఇతర ప్రాంతాల్లో ఏవిధంగా నష్టపరిహారం చెల్లించారో ఇక్కడ కూడా అదేవిధంగా చెల్లించాలి. డిస్క్రిమినేషన్ ఎందుకు? రూ.500 దేనికి సరిపోదు. దానిని పెంచమని రిక్వెస్ట్ చేస్తున్నాను. దానిని పాజిటివ్‌గా కన్సిడర్ చేయాలని కోరుతున్నాను.

ఉ.10.50

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు తమ రిప్లైలో చెప్పింది చాలా అన్‌ఫార్చునేట్. ఇంతకు ముందే గౌరవసభ్యులు శ్రీ ఇంద్రకరణ్ రెడ్డి గారు చెప్పినట్లు.... జనవరి,5 నుండి 8 వరకు వచ్చిన వడగళ్ల వానకు సంబంధించిన రిలీఫ్ గురించి మాత్రమే అందులో చెప్పారు. కాని మన శాసనసభ సమావేశాలు ప్రారంభం కావడానికి మూడు నాలుగు రోజుల ముందు ఈ గోదావరి బ్యాంక్సు ఏవైతే ఉన్నాయో ఆ ఏరియాల్లో అంటే నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్ జిల్లాలలో ని కొన్ని ప్రాంతాలలోముఖ్యంగా ముథోల్, బాల్కొండ, నిర్మల్ మొదలైనచోట్ల వడగళ్ల వాన వచ్చి ఆ ప్రాంతాలలో అనేక ఇళ్లు, చెట్లు, కరెంట్ పోల్స్ విరిగిపోయాయి. వందల సంఖ్యలో గొర్రెలు, మేకలు చనిపోయాయి.మత్స్యకారులకు ఎంతో నష్టం సంభవించింది. మొన్న కూడా శ్రీరామ్‌సాగర్ ప్రాజక్టు ఏరియాలో ఎన్నో చెట్లు, కరెంట్ పోల్స్ కూలిపోయాయి. ఈ నష్టాల గురించి జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకుపోయినా కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల ఇమ్మీడియట్‌గా రిలీఫ్ అందివ్వలేని పరిస్థితి ఉన్నట్లు చెబుతున్నారు. ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు వాటిని అంచనా వేయడానికి, రిపోర్టులు తయారు చేయడానికి ఆ తరువాత ప్రభుత్వం నుండి రిలీఫ్ రావడానికి చాలా టైమ్ పడుతుంది. వారికి రిలీఫ్ అందే వరకు ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసివస్తున్నది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదో అర్థం కావడం లేదు. మాకు ఈ

వడగళ్ల వానలు దాదాపు మూడు నాలుగేళ్ల నుండి ప్రతి సంవత్సరం వస్తూనే ఉన్నాయి, నష్టాలు జరుగుతూనే ఉన్నాయి. ఇదే సభలోఈ విషయాన్ని ఎప్పటికప్పుడు ప్రస్తావిస్తూనే ఉన్నప్పటికీ ప్రజలు ప్రభుత్వం వైపు సహాయం కోసం చూడడం జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఇంతవరకు నయాపైస కూడా రిలీజ్ కాలేదు. ప్రభుత్వం సహాయం అందించలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ప్రజలకు సహాయం చేస్తామని ఆశలు ఎందుకు కల్పిస్తారు? మా ప్రాంతంలో ఈ విధంగా వడగళ్ల వానలు వచ్చి అపార నష్టం జరగడం వరుసగా ఇది మూడవ సంవత్సరం . ప్రతి సంవత్సరం వర్షా కాలంలో వర్షాలు ఏవిధంగా వస్తున్నాయో అదేవిధంగా వడగళ్ల వానలు కూడా గత మూడు నాలుగేళ్ల నుండి వస్తున్నాయి. దానివల్ల రైతులు, వీకర్ సెక్షన్స్‌కు జరిగిన నష్టాన్ని తీర్చడానికి ప్రభుత్వం ఇప్పుడుఒక సర్క్యులర్ ద్వారా రిలీజ్ చేసిన రిలీఫ్ మెజర్స్ ఏమాత్రం సరిపోవు. కూలిపోయిన కరెంటు పోల్స్ వేయడానికి మా దగ్గర డబ్బు లేదని, రొటీన్‌గా వచ్చే అలోకేషన్స్ వస్తే వేస్తామని ట్రాన్స్‌కో వాళ్లు చెబుతున్నారు. గొర్రెలు, మేకలు, ఇళ్లు కోల్పోయిన వాళ్లకుఅదేవిధంగా పంటలు కోల్పోయిన రైతులకు ఏవిధంగా రిలీఫ్ మెజర్స్ చేపడతారు? ఆ ప్రాంతాల్లో నలుగురు మంత్రులు పర్యటించారు. సహాయం కోసం డి.డి.ఆర్.సి.లో తీర్మానం కూడా చేసి పంపినా ఇంతవరకుఒక్క నయాపైస కూడా రిలీజ్ చేయలేదు. అదేవిధంగా ప్రస్తుతం మీరు ఇస్తున్న రిలీఫ్ ఏమాత్రం సరిపోదు. తెలంగాణా ప్రాంతంలో మూడునాలుగేళ్ల నుండి వరుసగా జరుగుతున్న వడగళ్ల తుఫాను నష్టాల పట్ల ప్రభుత్వం ఏ మాత్రం స్పందించకుండా ఏదో నామ మాత్ర సహాయాన్ని అందించడం జరుగుతున్నందువల్ల, పైగా ఆంధ్ర ప్రాంతంలో తరచుగా వచ్చే తుఫానులు వరదల సమయంలో ఆ ప్రాంత ప్రజలను ఆదుకోడానికి ఇమ్మీడియట్‌గాస్పందించి రిలీఫ్ చర్యలు చేపట్టే ప్రభుత్వం మా ప్రాంతంపై నిర్లక్ష్యం చూపుతున్నదని అందువల్ల మా ప్రాంత ప్రజలు వివక్షతకు గురవుతున్నామన్న భావన నానాటికి పెరిగిపోతున్నది. ప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలో సంభవిస్తున్న ఇటువంటి ప్రకృతివైపరీత్యాల విషయంలో ఏమాత్రం స్పందించకుండా ఏదో నామ మాత్రం రిలీఫ్ మెజర్స్ చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నదన్న భావన ప్రజల్లో కలుగకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి. ఈ రిలీఫ్ చర్యలు కల్పించే విషయంలో ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేయకుండా ప్రస్తుతం ప్రకటించిన రిలీఫ్ మెజర్స్ ఏమాత్రం సరిపోవు కాబట్టి ఆ ప్రాంతలలో ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు మంజూరు చేయాలని పంటలు, తోటలు నష్టపోయిన వారికి లోన్లు మంజూరు చేయాలని, గొర్రెలు, మేకలు తదితర పశువులు కోల్పోయిన వారికి వెంటనే లోన్లు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. కాబట్టి మేముచెప్పిన మూడు నాలుగు ఇష్యూల మీద పాజిటివ్‌గా రియాక్ట్‌కావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలోని నాలుగు జిల్లాలలో ఈ అకాల వడగళ్ల వర్షాలు, తుఫానులు తదితర వాటి మీద రిలీఫ్ చర్యల కోసం ఆదుకోడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు మంత్రి గారు తెలియజేశారు. ఆ మేరకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. రైతులకు అందించే రాయితీల విషయంలో కాని, లోన్ల విషయంలో కాని ప్రభుత్వం ఇష్యూ చేసిన సర్క్యులర్‌లో seed may be supplied to all the affected farmers on subsidy when the farmers take up next crop.అన్నారు....... అంటే నెక్స్ట్ క్రాప్ వేసుకున్నప్పుడే ఇస్తారా? నష్టం జరిగినప్పుడు ఆ నష్టం జరిగిన వెంటనే ఆదుకుంటే ఏదైనా ఫలితం ఉంటుంది. కాని మీరు ఎప్పుడో పంట వేసుకున్నప్పుడు ఇస్తామంటే దొంగలు పడ్డ ఆరు నెల్లకు కుక్కలు మొరిగినట్లుంటుంది. ఇన్సూరెన్స్ ఉంటే ఇస్తామన్నారు. ఇవన్నీ ఎప్పుడో వస్తాయి. బ్యాంకు లోన్స్ రీషెడ్యూల్ వల్ల కూడా వాళ్లకు ఇప్పుడిప్పుడు వాళ్లకు ఉపయోగం ఉండదు. కాని ఇప్పటికిప్పుడు వాళ్లకు ఉపయోగపడే చర్యలు తీసుకోండి. వాళ్లకు కోఆపరేటివ్ బ్యాంకుల్లోని రుణాలపై వడ్డీ మాఫీ చేయండి. ఎందుకంటే వడ్డీల వసూలు పేరు మీద రైతుల ఇళ్ల తలుపులు కూడా ఊడబెరుక్కొని పోతున్నారు. నా నియోజకవర్గంలోని పరడా, ఈదులూరు గ్రామాల్లో ఈ బ్యాంకుల వాళ్లు రైతులు వడ్డీలు కట్టలేకుంటే ఏమాత్రం దయాదాక్షిణ్యాలు కూడా చూపకుండా అన్నదాత పట్ల కఠినంగా వ్యవహరిస్తూ నానా ఇబ్బందులు పెడుతున్నారు.ఈ వడగళ్ల వానల వల్ల మిర్యాల గూడ ప్రాంతమంతా అతలాకుతలం అయిపోయి రైతులు దిక్కు తోచని స్థితిలో పంటల కోసం రుణాలు తీసుకొని ఆ పంట నష్టపోయిన సందర్భంలో కనీసం వడ్డీలు కూడా కట్టలేనిస్థితిలో బిక్కుబిక్కుమంటూఉన్నారు.అందరికీ అన్నం పెట్టే అన్నదాత కొవ్వొత్తి లాగా కరిగిపోయిఈనాడు ఈ వడగళ్ల వాన వల్ల సర్వం

కోల్పోయి బిక్కు బిక్కుమంటు దీనంగా ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. అలాంటి రైతులకు రుణాల మీద వడ్డీ మాఫీ చేసి మళ్లీ కొత్త రుణాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటే పాడైపోయిన వాళ్ల తోటలను చదును చేసుకోడానికైనా ఉపయోగపడుతుంది. తద్వారా కొంతవరకైనా వాళ్లను ఆదుకున్నట్లుంటుంది. అంతే కాని ఇప్పుడు మీరు ప్రకటించిన కంటితుడుపు చర్యలు రైతులకు ఇప్పటికిప్పుడు ఉపయోగపడేది ఏదీ లేదు. రైతుల కోసం ఈప్రభుత్వం ఏమీ చేయడం లేదనే చెడ్డ పేరు వస్తుందేమోనన్న భయంతో కంటి తుడుపు చర్యగా కర్టెసీ సేక్‌ఈ రిలీఫ్ మెజర్స్ ప్రకటించినట్లు ఉంది తప్ప వీటి వల్ల నిజానికి రైతులకు ఒరిగిందేమీ లేదు.

శ్రీ జి.జయపాల్ యాదవ్(కల్వకుర్తి)ః అధ్యక్షా, మహబూబ్ నగర్ జిల్లాలో, 200-2001 మరియు 2001-2002 సంవత్సరాల్లో ఈ వడగళ్ల వర్షాల వల్ల జిల్లాలోని అనేక ప్రాంతాల్లో వరి, వేరుసెనగ, మొక్కజొన్న పైర్లు తీవ్రంగా నష్టపోయాయి. ముఖ్యంగా మిడ్జిల్ మండలంలోని కొత్తూరు, మల్లాపూర్, రేవళ్ల, ఇంకా మైసిగండి, కోయిల్ కొండ, షాద్‌నగర్, వనపర్తి తదితర ప్రాంతాలలోని రైతులు తమ పంటలను కోల్పోయి తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు. ఆయా ప్రాంతాలను ఆర్.డి.ఓ.లు జిల్లా కలెక్టర్లు కూడా సందర్శించి నష్టాన్ని గురించి అంచనా వేసి సహాయం కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగింది. చాలా చోట్ల 33/11 కె.వి. లైన్స్ కాలిపోయాయి. దానివల్ల రైతుల మెటార్లు కూడా కాలిపోయి తీవ్ర నష్టాలకు గురికావడం జరిగింది. ముఖ్యంగా మిడ్జిల్ మండలంలోని జకినాలపల్లి గ్రామంలోరైతులకు సంబంధిచిన 22 మెటార్లు కాలిపోయాయి. కాబట్టి మా జిల్లాలో రైతులకు జరిగిన నష్టాన్ని తక్షణమే పూరించి వారిని ఆదుకోవలసిన అవసరముంది.
ఉ 11.00

అదే విధంగా పోచంపల్లి అనే గ్రామంలో వర్షాకాలంలో వచ్చిన తుఫాను వల్ల అక్కడ చెరువులు తెగిపోయి గొర్రెల మందల్లో దాదాపు ఒక వంద గొర్రెలు చనిపోవడం జరిగింది. ఈవిషయానికి సంబంధించి ప్రభుత్వానికి ఒక నివేదిక కూడా సమర్పించడం జరిగింది. వాటికి ఇన్సూరెన్స్ లేనందు వల్ల ఆ గొర్రెల వారికి సహాయం అందలేదు. తాత్కాలికంగా ఉపశమనం కలిగే విధంగా నైనా ప్రభుత్వం వీరికి సహాయం చేస్తే బాగుంటుంది. ప్రభత్వం నష్టపోయిన రైతులకు సహాయం అందించినట్లయితే తిరిగి పంటలు పండించుకోవడానికి అవకాశం వుంటుంది. కాబట్టి పరిస్థితులను దృష్టిలో వుంచుకుని ఈ జిల్లాలో నష్టపోయిన రైతాంగానికి, పౌల్ట్రీ ఫార్మ్స్‌కు, షీప్ బ్రీడర్స్‌కు, తుఫాను మూలంగా ఇళ్లు కూలిపోయిన వారికి, అదే విధంగా కరెంటు మీటర్సు, ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేయుట మొదలైన విషయాలలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని వెంటనే వారికి సహాయం అందించవలసిందిగా మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

**డా. జి.చిన్నారెడ్డిః అధ్యక్షా, గోరు చుట్టుపై రోకటి పోటు మాదిరిగా ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితుల వల్ల ఏపంట కూడా పండని పరిస్థితిని మనం రాష్ట్రమంతటా కూడా చూడడం జరిగింది. రెండవ పంటకు సంబంధించి, కొంత ఆలస్యంగా వచ్చిన వర్షాలకు చాలా మంది రైతులు రెండవ పంటను వేయడం జరిగింది. కాని నిజాంబాదు, ఆదిలాబాదు, కరీంనగర్, మహబూబ్‌నగర్ ఈ నాలుగు జిల్లాల్లో జనవరి మొదటి వారంలో కురిసిన వడగండ్ల వాన వల్ల వేసుకున్న రెండవ పంటను కూడా నష్టపోయారు రైతులు . మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు ఆరు వందల ఎకరాలకు పైబడి పంట నష్టపోవడం జరిగింది. ఈ పంట నష్టానికి రెవెన్యూ శాఖామాత్యులుగారు మనవి చేసినట్లుగా ఎకరానికి కేవలం రూ. 500లు నష్టపరిహారంగా ఇస్తే అది ఏమాత్రం సరిపోదు. ఎందుకంటే మంత్రిగారిని కాస్ట్ ఆఫ్ కల్టివేషన్‌ను ఒకసారి చూడమని కోరుతున్నాను. రైతులు చాలా దయనీయమైన పరిస్థితుల్లో వున్నారు. పంట యొక్క కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ ప్రకారం నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించి సహాయం చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఎవరికైతే ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసే అవకాశం వుంటుందో అటువంటి రైతులకు ఇబ్బంది లేదు గాని ఇన్సూరెన్స్ కవరేజ్ లేని రైతులను మాత్రం ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఎంతైనా వుందని

** As asterisk bdfore the name indicates confirmation by the Member

మనవి చేస్తున్నాను. కాస్ట్ ఆఫ్ కల్టివేన్‌కు సంబంధించి ప్రభుత్వ ఏజన్సీలు తయారు చేసిన లెక్కల ప్రకారమైనా రైతాంగానికి నష్టపరిహారం ఇస్తే బాగుంటుంది.

ముఖ్యంగా కాటన్ 25 హెక్టార్లు, చిల్లీ 10 హెక్టార్లు, ప్యాడీ 24 హెక్టార్లు మస్టర్డ్ 20 హెక్టార్లలో నష్టపోవడం జరిగింది. ఇవన్నీ కూడా కమర్షియల్ క్రాప్స్. ఈ క్రాప్స్‌కు సంబంధించి కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ చాలా ఎక్కువగా వుంటుంది. కనీసం రైతు పెట్టిన పెట్టుబడినైనా ప్రభుత్వం ఇవ్వగలిగితే బాగుంటుంది. ఒకవైపు వడగండ్ల వాన వల్ల పంట నష్టపోవడమే గాకుండా, దానితో బాటు పశుగ్రాసం కూడా చెడిపోయింది. ఈ వడగండ్ల వాన వల్ల పశుగ్రాసం తడిసి వాసన వస్తోంది, ఫౌల్ స్మెల్ వస్తోంది, పశువులు ఆ గ్రాసాన్ని తినే పరిస్థితి లేదు. ఇలాంటి చోట్ల పశువులకు సంబంధించి పశుగ్రాసాన్ని సప్లై చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను.

సురేష్‌రెడ్డిగారు, ఇంద్రకరణ్ రెడ్డిగారు మనవి చేసినట్లుగా రైతులు పెద్ద ఎత్తున్న పంటలు నష్టపోవడం జరిగింది. పంటతోబాటు పశు సంపద నష్టపోవడం , పౌల్ట్రీ ఫార్మ్స్, ఇళ్ళు పడిపోవడం జరిగి అపారమైన నష్ట వాటిల్లింది. వీటన్నింటికీ సంబంధించి ప్రభుత్వం తప్పకుండా తగు చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని మీద్వారా మనవి చేస్తున్నాను. ఈ వడగండ్ల వానను కూడా ఒక ప్రకృతి వైపరీత్యంగా ప్రకటించవలసిందిగా కోరుతున్నాను. అనంతపురం జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వల్ల, దాని తర్వాత అతివృష్టి వల్ల మూలంగా ఆ జిల్లా రైతాంగం పూర్తిగా వేరు శనగ పంటను నష్టపోయినపుడు ప్రభుత్వం వారికి సంబంధించి ఒక ప్రత్యేక ప్యాకేజీని ఎనౌన్స్ చేయడం జరిగింది. అదేవిధంగా ఈ ప్రాంతాలలో కూడా వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు కూడా ప్రభుత్వం ఒక ప్రత్యేక ప్యాకేజీని ఇవ్వవలసిన అవసరం వుంది. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో ఈవిధంగా పంటలు నష్టపోయినపుడు ఆ నష్టాన్ని తట్టుకునే పరిస్థితులు రైతాంగానికి లేవు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. చిల్లీ, కాటన్, మస్టర్డ్ లాంటి పంటలకు చాలా ఎక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టి, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయినపుడు వేరే గత్యంతరం లేక, కుటుంబాలను పోషించే శక్తి లేక, అప్పుల పాలై చివరికి దిక్కు తోచని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అటువంటి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి వాళ్లను కాపాడవలసిందిగా కోరుతున్నాను.

డా.డి.శివరామ్(కందుకూరు): స్పీకర్ సార్, ముందుగా మీకు మా కృతజ్ఞతలు. డిసెంబరు నెలాఖరులో ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో సైక్లోను రావడం వల్ల మినుప పంట, కంది పంట, శనగ పంట పూర్తిగా నాశనమయ్యాయి. కావలి, కందుకూరు నియోజకవర్గాలలో నాటిల్లిన నష్టాలను వ్యవసాయ శాఖా మంత్రిగారు, ఇతర శాఖల అధికారులు కూడా వచ్చి చూడడం జరిగింది. అక్కడ మినుప, శనగ, కంది, పొగాకు పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ప్రభుత్వం వాళ్లు వచ్చి అక్కడ వున్న పరిస్థితులను చూడడమైతే జరిగింది గాని ఇంతవరకు జరిగిన నష్టానికి సంబంధించి ఎటువంటి కాంపన్జేషన్ ప్రకటించడం జరుగలేదు. రిలీఫ్ మాట కూడా ఏమీ చెప్పలేదు. మంత్రిగారు వచ్చి చూసి తక్షణమే దాని మీద నిర్ణయాలు తీసుకుని నష్టపరిహారం కోసం రికమెండ్ చేస్తున్నామని చెప్పడం జరిగింది. ఏవిధంగానైతే వడగండ్ల వల్ల దెబ్బతిన్న పంటలకు రిలీఫ్, నష్టపరిహారం ప్రకటిస్తున్నారో అదే విధంగా నెల్లూరు, ప్రకాశం జిల్లాలో సైక్లోన్ వల్ల దెబ్బతిన్న పంటలకు కూడా రిలీఫ్ ఇవ్వవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. దయచేసి ఎలాంటి పక్షపాతం లేకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నేచురల్ కెలామిటీస్ వల్ల దెబ్బతిన్న పంటలన్నింటికీ కూడా యూనిఫార్మ్‌గా తగు రిలీఫ్ ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారు వచ్చి అక్కడి పరిస్థితిని చూసి కూడా మూడు నెలలు దాటిపోయింది. అక్కడి రైతాంగం అంతా కూడా ఎదురుచూస్తున్నారు. కాబట్టి దయచేసి దీన్ని ఎవేడ్ చేయకుండా వారికి ఎంతో కొంత రిలీఫ్ ఇస్తే ఊరట కలుగుతుందని, దాన్ని ఈ సభలోనే ఇప్పుడే ఎనౌన్స్ చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతి రాజుః అధ్యక్షా, ప్రకృతి వైపరీత్యాల వల్ల కొంత ఇబ్బంది పడుతున్న మాట నూటికి నూరు పాళ్లు వాస్తవం . అయితే రైతాంగం నష్టపోయింది, నూటికి నూరు పాళ్లు నష్టపరిహారం ఏప్రభుత్వం కూడా ఈ ప్రపంచంలో చెల్లించలేకపోతోంది. అందుకు మనం కూడా మినహాయింపు ఏమీ కాదు. In India, our scales of relief are better than other States.

డా. జి. చిన్నారెడ్డిః మీరు అనుకుంటున్నారు ఆవిధంగా .

శ్రీ పి. అశోక్‌గజపతి రాజుః దేశంలో ఏ స్టేటు కూడా ఇంతకంటె బాగా ఇస్తోందని నేను అనుకోవడం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః వేరే స్టేట్లలో ఇంతకంటె బాగా ఇస్తుంటే, వాటి ప్రకారం మీరు కూడా అలాగే ఇస్తారా?

Sri P. ASHOKGAJAPATHI RAJU: I don't think that their financial sources will permit to do so. But we are one of the states giving better scales of relief. ఇస్తున్నటువంటి రిలీఫ్ చాలడం లేదనే మాట అన్నారు. నష్టపరిహారం అని కాదు కాని ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి రైతాంగాన్ని కాస్త ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం . కొందరికి అభాండాలు వేసే అలవాటు వుంది, లెథార్జిక్ అని చెప్పడం జరిగింది. I think it is incorrect. Even other states are looking at us. But here, some Members were passing dishonest allegations. We are not showing discrimination against any regien. Even Prakasam and Nelloore Districts have been included in the list. That is what of want to submit to the Hon'ble Members.
ఉ. 11.10

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డిః మంత్రిగారు మళ్లీ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ చాలా ఎక్కువగా ఇటువంటి సందర్భాలలో నష్టపరిహారం ఇస్తున్న మాట చెప్పారు. ఇష్యూస్ చాలా క్లియర్‌గా ఉన్నాయి. ఏం చేస్తున్నారు అంటే, రైతులు చివరగా చూసేది ప్రభుత్వం నుంచి రైతుల చేతికి ఎంత వస్తుందనేది. అది చూస్తారు. ఈ 2002 వ సంవత్సరమే కాకుండా, 1998,99,2000 సంవత్సరాల నుంచీ ప్రతి సంవత్సరం ఈ రకంగా ఈ ప్రాంతాలలో జరుగుతోంది. ప్రతి సంవత్సరం అక్కడ నుంచి వారు రిపోర్టు ప్రభుత్వానికి పంపుతూనే ఉన్నారు. ఇంత వరకూ ఆ ప్రాంతాలలో ఏ ఒక్క రైతుకూ నష్టపరిహారం ఇవ్వలేదు. ఈ రోజున మంత్రిగారు అంగీకరించారు. ఈ ప్రాంతంలో ఇంత అంటూ ఎస్టిమేట్ చేశారు. వారి రిపోర్టులో పూర్తి వివరాలు లేవు కానీ కొంత వరకూ ఉన్నాయి. ఉదాహరణకు ఫిబ్రవరి 11న వచ్చిన వడగళ్ల వాన గురించి చెప్పలేకపోయారు. అంతకు ముందు విషయం చెప్పారు. మీ ద్వారా వారికి ఆ సమాచారం పంపుతాను. వడగళ్ల వాన వల్ల ఇళ్లు డ్యామేజ్ అయ్యాయి. వారంతా పేద ప్రజలు. అటువంటి వారికి ఐ.ఎ.వై క్రింద ఇళ్లు ఇస్తారా? రాళ్ల వర్షం వల్ల ఆ ప్రాంతంలోని ఎలక్ట్రిసిటీ పోల్స్ కానీ ట్రాన్స్‌ఫార్మర్స్ కానీ కూలిపోయి, చెడిపోయాయి. దాని కోసం ప్రత్యేకంగా ఎలొకేట్ చేస్తారా? రైతులు నష్టపోయారు కనుక ఆ ప్రాంత రైతులకు కరెంట్ బిల్స్ మాఫీ చేస్తారా? గోదావరి నదికి సంబంధించింది కనుక మత్స్యకారులు ఉన్నారు. వారి పని ముట్లు చెడిపోయాయి కనుక వారికి కాంపెన్‌సేషన్ ఇస్తారా? ఇస్తే ఎంత వరకూ ఇస్తారు? ఈ రకమైన రిలీఫ్‌కు ప్రజలు ఎదురు చూస్తున్నారు. తమను కాపాడాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు. పంట నష్టపడ్డారు. పంట నష్టపోవడం జరిగింది కనుక పూర్తిగా ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించడం సాధ్యం కాదని అంటున్నారు. చెల్లించడం వీలు కాకపోతే మీరు ఇచ్చే సహాయం ఎడక్వేట్‌గా ఉండాలి. నష్టపోయిన రైతాంగానికి ఉపయోగానికి రావాలి. పేదలకు ఎకరానికి రు. 100, రు. 200, రు. 300 ఈ రకంగా ఇస్తే చివరకు రైతు చేతికి అందేది రు. 50 లేదా రు. 100 కంటే ఉండదు. అది సరిపోదు. చాలా సంవత్సరాల నుంచీ ఈ రకంగా నష్టపోతున్నారని అంటే ఆలోచన ఉందా? మా కోరికలను అంగీకరించి సభలో ప్రకటించాలి.

శ్రీ ఎ . ఇంద్రకరణ్ రెడ్డిః అడ్జర్న్‌మెంట్ మోషన్ మొన్న ఇచ్చిన రోజున స్టేట్‌మెంట్‌కి ఎలవ్ చేశారు. 5 జనవరి నుండి 8 జనవరి వరకూ వచ్చిన ప్రకృతి వైపరీత్యాల గురించి ఇక్కడ ఉంది. మా వద్ద అదిలాబాదులో జిల్లాలో నిర్మల్ తదితర ప్రాంతాలలో 11 ఫిబ్రవరిన జరిగిన నష్టం గురించి చెప్పలేదు. సురేష్ రెడ్డిగారు చెప్పారు. గత సంవత్సరం వచ్చిన వడగళ్ల వానకు నష్టపరిహారం ఇవ్వాలి.ఎకరానికి ఇంతనీ, మిర్చికి ఇంతనీ అంటూ చెబుతున్నారు. జిల్లా కలెక్టర్‌ను అడగండి. డి.డి.ఆర్.సి మీటింగ్‌లో రెజల్యూషన్ పాస్ చేసి ప్రభుత్వానికి పంపాము. కానీ ఇవ్వలేదు. కరవు కాటకాల వల్ల, వడగళ్ల వాన వల్ల, తుఫాను వల్ల రైతులు నష్టపోతున్నారు. ఒక ప్రాంతంలోఒక రకంగా, మరొక ప్రాంతంలో మరొక విధంగా ఎందుకు వివక్షత చూపుతున్నారు? కొబ్బరి చెట్టు పడిపోతే చెట్టుకు రు. 1000 ఇస్తున్నారు. ప్రాంతీయ బేధాలు లేకుండా రైతులను సమానంగా చూడాలి. ఎలక్ట్రిసిటీ పోల్స్‌కి కండక్టర్స్ ఇస్తాము. అటువంటివి వేసుకుంటే ఆల్టర్‌నేటివ్‌గా ఏదయినా ఏర్పాటు చెయ్యాలి. సురేష్ రెడ్డిగారు చెప్పారు. పోల్స్ పడిపోయాయని అన్నారు. ప్రత్యేకంగా ప్యాకేజ్ ఏదయినా ఇస్తారా? క్రాప్ ఇన్స్యూరెన్స్ తప్పకుండా చేయిస్తే, దాని వల్ల కూడా కొంత వచ్చే అవకాశం ఉంటుంది. తప్పకుండా అందుకు ప్రయత్నం చెయ్యాలి. తప్పకుండా రిలీఫ్ ప్రకటించాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, సూటిగా ఒకే సజెషన్ ఇస్తాను. చెయ్యాలని చెప్పండి. వడగళ్ల వాన, తుఫాను వంటివి వచ్చి రైతులు నష్టపడితే వారందరికీ ఒకే ఒక్క ఆర్డర్ తీసి, పోల్స్ పడిపోతే ఇంత, ట్రాన్స్‌ఫార్మర్స్ పడిపోతే ఇంత, పంట పోతే ఇంత అంటూ నష్టపరిహారం ఇస్తాము, ఈ సంవత్సరం ఇంత ఫిక్స్ చేస్తాము అనే విధంగా చెప్పి, ఎం.ఆర్.వొకు రాగానే 10,15 రోజులలో అమలు చేసే విధంగా ఏమయినా కాంప్రెహెన్సివ్‌గా గవర్నమెంట్ ఆర్డర్ ఇస్తుందా? ఆ రకంగా తీసుకురావాలని నా కోరిక. ప్రభుత్వం పాజిటివ్‌గా స్పందిస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఇన్స్యూరెన్స్ క్లెయిమ్స్‌కు సంబంధించి గతంలో చాలా పెండింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. ఉదాహరణకు విద్యుత్ పోల్స్ పడిపోతాయి. ఎరెక్ట్ చెయ్యాలి. వాటి విషయం చెప్పమంటే చెప్పరు. మేము తప్ప రైతుకు లాభం చేసే వారు ఎవరూ లేరు అన్నట్లు మాట్లాడతారు. మనం విడుదల చేసిన జి.వొ పత్రాలు, ఆర్థిక మంత్రి గారికి కాపీ కావాలంటే ఇస్తాము – పెర్ హెక్టార్‌కు రు. 14 మాత్రమే మన రాష్ట్రంలో ప్రణాళిక క్రింద వ్యవసాయం మీద ఖర్చు చేస్తున్నారు. కర్నాటకలో రు. 200 చొప్పున, రాజస్థాన్ వంటి ఎడారి రాష్ట్రంలో రు. 300 లు ఈ విధంగా ఖర్చు చేస్తున్నారు. అటువంటప్పుడు మేమే బాగా చేస్తున్నాము అని ఎందుకు అంటున్నారు? ఏ రాష్ట్రంతోను పోలిక అక్కరలేదు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు, వాతలు కాదు, ఏ విధంగా సరి చేసుకుందామో చూడండి. వేరే రాష్ట్రాల సంగతెందుకు? వెంటనే రిలీఫ్ కావాలి. మిర్యాలగుడా విషయం చెప్పాము. చాలా మందికి అందలేదు. వెంటనే రిలీఫ్ పోవడం లేదు. చర్య తీసుకోవాలి.

డా. డి. శివరాంః అధ్యక్షా, గత డిసెంబరు, జనవరి సైక్లోన్‌లో కందుకూరు, కావలి ప్రాంతాలలో 35 వేల ఎకరాలలో డ్యామేజ్ అయింది. చేతికి వచ్చిన పంట నాశనం అయింది. మంత్రిగారికి తెలుసు. రిపోర్టు పంపారు. దాని మీద ఒక నిర్ణయం తీసుకోవాలి. ఈ పద్ధతి ప్రకారం రిలీఫ్ ఇస్తామని చెబితే బాగుంటుంది. స్పెసిఫిక్‌గా చెప్పమనండి. అది చేస్తాము, ఇది చూస్తాము, అనే పద్ధతిలో కాకుండా, వీలయినంత వరకూ రిలీఫ్ ఇస్తే కొంత వరకయినా ఊరట ఉంటుంది. మంత్రిగారిని డైరెక్ట్ చెయ్యండి, స్పెసిఫిక్‌గా ఆన్సర్ చెప్పమనండి.

SRI P. ASHOK GAJAPATHI RAJU: The word used by the Members is " compensation " and the word used by me is " input subsidy ". There is a difference of word. To my knowledge, no where in the world the Governments have compensated the losses of any economic activity which includes agriculture. This purpose of giving input subsidy is to get the farmer started again in life. That is why we are doing it. After this Government has come, the scales of compensation have been substantially enhanced. It is being implemented uniformly through out the State. It is a fact that last year no input subsidy is given any where in the State. Because there were lot of allegations on extending the input

subsidy. So we thought we should do some thing in different way. Hence, we did not do it last year. But this year no area is going to be discriminated. The orders are totally prospective and the scales of relief are better than many other States. We are doing every thing in our power to help the farmer and we will continue to do so.

(INTERRUPTIONS)

` CHAIRMAN: The Government has categorically stated that it is going to extend help. There is no point in going into the subject.

SRI K.R. SURESH REDDY: You have to come to our rescue. Now, the Government has to be very specific. It is not the question of input subsidy. The point over is that what is the Government giving to the farmers, which the Minister has announced? Through you, we have to inform the Government that what they have announced is not adequate because the question of giving relief immediately to the farmers is not felt there.
ఉ.11.20

మినిస్టర్ గారికి మళ్లీ ఒకసారి మా రిక్వెస్ట్ చెబుతున్నాను. దయచేసి ఆలోచన చేయండి. కన్సిడర్ చేయండి. అక్కడ రాళ్ల వర్షం వచ్చినందువల్ల ప్రజలు నష్టపోయారు. రైతులను ఆదుకోవడానికి వారు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాము అంటున్నారు. కాని వారికి ఇచ్చే సబ్సిడీ సరిపోవడం లేదు. దానిని పెంచే ఆలోచన చేయండి. రెండవ విషయం – ఇళ్లు, డ్యామేజ్ అయ్యాయి. పెద్ద పెద్ద రాళ్లు పడడం వల్ల హౌసెస్ డ్యామేజ్ అయినవి రిపేర్స్ చేయించుకునే పిరిస్థితులు లేవు. కొత్త ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేదు. దాని కోసం మీరు ఐఏవై క్రింద ఇళ్లు ఇవ్వడానికి ఏమిటి అభ్యంతరం? ఉదాహరణకు నిజామాబాద్ జిల్లాలో నాలుగు సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి గారి హెలికాప్టర్ ఒకచోట ల్యాండ్ కావలసింది ఇంకో చోట పొరపాటున ల్యాండ్ అయింది. పొరపాటున ల్యాండ్ అయిన గ్రామానికి ముఖ్యమంత్రి గారు వెళ్లారు. అక్కడ 100 ఇళ్లు ఐఏవై క్రింద శాంక్షన్ చేశారు. ముఖ్యమంత్రి గారు పొరపాటున ల్యాండ్ అయినందుకు 100 ఇళ్లు ఇచ్చారు. పైనుంచి రాళ్ల వర్షం పడింది, ఇళ్లు లేని పరిస్థితి ఉంది అన్నా మీరు ఒక్క ఇల్లు కూడా ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. అందుకొరకు ఆ గ్రామ ప్రజలను ఆ ప్రాంత ప్రజలను ఆదుకోవడానికి ఐఏవై క్రింద హౌసెస్ కన్సిడర్ చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఎలక్ట్రిసిటీ పోల్స్ ఇవ్వాలి. ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చినా, క్రాప్‌లోన్స్ డిఫర్ చేసినా లేకుంటే ఇన్సూరెన్సు డబ్బు ఇచ్చినా, పంట పండాలంటే కరెంటు కావాలి. ఆ ప్రాంతానికి ఒక స్పెషల్ ప్యాకేజీ ఎనౌన్స్ చేసి అక్కడ ఎలక్ట్రిసిటీ పోల్స్ కాని, ట్రాన్స్‌ఫార్మర్స్ కాని ఇవ్వడానికి ఆలోచన చేయాలని కోరుతున్నాను. అంతే కాకుండా గొర్రెలు, మేకలు చనిపోయాయి. క్యాటిల్ లాస్ అయింది. పంట నష్టం ఎలా అయిందో, పశువులు అలాగే నష్టపోయాయి. వారి సంగతి ఏమిటి? వారిని ఏమి చేయమంటారు? మత్స్య కార్మికులు కూడా నష్టపోయారు. when the hailstorn hits an area లాస్ అన్నది చాలా బాధాకరంగా ఉంటుంది. ఒక వైపున పంట పోయింది. మరోవైపు ఇళ్లు పడిపోయాయి. పనిముట్లు చెడిపోయాయి. ఎలక్ట్రిసిటీ పోల్స్ చెడిపోయాయి. మీరు ఆలోచించి వీటిని అన్నిటినీ దృష్టిలో పెట్టుకుని మీరు ఏదైతే స్పెషల్ ప్యాకేజీ అనౌన్స్ చేస్తారో దానిలో ఇవి కూడా దృష్టిలో పెట్టుకుని ఎనౌన్స్ చేయండి. మీరు కేవలం పంట, ఇతర ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామంటున్నారు. మిగతా రాష్ట్రాలలో జరగడం లేదు. The Minister should act like a statesman. నష్టపోతున్నారు. కాంపెన్సేట్ చేయండి. వారి హృదయాలలో చోటు కల్పించుకోండి. పెద్ద మనసుతో ముందుకు రండి. పక్క రాష్ట్రాలలో ఇంత ఇస్తున్నారు, ఈ రాష్ట్రంలో ఇంత ఇస్తున్నారు అంటే పక్క రాష్ట్రాలలో ఎంత పెద్ద రాళ్లు పడుతున్నాయో, ఈ రాష్ట్రంలో ఎంత పెద్ద రాళ్లు పడుతున్నాయో తూకం చేసుకోమంటే ఎట్లా? This is not the right way of giving reply. Through you, I once again I request the Minister to consider our demands and compensate the farmers and the people. మినిస్టర్ గారికి ఆ వివరాలు కావాలంటే నా దగ్గర ఫోటోలు ఉన్నాయి. ఫిగర్స్ ఉన్నాయి. కావాలంటే మీకు పంపిస్తాను. అవి కూడా చూడండి. Once again we demand that our request may be considered.

SRI P. ASHOK GAJAPATHI RAJU: No body can say that the area is not effected. Every body is aware that the area is effected. We have extended certain scales of relief which includes the housing. During the natural calamities, the District Collectors would draw it and disburse it according to the scale. The Hon'ble Member has asked for I.A.Y. housing. Every district has its quota and they are expected to use in accordance with the same. This is a Government of India scheme and we are passing it on. We do not deny any body any thing. We did our best, which is possible to restore normalcy as early as possible and to be as useful and as possible to the farmers and to the effected people. That is exactly we are doing. ఆయన ఏదైనా కోరవచ్చు. కోరుకోవడంలో తప్పు ఏమీ లేదు. Any body can make any request but it is the responsibility of the State to treat every body, every one in any area effected uniformly and whatever subsequent calamities come our way those scales will be activated.

(INTERRUPTIONS)

CHAIRMAN:Let us not go on discussing this. ( addressing Sri K. R. Suresh Reddy) Do you want to register your protest?

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు మళ్లీ వారిని ఒప్పించే ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పుడు మినిస్టర్ గారు ఏమంటారు? ఇళ్లు చెడిపోయాయి కాబట్టి ఆ జిల్లాకు సంబంధించిన కోటా ఉంటుంది. ఐఏవై లో దాని క్రింద ఇవ్వడం అంటున్నారు. డిస్ట్రిక్ట్‌లో ఉన్న కోటాలో అది రొటీన్‌గా నార్మల్ ప్రోగ్రామ్‌లో జరుగుతుంది. ఇది నార్మల్ సిట్యుయేషన్ కాదు. It is an emergency situation. రాళ్లు పడ్డాయి. ఇళ్లు కూలిపోయాయి. కలక్టర్ గారి దగ్గర సఫిషియంట్ కోటా ఉండదు. లేకపోతే అక్కడే అడిగేవారం. అక్కడ సరిపోదు కాబట్టి మీ దగ్గర ప్లీడ్ చేస్తున్నాము. What is available with the District Collector is not enough. That is the reason why we have come up for a discussion here. మినిస్టర్ గారికి ఐడియా ఉన్నదో, లేదో, వివరాలు వచ్చాయో, లేదో మేము చెబుతున్నాము. అక్కడి నుంచి రిపోర్టులు వచ్చేవరకు మేము కూడా ఆ వివరాలు పంపిస్తాము. వారు తెలుసుకోవచ్చు. ఇమీడియట్‌గా ఐఏవై క్రింద నష్టపోయిన ప్రాంతాలలో హౌసెస్ ఇవ్వండి. కరెంటు విషయంలో, ట్రాన్స్‌ఫార్మర్స్, పోల్స్ లేవు. కరెంటు లేదు. How can the farmer go for cultivation? డిస్ట్రిక్ట్ కలక్టర్ దగ్గర ట్రాన్స్‌ఫార్మర్స్ లేవు. Where from they get them? కన్సిడర్ చేయండి. మత్స్య కార్మికులు దెబ్బ తిన్నారు. గొర్రెలు, మేకలు కొన్ని వందలు చనిపోయాయి. వారంతా అటువంటి పరిస్థితులలో ఉన్నారు. అందుకొరకు దయచేసి కన్సిడర్ చేయమని మళ్లీ ఒకసారి వారిని కోరుతున్నాను. హెలికాప్టర్ ల్యాండ్ అయితేనే 100 ఇళ్లు ఇస్తున్నారు. అక్కడ రాళ్లు పడితే నష్టం అయితే ఎందుకు ఇవ్వలేకుండా ఉన్నారు? Once again we request the Minister to kindly consider our request.

SRI P. ASHOK GAJAPATHI RAJU: He has repeated what he had said. Every body knows that there is damage and every body is admitting to it. It is our duty to extend succour and we are doing it. That is all.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి:- అధ్యక్షా, We did our best . మా దగ్గరున్న సమాచారం మేరకు ప్రజాప్రతినిధులుగా మేము చెప్పవలసింది చెప్పాము. We strongly register our protest. రాష్ట్ర శాసన సభలో మినిస్టర్ గారి దృష్టికి తీసుకు వచ్చాము రైతులను ఆదుకోండి . నష్ట పోయారు. ఈ సంవత్సరమే కాదు. గత మూడు, నాలుగు సంవత్సరాల నుచి నష్టాలు ఎదుర్కుంటున్నారు. దయచేసి వారికి ఒక్కటి ఎనౌన్సు చేయమనండి. మా చేతిలో లేదు. మేము చేసేది ఇంతే. మాది మాటలు తప్ప వేరే ఏమీ ఉండదు అన్న విధంగా మినిస్టర్ గారు ఆ ప్రాంత ప్రజలకు విశ్వాసం కల్పించలేని పద్ధతిలో మాట్లాడడం బాధాకరం. ఇటువంటి రైతు వ్యతిరేక విధానం ఈ ప్రభుత్వం అడాప్ట్ చేస్తున్నారు. దానికి కాంగ్రెస్ పార్టీ తరఫున we strongly register our protest. ఇటువంటి విధానాల వల్లనే ఈ రోజు తెలంగాణా అన్నది ఇన్‌ఈక్వాలిటీస్ అన్నది వస్తున్నది. రైతులు ఆత్మహత్యలకు గురవుతున్నారు. దానికి మీరే కారకులు అని చెబుతున్నాను. I express my protest.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, మేము ఎన్ని విషయాలు చెప్పినా, కొన్ని విషయాలు మాత్రమే అర్థం అవుతున్నాయి. కొన్ని విషయాలు మాత్రమే అడాప్ట్ చేయగలుగుతున్నారు. వారు మమ్మలను క్యాచ్ చేయగలుగుతున్నారు. మొత్తం ఆలోచించమని చెబుతున్నాము. రైతుల ఇబ్బందుల వైపు చూడడం లేదు. ఇమీడియట్‌గా రిలీఫ్ కోసం ఇప్పుడు సురేష్ రెడ్డి గారు చెప్పారు. గొర్రెలు, పశువులు చచ్చిపోయాయి. చేతి వృత్తుల వారి పని పోయింది అంటే అది కూడా చూడడానికి లేకపోతే ఈ స్టేట్‌మెంట్ ఏ మాత్రం ఉపయోగపడదు. ఈ రకమైన నిస్సారమైన, నిష్ప్రయోజనమైన స్టేట్‌మెంట్స్ వల్ల రైతులకు, చేతి వృత్తుల వారికి లాభం లేదు. అందుకే సిపిఎమ్ పార్టీ తరపున ప్రొటెస్ట్ చేస్తున్నాము.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I also protest against their attitude.

CHAIRMAN: Calling attention **.....**

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, మినిస్టర్ గారు ఉదయం సరూర్‌నగర్‌లో ఉన్న ఎన్‌టిఆర్ నగర్‌లో కూల్చిన గుడిసెల విషయంలో వారు స్టేట్‌మెంట్ ఇస్తాము అన్నారు. రెండు రోజుల క్రింద అన్యాయంగా, అక్రమంగా కూల్చేశారు. వారు అక్కడ పిల్లలతో రోడ్ల మీద పడ్డారు. సామానులు పోగొట్టుకున్నారు. స్పీకర్ గారు ఉన్నప్పుడు మినిస్టర్ గారితో స్టేట్‌మెంట్ ఇప్పిస్తామన్నారు. రేపు ఇస్తారా, ఎల్లుండి ఇస్తారా?

ఉ. 11.30

శ్రీ పి. అశోకగజపతి రాజు: అధ్యక్షా, స్పీకర్ గారికి ఎడ్జర్న్‌మెంట్ నోటీస్ వచ్చింది. What happened? They have raised some issue. I said, I will get it verified.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: స్టేట్‌మెంట్ యిప్పిస్తామని స్పీకర్ గారు చెప్పారు.

CHAIRMAN: If he does not want to give it, how can I force him?

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: ఉదయం స్పీకర్‌గారు డైరెక్షన్ యిచ్చారు. హౌస్‌లో ప్రామిస్ చేశారు.

CHAIRMAN: Minister said. He will examine and give it.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: ఎడ్జర్న్‌మెంట్ మోషన్ టైమ్‌లో డిస్కషన్ వచ్చినప్పుడు స్టేట్‌మెంట్ యిప్పిస్తామని చెప్పారు.

చైర్మన్: ఇప్పుడే కాదు, యిస్తారు. రేపు సెలవు కదా.

## ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల అంశములు

## (1) సాగునీటి ప్రాజెక్టు స్థలాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి పరచుటను గురించి

శ్రీ టి. శ్రీనివాస్ యాదవ్: అధ్యక్షా, సాగునీటి ప్రాజెక్టు స్థలాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధిపరచే విషయమై ఈ క్రింది సౌకర్యాలను కల్పించడం ద్వారా ప్రాజెక్టు స్థలాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తోంది. 1. నాగార్జున సాగర్, ఇక్కడ మూడు గెస్ట్ హౌస్‌లలో 250 పడకలతో వసతి కల్పించడం, మూడు రెస్టారెంట్‌లు, నాలుగు లాంచీలను నడపడం, రివర్ క్రూయిషర్, ఒక క్రొత్త లాంచీని నడపడానికి సిద్ధంగా వుంది. 2. శ్రీశైలం, శ్రీశైలం వద్ద ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ దేవస్థానం నుండి 50 గదులు వున్న గెస్ట్‌హౌస్‌ను అద్దెకు తీసుకొని దానిని నిర్వహిస్తున్నది. 30 గదులు వున్న గెస్ట్‌హౌస్, ఒక

రెస్టారెంట్ నిర్మాణంలో వున్నాయి. అవి 2002 ఏప్రిల్ నాటికి సిద్ధంగా వుంటాయి. '' రివర్ క్రూయిజర్'' కోసం 2002 జూలై నాటికి డ్యాం ఎగువ ప్రవాహం వైపున క్రొత్తగా రెండు లాంచేలను నడపడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. 3. పిచ్చుకలంక, రాజమండ్రి, ఈ క్రింది అంశాలతో రు. 10 కోట్ల అంచనా వ్యయంతో ప్రయివేటు రంగం క్రింద దీనిని అభివృద్ధి చేయడం జరుగుతున్నది. 30 గదుల రెస్టారెంట్, వాటర్ పార్క్, రహదారి పక్కన సౌకర్యాలు, వాటర్ స్పోర్ట్స్, ఫుడ్ కోర్ట్స్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ బోటింగ్ కార్యకలాపాలను కూడా అభివృద్ధి చేస్తున్నది. 4. భవాని దీవులు, విజయవాడ, రి 12 కోట్ల అంచనా వ్యయంతో ప్రయివేట్ రంగంలో దీనిని ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ అభివృద్ధి పరుస్తున్నది. ఈ ప్రాజెక్టులో రెండు అంశాలు వున్నాయి. 1. 40 గదుల రిసార్ట్, కాన్ఫరెన్స్ హాల్, ఫిట్‌నెస్ సెంటర్ మొదలైనవి. 2. ఎంటర్‌టెయిన్‌మెంట్ సెంటర్, వాటర్ స్పోర్ట్స్ మొదలైనవి. 5. మాసేరు డ్యాం, కరీంనగర్, రు. 65 లక్షల అంచనా వ్యయంతో కేనోయింగ్, కాయకింగ్ అకాడమీలను ఏర్పాటు చేయడానికి ఒక ప్రతిపాదనను ఆమోదించడమైనది. దీనిని రాబోవు 6 నెలల్లో అమలు చేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. జైపాల్ యాదవ్: అధ్యక్షా, రాష్ట్ర పర్యాటక శాఖ టూరిస్ట్ స్పాట్స్‌ను డెవలప్ చేయడానికి సాగునీటి ప్రాజెక్టులు వున్న ప్రదేశాలలో కొన్ని కేంద్రాలను ఎంపిక చేసిన విషయం మంత్రిగారు తెలియజేశారు. ముఖ్యంగా నాగార్జున సాగర్, శ్రీశైలం, పిచ్చుకలంక-రాజమండ్రి, భవానీ దీవులు- విజయవాడ, మానేర్‌డ్యాం- కరీంనగర్, ఈ ప్రదేశాలలో కృష్ణా, గోదావరి నదులపైన ఎన్నో ప్రాజెక్టులను ఏర్పాటు చేసి పర్యాటకులను ఎక్కువ సంఖ్యలో ఆకర్షించడానికి, వారికి అన్ని సౌకర్యాలను సమకూర్చి, మన రాష్ట్రానికి ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా చేపట్టిన కార్యక్రమాలను అభినందిస్తున్నాను. అదే విధంగా వెనుకబడిన ప్రాంతాలయిన కొన్ని జిల్లాలలో కూడా ఈయొక్క కృష్ణా, గోదావరి,, తుంంగభద్ర నదులు ప్రవహిస్తున్నాయి. ఆల్‌రెడీ వున్న ప్రాజెక్టులకు సంబంధించి గాని, పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులకు సంబంధించి గాని, అవి టూరిస్ట్ కేంద్రాలుగా తీర్చిదిద్దడానికి చాలా అనువుగా వుంటాయి. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలో భీమా ప్రాజెక్టు వుంది. మక్తల్ కర్నాటక ఆంధ్ర బార్డర్. అక్కడ టూరిస్ట్ కేంద్రాన్ని డెవలప్ చేయడానికి ఆలోచించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వా న్ని కోరుతున్నాను. అదే విధంగా జూరాల – ఇందిరాప్రియదర్శిని ప్రాజెక్టు వుంది. ఆ ప్రాజెక్టును కూడా పూర్తి చేసుకున్నాము. దానితోబాటు కుడి ఎడమ కాల్వలను కూడా పూర్తి చేసుకున్నాము. గతంలో ఆ ప్రాజెక్టును ముఖ్యమంత్రిగారు ప్రజలకు అంకితం చేసినప్పుడు టూరిస్ట్ స్పాట్‌గా డెవలప్ చేస్తామని హామీ యిచ్చారు. అంతేకాకుండా పెబ్బేరు దగ్గర కూడా స్థలం వుంది. అక్కడ కూడా టూరిస్ట్ కేంద్రం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో అతి పురాతనమైన , రాష్ట్రంలోనే మొట్టమొదటిదైన పిల్లలమర్రి ప్రాంతం వుంది. ఇప్పటికే అది టూరిస్ట్ కేంద్రంగా అభివృద్ధిలో వుంది. దాన్ని యింకా అభివృద్ధి చేస్తే బాగుంటుంది. మంత్రిగారు ప్రకటన చేసినట్లు పత్రికల్లో చూడడం జరిగింది. ప్రభుత్వ భూములు వున్నచోట్ల, ఎవరయినా ముందుకు వస్తే, ముందుగా 5 శాతం డబ్బు డిపాజిట్ చేస్తే , పర్యాటక కేంద్రం ద్వారా స్థలాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతి యిస్తుందని మంత్రిగారు ప్రకటన చేశారు. ప్రాజెక్టులు లేని చోట్ల కూడా పర్యాటక కేంద్రాలుగా అనువుగా వున్న చోట అభివృద్ధి చేయడం కోసం పట్టణాలు, జిల్లా కేంద్రాలలో పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేస్తే మన రాష్ట్రం టూరిస్ట్ కేంద్రంగా అభివృద్ధి చెంది, ఎక్కువగా ఆదాయాన్ని పొందడానికి, విదేశీ టూరిస్టులను ఆకర్షించడానికి కూడా అవకాశం వుంటుంది. పరిశీలించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ శ్రీ రామంభద్రయ్య(మహబూబాబాద్): అధ్యక్షా, పర్యాటక కేంద్రాలుగా ఇదివరకే గుర్తించిన ప్రదేశాలను అభివృద్ధిపరచడంతోబాటు, అభివృద్ధికి నోచుకోని ప్రదేశాలను కూడా అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. మహబూబాబాద్ గ్రామం రెవిన్యూ డివిజన్. చాలా పెద్ద గ్రామం . 70 వేల జనాభా వుంది. ఇది నియోజకవర్గ కేంద్రం కూడా. మహబూబాబాద్ గ్రామపు నడిబొడ్డున నాలుగు చెరువులు వున్నాయి. నిజాం చెరువు గ్రామం నడిబొడ్డులో వుంది. ఇంకా బండారు చెరువు, కంబళ్ల చెరువు , జానాల చెరువు వున్నాయి. ఇందులో ముఖ్యంగా నిజాం చెరువును అభివృద్ధి చేస్తే బాగుంటుంది. చెరువుగట్టును వెడల్పు చేసి, లైటింగ్ ఏర్పాటు చేసి, వెనుక భాగాన్ని నెక్లెస్ రోడ్డులాగా చేసే అవకాశం వుంది. రోడ్డు

పెడల్పు చేసే, రోడ్డు వైపు లైటింగ్ ఏర్పాటు చేసి, మధ్యలో బోటింగ్ ఏర్పాటు చేస్తే చక్కటి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది. మహబూబాబాద్ లోని నిజాం చెరువును అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని తమ ద్వారా సంబంధిత మంత్రిగారిని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్: అధ్యక్షా, ఇప్పటికే పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. మిత్రులు జైపాల్ యాదవ్ గారు కృష్ణా, గోదావరి తుంగభద్ర ప్రవహించేటటువంటి వెనుకబడిన ప్రాంతాలను గురించి చెప్పారు. మక్తల్, జూరాల ప్రాజెక్టు, పెబ్బేరులలో యిప్పటికే కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అదే విధంగా పిల్లలమర్రి ప్రాంతంలో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ప్రైవెటైజేషన్ చేసినప్పుడు కొన్ని పత్రికా ప్రకటనలను దృష్టిలో వుంచుకొని చెప్పిన విషయం వాస్తవం . మనం తప్పకుండా ప్రైవేట్ యిన్వెస్టర్స్ వచ్చినప్పుడు, ముఖ్యమైనటువంటి ~~ఈ~~యొక్క ప్రాంతాలను అభివృద్ధిపర్చడానికి మేము ప్రయత్నం చేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో పర్యాటక శాఖను ప్రపంచపటంలోకి తీసుకువెళ్లాలనే తలంపుతో గత రెండు మూడు సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది. భవిష్యత్తులో ముఖ్యమైన ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడమే కాకుండా మిత్రులు శ్రీరామభద్రయ్యగారు చెప్పినట్లు పరిశీలన చేయడమే కాకుండా, నిజాం చెరువును భవిష్యత్ కాలంలో తప్పకుండా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: అధ్యక్షా, టూరిజం యాక్టివిటీ గురించి మంత్రిగారు వివరంగా చెప్పారు. Tourism is really a good area to get focussed at this point. వారు కొన్ని యిరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో చెప్పారు . చాలా పొటెన్షియల్ వున్న ప్రాంతాలు ఈ లిస్టులో రాలేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఏరియా, పోచంపాడులను పర్యాటక కేంద్రాలుగా డిక్లేర్ చేస్తే బాగుంటుంది. అక్కడ చాలా పొటెన్షియల్ వుంది. క్యాంప్ ఏరియాలో భవనాలు ,రూమ్స్, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ చాలా వుంది. పోచంపాడు నుండి బాసర పుణ్యక్షేత్రానికి వెళ్లడానికి బోటింగ్ ఫెసిలిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అది జాతీయ రహదారిపై వుంది.

ఉ . 11.40

పోచంపాడుకు హైదరాబాదు మొదలైన ప్రాంతాల నుండి వెళ్లడానికి కూడా బాగుంటుంది. దీన్ని కన్సిడర్ చేయండి. నిజాంసాగర్ గతంలో తెలంగాణాలో టూరిస్ట్ సెంటర్‌గా వుండేది. మిగతా ప్రాంతాల నుండి కూడా నిజాంసాగర్‌కు వెళ్లే వారు. ఆ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురి అయింది. అక్కడికి ఎవరూ పోలేని పరిస్థితిలో వున్నారు. కాబట్టి నిజాంసాగర్‌ను రివైవ్ చేస్తే బాగుంటుంది. అల్లిసాగర్‌ను ఆంధ్రదేశపు స్విర్జర్లాండ్ అనేవారు. అల్లిసాగర్ అంత మంచి ప్రాంతం . ఆ ప్రాంతాన్ని రివైవ్ చేస్తే బాగుంటుంది. హైదరాబాదు నుండి రెండున్నర గంటలు ప్రయాణం చేస్తే అల్లిసాగర్ వెళ్లవచ్చు. ఆ ప్రాంతంలో టూరిస్ట్ ఫెసిలిటీస్ క్రియేట్ చేస్తే బాగుంటుందని తమ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, విజయనగరం జిల్లాలో తాటిపూడి రిజర్వాయర్ వుంది. కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేసి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేశారు. అక్కడ సియంఇవై క్రింద రెండు లాంచీలు యివ్వడం జరిగింది. ఒక బెర్త్ కూడా కట్టడం జరిగింది ప్రయాణీకులు ఎక్కడానికి, దిగడానికి అనువుగా. అక్కడ ఒక క్యాంటీన్ కూడా కట్టారు. శ్రీకాకుళం జిల్లాలో వున్న గార మండలంలోని శాలిహోండం, కళింగపట్నంలోని బీచ్ , టెక్కలికి దగ్గరగా వున్న పెలిసీలాపురం ప్రాంతాలకు విదేశాల నుండి పక్షులు వలస వస్తూ వుంటాయి. నేను యింతకుముందే టూరిజం డిపార్ట్‌మెంట్ వారికి మనవి చేయడం జరిగింది. శాలిహోండం శాతవాహనుల కాలం నుండి వుంది. పురావస్తు శాఖవారు తాము డెవలప్ చేస్తామని అక్కడ మెజర్‌మెంట్స్, కొండల ఫోటోలు తీసుకొని వెళ్లారు. కానీ అభివృద్ధి మొదలు కాలేదు. నాగావళి నది, సముద్రం రెండూ కలిసే చోట కళింగపట్నం బీచ్

వుంది. అక్కడ వైజాగ్‌కన్నా పెద్ద బీచ్ వుంది. టూరిజం శాఖ వారు అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎప్పటివరకువ అభివృద్ధి పనులు ప్రారంభిస్తారు? భవాని దీవులు– విజయవాడకు సంబంధించి రోప్ వే ఏర్పాటు చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందా? శ్రీశైలానికి ఉత్తరంలో వున్న ఉమామహేశ్వరం దేవాలయం చాలా ప్రసిద్ధి చెందింది. గతంలో దీనికి సంబంధించి కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. బాలానగర్ దగ్గర దుందుభి నది వుంది. మహబూబ్‌నగర్ దగ్గర సిరసనగండ్ల దేవాలయం, మైసిగండి దేవాలయం మొదలైన ప్రసిద్ధి చెందిన దేవాలయాలు వున్నాయి. అక్కడ టూరిజం అభివృద్ధికి మంచి అవకాశం వుంది. శ్రీశైలం హైదరాబాదుకు 50, 60 కిలోమీటర్ల దూరంలో నేషనల్ హైవే మీద వుంది. శ్రీశైలం వెళ్లే యాత్రికులు పై యాత్రాస్థలాలను దర్శించుకుంటారు. ఆ విధంగా అభివృద్ధి చెందే అవకాశం వుంది . పరిశీలించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్: అధ్యక్షా, గౌరవసభ్యులు సురేష్‌రెడ్డిగారు చెప్పిన విధంగా గతంలోనే కొన్ని కార్పొరేషన్స్ ప్రపోజ్ చేయడం జరిగింది. వాటర్ స్పోర్ట్స్ మరియు స్నేక్ బార్ పిక్నిక్ స్పాట్ క్రింద యిరిగేషన్ ప్రాజెక్టులు వున్న ప్రాంతాలలో డెవలప్ చేయడానికి ప్రపోజల్స్ వున్నాయి. శ్రీరాంసాగర్‌లో ఆల్‌రెడీ వుంది. పోచారం, కిన్నెరసాని డ్యాం, మానేరు డ్యాం రిజర్వాయర్, తాళ్లపూడి, కలిగిరి, కండలేరు, మల్లవరం రిజర్వాయర్, మల్లూస్ ట్యాంక్, రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్ ట్యాంక్, ఇబ్రహీంపట్నం లేక్, ఇవి కాకుండా పైరా లేక్, లక్నారం లేక్, నిజామాబాద్ దగ్గర వున్న అల్లిసాగర్ మొదలైనవాటిని జిల్లా కలెక్టర్స్ అభివృద్ధి చేస్తున్నారు. ఇంతే కాకుండా గద్దె బాబూరావుగారు తాటిపూడి గురించి శ్రీకాకుళం జిల్లాలోని కొన్ని ప్రాంతాలను గురించి చెప్పారు. భవిష్యత్తులో తప్పకుండా వీటన్నింటిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. గద్దె బాబూరావు గారు పేర్కొన్న భవాని ఐలెండ్‌కు రోప్‌వే గురించి ఆలోచించవలసి వుంది. ఇక్కడ రోప్‌వే పెట్టాలనే అభిప్రాయం మా డిపార్ట్‌మెంట్‌కు వుంది. తిరుమలలో రోప్‌వేను రీసెంట్‌గా శాంక్షన్ చేయడం జరిగింది. అదే విధంగా వైజాగ్‌లో తీసుకోవాలనే ఆలోచన కూడా వుంది. ఈవిధంగా రాష్ట్రంలో పర్యటక శాఖను అభివృద్ధి చేసి ముందుకుతీసుకు పోవడం కోసం కార్యక్రమాలను ప్రారంభిస్తున్నాము . అందరూ ఒకేసారి కార్యక్రమాలను చేపట్టమంటే చేపట్టడం జరగదు. భవిష్యత్తులో తప్పకుండా మీ అభిప్రాయాలను గమనంలోకి తీసుకొని దానికి అనుగుణంగా ముఖ్యమైన ప్రదేశాలలో డెవలప్ చేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

మ.11.50

## (2) కళాకారులకు (వృద్ధులు) ఫించను చెల్లింపులో జాప్యం, సాంస్కృతిక శాఖ కార్యకలాపాల గురించి

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:– అధ్యక్షా,

రాష్ట్ర ప్రభుత్వం పేదరికంలో ఉన్న వృద్ధ కళాకారులకు ఆర్థిక సహాయమందించడానికి 1999లో ఒక పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 3000 మంది వృద్ధ కళాకారులకు నెలకు రూ. 500/– ల చొప్పున ఆర్థిక సహాయం అందించడమవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం 2001, ఏప్రిల్ నుండి జూలై వరకు నాలుగు నెలలకు, నెలకు రూ. 500/–ల చొప్పున 2546 మంది వ్యక్తుల కోసం రూ. 50,92,000/–లను మంజూరు చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిధులు విడుదల చేయడానికి అవసరమైన చర్య తీసుకోవడమవుతున్నది.

**<u>సాంస్కృతిక శాఖ కార్యకలాపాలు :-</u>**

సాంస్కృతిక శాఖ ఘనమైన తెలుగు ప్రజల సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించి, ప్రచారం చేయడానికి పనిచేస్తున్నది. ఈ శాఖ ప్రధాన కార్యకలాపాలు క్రింది విధంగాఉన్నాయి.

1. ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలల/ పాఠశాలల పరిపాలన.

2. పేదరికంలో ఉన్న సాహిత్యవేత్తలకు, కళాకారులకు ఆర్థిక సహాయం .

3. సాంస్కృతిక సంస్థల ద్వారా తెలుగు సంస్కృతిని అభివృద్ధి పరచడం .

4. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా రాష్ట్రం వెలుపల తెలుగు సంస్కృతిని ప్రచారం చేయడం .

సాంస్కృతిక శాఖ 12 సంగీత, నృత్య కళాశాలలను/ పాఠశాలలను నిర్వహిస్తున్నది. ప్రతి సంవత్సరం సుమారు 3000 మంది విద్యార్థులు లలిత కళల ప్రయోజనాలను పొందుతున్నారు.

సాంస్కృతిక శాఖ పర్యవేక్షణ క్రింద రవీంద్రభారతి , లలితకళాతోరణం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి, ఆంధ్రప్రదేశ్ థియేటర్ ఇనిస్టిట్యూట్, సంగ్రహాలయం రాష్ట్రంలో సంస్కృతి అభివృద్ధి కోసం పనిచేస్తున్నాయి. పేద కళాకారులకు, సాహిత్యవేత్తలకు ఆర్థిక సహాయం అందించడంతోపాటు కేంద్ర ప్రభుత్వ పథకం క్రింద సంస్కృత పండితులకు కూడా ఆర్థిక సహాయాన్ని సమకూర్చడమయింది. సాంస్కృతిక శాఖ కేంద్ర ప్రభుత్వ/రాష్ట్రప్రభుత్వ పథకం క్రింద ప్రముఖ కళాకారుల కోసం 3 : 1 నిష్పత్తి చొప్పున (కేంద్ర వాటా రూ. 1500/-లు, రాష్ట్ర వాటా రూ. 500/-లు) ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నది. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వ పథకం క్రింద సుమారు 46 మంది ప్రముఖ కళాకారులకు ఒక్కొక్కటికి నెలకు రూ. 1000/-ల చొప్పున గౌరవ వేతనాలు విడుదల చేయడమవుతున్నది.

రాష్ట్రానికి చెందిన ప్రముఖ వ్యక్తుల విగ్రహాలను రూపొందించే పనిని సాంస్కృతిక శాఖ నిర్వహిస్తున్నది. ఆ ప్రకారంగా 2001-02 లో కీ.శే. శ్రీ ఎ.మాధవరెడ్డిగారు, అదే విధంగా డా. నీలం సంజీవరెడ్డి, జలగం వెంగళరావుగారల విగ్రహాలను నెలకొల్పడం కోసం రూపొందించింది.

సాంస్కృతిక శాఖ స్వచ్ఛంద సాంస్కృతిక సంస్థల దరఖాస్తులను ఆర్థిక సహాయం కోసం కేంద్ర ప్రభుత్వం, సంగీత నాటక అకాడమి, ఇందిరా గాంధీ మెమోరియల్ ట్రస్టుకు పంపడం జరిగింది.

సాంస్కృతిక శాఖ తంజావూరులోని సౌత్ జోన్ కల్చరల్ సెంటర్, నాగపూర్‌లోని సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ సహకారంతో అనేక సాంస్కృతిక కార్యకలాపాలను కూడా నిర్వహిస్తున్నది.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్ (మహరాజ్‌గంజ్):- అధ్యక్షా, చాల సంతోషం . మన రాష్ట్రంలోని వృద్ధ కళాకారులకు ఆర్థిక సహాయం అందించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం 1999వ సం .లో నెలకు రూ.500/- ల చొప్పున పెనన్ ఇవ్వాలనుకొన్నారు. కాని ఇక్కడ మినిస్టర్‌గారి రిప్లయ్‌లో చూస్తే, 2001వ సం .లో ఏప్రెల్ నుండి జూలై వరకు నాలుగు నెలలకు గాను నెలకు రూ.

500/-ల చొప్పున మాత్రమే చెల్లించారు. అది కూడ మూడు వేల మందికి గాను కేవలం 2546 మందికి మాత్రమే ఇచ్చారు. ఇప్పటికి ఎనిమిది నెలలు అయిపోయింది వారికి ఇంతవరకు పెన్షన్ ఇవ్వడం లేదు. మీరు ఏమంటున్నారు-- వచ్చే ఫైనాన్షియల్ ఇయర్ నుండి ఇస్తామంటున్నారు. అప్పటి వరకు ఈవృద్ధ కళాకారులు ఎట్లా బ్రతకాలి? ఒకసారి ఆలోచన చేయండి. ప్రభుత్వం నుండి అందే పెన్షన్ కూడ సక్రమంగా మంజూరు కావడం లేదు. రెండవ ప్రక్క preservation and propagation of rich cultural heritage of telugu people అంటున్నారు. మరో ప్రక్క మంత్రిగారే చెపుతున్నారు promotion of telugu culture through cultural organisation అలా రకరకాల మాటాలంటున్నారు.

హైదరాబాద్‌లో లలితా కళాతోరణం ఉంది. దాని అద్దె రూ. 1000/లు గా ఉంటే, దానిని ఎటువంటి జి.ఓ. లేకుండానే ఒకేసారి పది వేల రూ.లకు పెంచారు. అంతేకాకుండా, అక్కడ ఉన్న డైరక్టర్ ఒకరి దగ్గర నుండి వేయి రూ.లు, మరొకరి దగ్గర నుండి రెండు వేలు, ఇంకొకరి దగ్గర నుండి మూడు వేల రూ.లు, ఇలా రకరకాలుగా రెంట్ కలెక్టు చేస్తున్నారు. ఇట్లా అయితే మన రాష్ట్రంలో కల్చర్ ఎట్లా డెవలప్ అవుతుంది? ఒకసారి ఆలోచన చేయండి. రెండవ ప్రక్క చూస్తే మీ దగ్గర పైసలు లేవు. మినిస్టర్‌గారు క్లియర్‌గా చెప్పాలి వృద్ధ కళాకారులకు పెన్షన్ ఇవ్వడానికి మీ దగ్గర పైసలు ఉన్నాయా లేవా?

అదే విధంగా రవీంద్ర భారతి విషయానికి వస్తే, అక్కడి డైరక్టర్ ఛాంబర్స్‌ను మోడ్రనైజేషన్ చేసేందుకు గాను మూడు లక్షల రూ.లు ఖర్చు చేశారు. దానికి ఏమి అవసరం వచ్చింది? ఒకవైపు వృద్ధ కళాకారులు పెన్‌షన్స్ అందక చనిపోతూ ఉంటే, మరో వైపు అనవసరంగా డబ్బులు ఖర్చు పెడుతున్నారు. అలాగే రవీంద్ర భారతిలో ఉన్న కాన్ఫరెన్స్ హాల్‌కు 8 నుండి 12 లక్షల రూ.ల వరకు ఖర్చు చేశారు. ఈ పైసలు అంతా ఎక్కడ నుండి వస్తున్నది? దానికి అథారిటీ ఉందా? ఒకసారి ఆలోచన చేయాలి. అంతేకాకుండా ఆ కాన్ఫరెన్స్ హాల్ మోడ్రనైజేషన్‌ను ఆర్ అండ్ బి వాళ్లు చేయాలి, రవీంద్ర భారతి వాళ్లు ఎట్లా చేస్తారు? భవిష్యత్‌లో కూడ further honorarium to the eminent artists covering 46 artists to a tune of Rs. 1,000/- per month to each individual artist under the State Government Scheme is being released. అంటున్నారు. ఉన్న వాళ్లకే సక్రమంగా రూ. 500 లు కూడ ఇవ్వడం లేదు. ఈ వాగ్దానాలు ఎందుకు? మన ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు, తెలుగు జాతికి గౌరవం తెచ్చిన వారు బళ్లారి రాఘవ గారు. అదే విధంగా సాంస్కృతిక రంగాలతోపాటు, సినిమా రంగంలోకూడ చాల మంది పెద్ద వాళ్లు ఎంతో మంది ఉన్నారు. దేశమంటే మట్టికాదోయ్,దేశమంటే మనుష్యులంటాం . ఈ రోజున కళాకారులు మట్టిలో కలిసిపోతుంటే, వారి గురించి పట్టించుకోకుండా డెకరేషన్స్‌కు, మోడ్రనైజేషన్స్ కొరకు ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసం? ఇది చాల తప్పు. వెంటనే వృద్ధ కళాకారులకు పెన్షన్స్ రిలీజ్ చేయాలని కోరుకొంటున్నాను.

డా.కె. లక్ష్మణ్ :- అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో చెప్పినట్లుగా వృద్ధ కళాకారులకు ప్రతి నెలా కాకుండా, మూడు, నాలుగు నెలలకు ఒకసారి నెలకు రూ. 500 లు చొప్పున చెల్లిస్తున్నారు. అది కూడ మూడు వేల మంది వృద్ధ కళాకారులకు ఇవ్వాలని నిర్ణయించినా, కేవలం 2500 మంది వరకే ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. వాస్తవానికి రాబోయే బడ్జెట్‌లో కూడ వారికి పెన్షన్స్ ఇచ్చేందుకుగాను బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లుగా కనపడటం లేదు. ఒకసారి నంది నాటక అవార్డుల సందర్భంగా ముఖ్యమంత్రిగారే రవీంద్రభారతిలో స్వయంగా ప్రకటించారు-- రాష్ట్ర సాంస్కృతిని కాపాడటానికి, తెలుగు భాషను పరిరక్షించడానికి సకల చర్యలు తీసుకొంటామని. సాహిత్యవేత్తలను గుర్తించి,గౌరవించేందుకు నాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు , సంగీత, నృత్య రంగాల కళాకారులకు కూడ నంది అవార్డులు ప్రకటిస్తామని చెప్పారు. వాటి విషయంలో ప్రభుత్వం ఇంతవరకు ఆలోచన చేసినట్లుగా కనపడటం లేదు. ఈనాడు వృద్ధ కళాకారులు ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వాళ్లకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయం కూడ పరిశీలించాలి. గతంలో ముఖ్యమంత్రిగారు పది వేల మందికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని , అందుకు తగు చర్యలు తీసుకొంటామని ప్రకటించారు. ఆ దిశగా ప్రభుత్వం ఏమైన ఆలోచన చేసిందా? నేను ముఖ్యంగా మంత్రిగారు జవాబు సూటిగా చెప్పవలసిందిగా కోరుతున్నాను. మన అందరికీ సుపరిచితులైన సినీ

నటుడు టి.ఎల్.కాంతారావుగారికి ఒకసారి అభినందన సభ ఏర్పాటు చేసిన సందర్భంగా నేను వారితో వేదికను పంచుకోవడం జరిగింది. హైదరాబాద్‌లో వారు నెలకు అయిదు వేల రూ.లు అద్దె చెల్లిస్తూ ఉంటున్నట్లు చెప్పారు. వారికి ఇంటి స్థలం కేటాయించే విషయంలో ప్రభుత్వం ఏమైన ఆలోచన చేస్తుందా? అదే విధంగా హైదరాబాద్‌లో రవీంద్రభారతి, తెలుగు లలిత కళాతోరణం, త్యాగరాయ గానసభ వంటి కళా వేదికలున్నాయి. వాటిని వాణిజ్య సంస్థలుగా ప్రభుత్వం గుర్తించి, విద్యుత్, ఆస్థి పన్నుల వసూళ్ల సందర్భంగా కమర్షియల్ రేట్లు విధించి వసూలు చేస్తున్నారు. అంత మొత్తంలో కరెంట్ ఛార్జీలు, ఆస్థి పన్ను చెల్లించలేక ఆ కళా వేదికలు సంక్షోభాన్ని ఎదుర్కొంటూ, వాటి మనుగడే ప్రశ్నార్థకమవుతున్నాయి. కాబట్టి వాటిని వాణిజ్యేతర సంస్థలుగా గుర్తించి, ఆస్థిపన్ను, విద్యుత్ ఛార్జీలు వసూలు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా సాంస్కృతిక శాఖకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏదైన రూపొందించిందా?

శ్రీ ఎం . ధర్మారావు(హన్మకొండ) :– అధ్యక్షా, రాష్ట్రంలో సాంస్కృతిక శాఖకు ఎంతవరకు బడ్జెట్ నిధులు కేటాయించాలో అంత మేరకు బడ్జెట్‌లో కేటాయిస్తున్నట్లుగా లేదన్నది వాస్తవం . ముఖ్యంగా స్టేజ్ ఆర్టిస్టులు, నాట్య కళాకారులు ఎవరయితే ఉన్నారో, వారికి ఆర్థిక సహాయం లభించక చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధంగా ఒకప్పుడు గ్రామాల్లో వీధి నాటకాలు గాని, భాగవతాలు గాని ప్రదర్శించే వారు. అయితే క్రమంగా అవి కనుమరుగుతున్న కారణంగా, వాటిని ప్రదర్శించే కళాకారులకు జీవనోపాధి దొరకక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి గ్రామాల్లో వీధి నాటకాల్ని, భాగవతాల్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకొని, ఆ వృద్ధ కళాకారుల్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏదైన పెన్షన్ స్కీమ్ ప్రవేశ పెట్టే విషయం గురించి కూడ చెప్పవలసిందిగా కోరుతున్నాను. .........

మ.12.00

SRI Y. RAMAKRISHNUDU: Mr. Chairman, Sir, there is an informal understanding among all the Floor Leaders that exactly at 12.00 noon, discussion on the Demands for Grants should be initiated. Therefore, I request you to finish the current topic within next two to three minutes and initiate discussion on the Demands for Grants.

శ్రీ ఎమ్. ధర్మారావు ః– ఈ రకంగా పెన్షన్లు ఇవ్వడం అనేది హర్షించదగినదే అయినప్పటికీ, వందలాదిమంది జన్మభూమి కార్యక్రమంలో అప్లయి చేసుకున్నవారు నిరాశతో తిరుగుముఖం పట్టేరు. వారంతా కలెక్టరు ఆఫీసుల చుట్టూ, డిఆర్ఓ ఆఫీసుల చుట్టూ, సచివాలయం చుట్టూ తిరుగుతున్నారు, ఇది చాలా బాధాకరం. నిర్దిష్టంగా ఒక జిల్లా అని కాకుండా అంతమందిని ఈ పెన్షను కింద చేరుస్తారా? దానికి బడ్జెటు కేటాయింపు పెంచే అవకాశం ఉందా?

రాష్ట్రస్థాయిలో ఇంకా అనేక సాంస్కృతిక సంస్థలు, కళా సమితులు ఈ కళలను ప్రోత్సహిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వారంతట వారే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నుంచి వారికి ఎటువంటి సహాయమూ లేదు. వారికి జిల్లాల నుంచి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకరంగా బహుమతులు ఇవ్వడానికి ముందుకు వస్తుందా?

వరంగల్ జిల్లా కాకతీయుల కాలం నుంచి కళా సంపదకు నిలయం. అటువంటి ప్రదేశంలో స్టేజి ఆర్టిస్టులు చిన్న నాటకాలు, అనేక ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వారు వాటిని చెట్ల కింద, పార్కుల్లోనూ, ఓపెన్ యార్డుల్లోనూ చేస్తున్నారు. వీరికి ఒక ఆడిటోరియం సౌకర్యం కూడా లేదు. వరంగల్‌పై ప్రధానంగా దృష్టి సారించి, వచ్చే సంవత్సరమైనా మంచి కళాకారులకు అవకాశం కల్పిస్తూ ఒక ఆడిటోరియం నిర్మాణానికి కల్చరల్ డిపార్టుమెంటునుంచి చేయాలని కోరుతున్నాను. అలాగే వృద్ధ కళాకారులను దృష్టిలో ఉంచుకుని వారికి పెన్షను అధికంగా కేటాయించాలని, వారు కలెక్టరు, డిఆర్ఓ, సచివాలయం వంటి వాటి

చుట్టూ తిరిగే పని లేకుండా వారిని ఆదుకుని, కనీసం వారు చనిపోయేనాటికైనా పింఛను సదుపాయం కల్పిస్తే వారు హర్షిస్తారని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– అధ్యక్షా, నేను పాయింట్సే అడుగుతాను. రవీంద్రభారతిలో ఇంతకు ముందు నెలలో చివం 4 రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగేవి. ఆ కార్యక్రమాలు ఆపివేశారు. తిరిగి వాటిని ప్రారంభిస్తారా? ప్రతిసంవత్సరం వినాయకచవితి, గాంధీ జయంతి జరిగేవి. ఈ సంవత్సరం వాటిని ఆపివేశారు. తిరిగి వాటిని ప్రారంభిస్తారా? దసరా సందర్భంగా ప్రతి సంవత్సరం 9 రోజులు నృత్య కార్యక్రమాలు జరిగేవి. ఈ సంవత్సరం ఆపివేశారు. ఎందుకు ఆపేశారు? తిరిగి ప్రారంభిస్తారా? లలితకళాతోరణంలో సాంస్కృతిక, సినిమా ప్రదర్శనలు ఇంతకు ముందు రోజూ చేసే వారు, ఇప్పుడు ఆపేశారు. వాటిని తిరిగి ప్రారంభిస్తారా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకశిర):– అధ్యక్షా, వృద్ధకళాకారులు రాష్ట్రంలో వేలాదిమంది పెన్షన్సు రాకుండా ఉన్నారు. దరఖాస్తులు పెట్టుకున్నవారు ఎందరో ఉన్నారు. జన్మభూమి కార్యక్రమాలలో దరఖాస్తులు ఇచ్చారు. వాటిని ప్రాసెస్ చేశారా? ఎన్ని దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి? కొత్తగా పెన్షన్సు ను మంజూరు చేస్తే ఆలోచన ఏదైనా ఉందా?

శ్రీ టి. శ్రీనివాసయాదవ్ :– అధ్యక్షా, మన రాష్ట్రం కళాకారులకు పుట్టినిల్లు అనే దృష్టితో మన రాష్ట్రంలో చాలామంది కళాకారులున్నప్పటికీ వారికి ఉన్న ఆర్థికపరమైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ప్రభుత్వం రూ.250 నుంచి సుమారు రూ.500 వరకూ పెన్షన్సును పెంచడం జరిగింది. మన 23 జిల్లాలకు సంబంధించిన డిటెయిల్సు, ఫిగర్సు నా వద్ద ఉన్నాయి. కావాలంటే ఇస్తాను. అయితే కళాకారులను ఆదుకోవడమనే ఉద్దేశమే కాకుండా రాష్ట్రంలో, మిత్రులు ధర్మారావు గారు చెప్పినట్లు, వీధి నాటకాలు ఆడేవారు, స్టేజి ఆర్టిస్టులు అనేక మంది ఈ వృత్తి మీద డిపెండ్ అయినవారు, వీరందరినీ దృష్టిలో ఉంచుకుని వీరిని ముందుకు తీసుకుపోవడం జరుగుతోంది.

ప్రేమ్‌సింగ్ గారు చెప్పినట్లు లలితకళాతోరణం వెయ్యి రూపాయలకు ఇవ్వడం జరుగుతోంది. ప్రైవేటు ఫంక్షన్సు, కమర్షియల్ ఫంక్షన్సు అయితే వారికి సుమారు పదివేల రూపాయలు ఛార్జి చేయడం జరుగుతోంది.

అలాగే రవీంద్రభారతి కాన్ఫరెన్సు హాల్ ఎందుకు కట్టారని అన్నారు. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషను వారు దానికి రూ.5 లక్షలు ఇచ్చారు. ఆ డబ్బుతో కట్టడం జరిగింది.

లక్ష్మణ్ గారడిగేరు, బడ్జెటు గురించి, నంది అవార్డుల గురించి, పేదరికంలో ఉన్న కాంతారావు గారి గురించి. భవిష్యత్తులో వీటిని పరిశీలించడమే కాకుండా ఈ కార్యక్రమాలన్నీ కళాకారులను ముందుకు తీసుకుపోవడం కొరకు, టూరిజం డిపార్టుమెంటు ద్వారా కూడా కొంత డబ్బు మొబిలైజు చేస్తున్నాము. దీని నుంచి కూడా కొద్దిగా కళాకారులకు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్లాన్ చేయడం జరుగుతోంది. తప్పకుండా ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, కళాకారులను ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తున్నాం.

రవీంద్రభారతిలో, లలితకళాతోరణంలో అదనపు సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఇంద్రసేనారెడ్డి గారడిగేరు, ఉగాది, సంక్రాంతి, సద్గురు త్యాగరాజ ఆరాధనోత్సవాలు, నిజామాబాదు ఇందూరు పండగ, విజయవాడ ఇండియా ట్రేడ్ మార్కు పండగ, రూపసి బంగ్లా వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా స్టేట్ ఫెస్టివల్సు కూడా ఈ ప్రకారం చేస్తున్నాము.

గతంలో జరిగిన వాటి గురించి చెప్పారు. తప్పకుండా పరిశీలిన చేసి ఆయా కార్యక్రమాలు చేపట్టడానికి ఎటువంటి అభ్యంతరం లేదని, తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను.

అదే విధంగా త్యాగరాయ గానసభ ప్రాపర్టీ టాక్సు గురించి, కమర్షియల్‌గా తీసుకుంటున్న సంగతి చెప్పారు. నేను వారితో మాట్లాడి వీలైనంత త్వరలో లక్ష్మణ్ గారికి తెలియజేస్తాను.

ఈరోజు కళాకారులను ముందుకు తీసుకువెళ్లాలనే మంచి తలంపుతో కార్యక్రమాలు చేపడుతున్నాం. వీలైనంత త్వరగా ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, ఒక ప్యాకేజీని ఎనౌన్సు చేయడం కూడా జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. ధర్మారావు :– అధ్యక్షా, రెండు క్లారిఫికేషన్సు. ఒకటి, వృద్ధకళాకారులకు పెన్షను ఇచ్చి, దాని సంఖ్య పెంచే ఆలోచన ఉందా?

రెండవది, స్వచ్ఛందంగా ముందుకు వచ్చే సాంస్కృతిక కార్యక్రమాల కొరకు అనేక సం స్థలున్నాయి. గవర్నమెంటు ఆడిటోరియాలను చాలా కమర్షియల్‌గా రూ.5 వేలకు, పదివేలకు ఛార్జి చేసి ఇస్తున్నారు. మొత్తం ఖర్చు పదివేలు చెల్లించి ఆ కార్యక్రమాలు నిర్వహించాలంటే చాలా కష్టతరమైనది. కాబట్టి దీనికి ఎగ్జంప్షను ఇవ్వడానికి అవకాశం ఉందా?

శ్రీ టి. శ్రీనివాసయాదవ్ :– కళాకారుల విషయంలో వెయ్యి రూపాయలకు ఇవ్వడం జరుగుతోంది. కమర్షియల్‌గా ఇచ్చే దానిలో కాంప్రమైజు ఉండదు. లలితకళాతోరణం పేద కళాకారులకు వెయ్యి రూపాయలకు, కమర్షియల్ వారికి పదివేల రూపాయలకు ఇవ్వడం జరుగుతోంది. అలాగే వృద్ధ కళాకారులకు పెన్షన్సు సంఖ్య గురించి అడిగేరు. అది డిమాండు ప్రకారం సెలక్షను పద్ధతి మీద ఉంటుంది. తప్పకుండా పరిశీలిస్తాము.

అలాగే తోలుబొమ్మలాట గురించి గద్దె బాబూరావు గారడిగేరు, దానిని కూడా పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

( <u>ప్రేం సింగ్ రాథోడ్ హిందీ హిందీ హిందీ ....)</u>

మ. 12.10

శ్రీ టి. శ్రీనివాసయాదవ్ :– అధ్యక్షా, పదే పదే చెప్పడం జరిగింది. కళాకారులను దృష్టిలో ఉంచుకునే చేస్తున్నాము. ఎవరైనా స్పాన్సర్ చేసే వాళ్లు కళాకారులకు బెనిఫిట్ చేసే వాళ్లు వస్తే పర్సనల్‌గా తీసుకురండి. కమిట్‌మెంటు ఉంటే మీరు చెప్పిన విధంగా వారికి వెయ్యి రూపాయలకు ఇవ్వడానికి అభ్యంతరం లేదు. కళాకారులను ముందుకు తీసుకుపోయే ఉద్దేశం ఉంది.

కాన్ఫరెన్సు హాలు గురించి చెప్పడం జరిగింది. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషను నుంచి వచ్చిన డబ్బుతో కట్టడం జరిగిందని చెప్పాను. వేరే అభిప్రాయం లేదని చెబుతున్నాను.

CHAIRMAN: Matters posted under Rule 304 are postponed. Now let us take up Discussion on Demands for Grants.

## 2002 – 2003వ సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

## గ్రాంట్లకొరకు అభ్యర్ధన – నాల్గవ రోజు

**అభ్యర్థన నెం . LI (51) – శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానములు, పర్యావరణం**
**అభ్యర్థన నెం .XLVIII (78) – చిన్నతరహా నీటిపారుదల**
**అభ్యర్థన నెం .XLVI (46) – పెద్దతరహా నీటిపారుదల, మురుగునీటి పారుదల, వరద నియంత్రణ**
**అభ్యర్థన నెం . XLVII (47) – మధ్యతరహా నీటిపారుదల**
**అభ్యర్థన నెం .XLI (49) – విద్యుచ్ఛక్తి అభివృద్ధి**

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– అధ్యక్షా, ఇరిగేషను శాఖామంత్రి గారు లేరు.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :– నేను నోట్ చేసుకుంటున్నాను అధ్యక్షా. మంత్రి గారు పని మీద బయటకు వెళ్లారు.

డా. జి. చిన్నారెడ్డి :– అధ్యక్షా, నీటిపారుదల రంగంపై మాట్లాడే అవకాశం వచ్చినందుకు ధన్యవాదాలు. తమద్వారా ప్రభుత్వ దృష్టికి తేదలచుకున్నది, ఈ నాడు ఇంత ప్రాముఖ్యత కలిగిన అంశంపై చర్చ జరుగుతూ వుంటే సాగునీటికి సంబంధించిన గౌరవ మంత్రి గారు సభలో లేకపోవడం బట్టి ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి వుందో తెలుస్తున్నది.

శ్రీ వై. రామకృష్ణుడు :– అధ్యక్షా, మేజర్, మైనర్ ఇరిగేషను మంత్రి గార్లు ప్రభుత్వం పని మీద వెళ్లడం జరిగింది. రాజోలిబండ గురించి కర్నూలులో ప్రాబ్లెం ఉందంటే ముఖ్యమంత్రి గారుఅక్కడకు పంపించారు. పాఠశాల విద్యా శాఖ మంత్రి గారు నోట్ చేసుకుంటున్నారు. తర్వాత సంబంధిత మంత్రి గారు జవాబిస్తారు.

డా. జి. చిన్నారెడ్డి :– వారొచ్చాక డిస్కషన్‌ని అనుమతిస్తే బాగుండేది. లేకపోతే మాది అరణ్య రోదన అవుతుంది. అధ్యక్షా, ఈ రాష్ట్రానికి నీటి పారుదల ఎంతో ముఖ్యమైనది. ఈ రాష్ట్రంలో ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా అని మూడు ప్రాంతాలున్నాయి. ఈ మూడు ప్రాంతాలలో ఎక్కడైతే నీటిసౌకర్యం రాగలిగిందో ఆ ప్రాంతం బాగా అభివృద్ధి చెందింది. అలాంటి నీటిపారుదల రంగం ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని అందరూ గుర్తించినప్పటికీ ప్రభుత్వం యొక్క ప్రయారిటీలు మాత్రం చాలా అనాలోచితంగా ఉన్నాయి. ఈనాడు వేలాది కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు నుంచి, మిగతా ఎక్స్‌టర్నల్ ఏజెన్సీల నుంచి ప్రభుత్వం తెస్తున్నప్పటికీ ఎంతో ప్రాముఖ్యత ఉండే నీటి పారుదల రంగానికి ఈ డబ్బుని ఎక్కువగా ఖర్చు చేయకపోవడం వల్ల ఈ నీటిపారుదల కింద ఉండే విస్తీర్ణం ఏ మాత్రం కూడా మార్పు లేకుండా వుంది. ఇంకా వాస్తవంగా చూస్తే, తగ్గుముఖంలో వుంది. దీనిని పెంచుకోలేకపోయాం. ఈ సంవత్సరం మేజర్ ఇరిగేషనుకు రూ.3 వేల10 కోట్ల 44 లక్షల 34 వేలు కేటాయిస్తున్నామని డిమాండ్సు రూపకంగా మాకు ఇచ్చిన పుస్తకంలో చెప్పారు. మీడియం ఇరిగేషనుకు రూ.330 కోట్ల 11 లక్షల 54 వేలు కేటాయించామని చెప్పారు. తమ ద్వారా ప్రభుత్వాన్ని అడిగేది, గతంలో ఈ మాదిరిగా కేటాయించినట్లు చెబుతున్న డబ్బులో వాస్తవంగా ఆ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి ఖర్చు చూస్తే కేటాయించిన దానికంటే తక్కువ ఉంటోంది. ఈ సంవత్సరం వాస్తవంగా రూ.3 వేల కోట్లు మేజర్ ఇరిగేషనుకు కేటాయించినప్పటికీ వాస్తవంగా ఎంత ఖర్చు చేయబోతున్నారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

తర్వాత, ఒక్కసారి మనకుగతంలో ఉండే విస్తీర్ణం చూస్తే, ఇప్పుడున్న ప్రభుత్వం దాదాపు ఆరున్నర సంవత్సరాలుగా అధికారంలో ఉంది. ఈ ఆరున్నర సంవత్సరాల కాలంలో ఇరిగేషను పైన రూ. 8 వేల కోట్లు ఖర్చు చేశారు. మరి రూ.8 వేల కోట్లు

ఖర్చు చేసినా విస్తీర్ణం పెరిగిందా అంటే ఈనాడు కెనాల్సు ద్వారా మనకు నీటి పారుదల సౌకర్యం గల విస్తీర్ణం 1990-91లో 18 లక్షల 68 వేల హెక్టార్సు ఉంటే 2000-2001 నాటికి రూ.8 వేల కోట్లు ఖర్చు చేశాక పెరగాల్సింది పోయి, 2 లక్షల హెక్టార్లు తగ్గిందని చెప్పడానికి విచారంగా ఉంది. 2000-2001 నాటికి 16 లక్షల 49 వేల హెక్టార్సు మాత్రమే ఉంది. అదే విధంగా మైనరు ఇరిగేషనులో ట్యాంక్సు కింద 1990-91లో 9 లక్షల 69 వేల హెక్టార్సు ఆనాడు నీటిపారుదల ఉండగా2000-2001 నాటికి ఇది దాదాపుగా 2 లక్షల హెక్టార్లు తగ్గింది. అది 2000-2001 నాటికి 7 లక్షల 27 వేల హెక్టార్లు మాత్రమే ఉంది. వాస్తవంగా ట్యూబ్ వెల్సు, ఓపెన్ వెల్సు ద్వారా 1990-91లో 13 లక్షల 4 వేల హెక్టార్ల విస్తీర్ణం ఉంటే, అది 2000-01 నాటికి 19 లక్షల 54 వేల హెక్టార్లకు పెరిగింది. అంటే దాదాపు 6 లక్షల హెక్టార్లు . అది రైతు స్వంతంగా తన స్వంత రిసోర్సెస్‌తో బావి, బోరు తవ్వుకుని మోటారు ఏర్పాటు చేసుకుని, పైప్‌లైను వేసుకుని, ఎకరానికి రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకూ ఖర్చు చేస్తే, ఈ 6 లక్షల హెక్టార్లు విస్తీర్ణం పెరగడం జరిగింది.

మ . 12 . 20

ఎకరానికి దాదాపు 50 వేల నుండి 1 లక్ష వరకు ఖర్చుచేయడం జరుగుతోంది . మనం టోటల్ పర్సంటేజ్ ఆఫ్ ఇరిగేషన్ చూస్తే 90 -91 లో మనకు 39 . 07 శాతం ఉండేది . ఈరోజున పెంచిన విద్యుత్ వలన కెనాల్స్ క్రింద, ట్యాంకుల క్రింద బావుల ద్వారా వ్యవసాయ విస్తీర్ణం పెరగడం వలన 2000-2001 కి దాదాపు 40 . 7 శాతానికి పెంచుకోగలిగామనే మాట రికార్డులలో చూస్తున్నాము . రైతు ఎంతో కష్టపడి బోరుబావులు చేసుకుని వ్యవసాయం చేయాలనే ప్రయత్నం చేస్తున్నప్పటికీ, అలాంటి రైతుకు ప్రభుత్వం చేసిన సహాయం ఏమీ లేదు కాబట్టి కనీసం ఆయన తీసుకునే కరంటు మోటార్లకు సంబంధించి, విద్యుత్ సబ్సిడీపైన ఇస్తే , విద్యుత్ ఉచితంగా సరఫరా చేస్తే రైతుకు అది ఉపయోగపడుతుంది . రైతు ఎంతో ఉత్సాహంగా ముందుకువచ్చి విస్తీర్ణం పెంచుకోడానికి ప్రయత్నం చేస్తారనే విషయాన్ని సవినయంగా తమద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను . అదేవిధంగా మనకు గోదావరి జలాలు, అదేవిధంగా కృష్ణాజలాలు, పెన్నానదీ జలాలు రాష్ట్రంలో ముఖ్యమైన జల వనరులని తమద్వారా మనవిచేస్తున్నాను . ఈనాడు మనకు దాదాపు గోదావరి నుండి 1480 టిఎంసి నీళ్ల ఎలాట్‌మెంటు మనకు ఉంది . కృష్ణానది నుండి 811 టిఎంసి నీళ్ల ఎలాట్‌మెంట్ మన రాష్ట్రానికి ఉంది . పెన్న నుండి దాదాపు 92 టిఎంసి నీళ్ల ఎలాట్‌మెంట్ మనకు ఉంది . ఇందులో గోదావరి నదిపై చాలా తక్కువ ప్రాజెక్టులు మనం ఏర్పాటుచేసుకున్నందువలన చాలా ఎక్కువ శాతం నీరు సముద్రంలో కలుస్తున్నది . ముఖ్యంగా తెలంగాణా లాంటి ప్రాంతంలో గోదావరికి పొడవైన తీరప్రాంతం విస్తరించి పారుతున్నా , గోదావరి జలాలు ఉపయోగించుకోడానికి ప్రభుత్వం చాలా పెద్దఎత్తున ప్రయత్నం చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాల్సిన అవసరం ఉందని తమదారా మనవిచేస్తున్నాను . కృష్ణా నది కూడా ఈనాడు ఎండి జలాలు పూర్తిగా లేకుండా అయినందున కొత్తప్రాజెక్టులు పెట్టుకోలేమనే మాట చెప్పడం జరిగింది . కృష్ణాజలాలు సరిగా వాడుకునే పరిస్థితికి రావలసిన అవసరం ఉంది . దాదాపు 292 టిఎంసి లకు సంబంధించిన కృష్ణాజలాలు తేవడానికి ప్రభుత్వం ఎంతైనా ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందని సవినయంగా మనవిచేస్తున్నాను . ఈనాడు ప్రాంతీయ అసమానతలు అని ప్రతి ఒక్కరూ మాట్లాడడం చూస్తున్నాము . ముఖ్యంగా తెలంగాణా, రాయలసీమ ప్రాంతంగాని నీటి వసతి లేకపోవడం వలన ఈ ప్రాంతాలు వెనుకబడి పోవడం జరిగింది . మాకు అభివృద్ధి కావాలి మాకు అభివృద్ధికి ఇన్‌వర్స్ ప్రపోర్షన్‌తో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం డబ్బు కేటాయించాలి, ప్రాజెక్టులు టేకప్ చేయాలని అందరూ కోరడం జరుగుతోంది . ఒక్కసారి ఈ రాష్ట్రంలో ఉండే జిల్లాలవారీ ఇరిగేషన్ పొటెన్షియల్ పర్సంటేజి చూచినపుడు ఒక విషయం మనకు తెలుస్తుంది . గుంటూరు జిల్లాలో దాదాపు 78 .11 శాతం విత్తనాలు వేయడానికి, సాగు చేయడానికి అనుకూలంగా ఉండే పొలం, నీటిపారుదల సౌకర్యం కలిగిన విస్తీర్ణం ఉంది. కృష్ణాజిల్లాలో 72 . 49 శాతం నీటి సౌకర్యం కలిగి వుంది . ఈస్ట్ గోదావరి జిల్లాలో 57 .92 శాతం పొలానికి నీటిసౌకర్యం కలిగి ఉంది . వెస్ట్ గోదావరి 46 . 37 శాతం పొలానికి నీటి సౌకర్యం ఉంది . ప్రకాశం దాదాపు **43 25** శాతం నీటి సౌకర్యం ఉంది . నెల్లూరు జిల్లాలో 29 . 78

శాతం, విజయనగరం విషయానికి వస్తే 25 . 55 శాతం, శ్రీకాకుళం జిల్లాకు 36 . 83 శాతం, విశాఖపట్టణం జిల్లాకు 19 .25 శాతం పొలానికి నీటిసౌకర్యం ఉంది .

రాయలసీమ జిల్లాల విషయం గమనించినపుడు కర్నూలు జిల్లాకు 14 . 96 శాతానికి, కడప జిల్లాకు 23 . 38 శాతానికి, అనంతపూర్ జిల్లాకు 10 . 06 శాతానికి నీటి సౌకర్యం ఉంది . మన ముఖ్యమంత్రిగారి స్వంత జిల్లా చిత్తూరు లో అతి తక్కువ శాతం కేవలం 5 . 40 శాతం పొలానికి మాత్రమే నీటిసౌకర్యం ఉంది .

ఇక ఆదిలాబాద్ జిల్లాలో వర్షపాతం చాలా ఎక్కువ, గోదావరి నది జిల్లావ్యాప్తంగా పారుతుంది . అలాంటి జిల్లాలో 8 . 09 శాతం నీటిసౌకర్యం ఉంది . కరీంనగర్ జిల్లాలో 26 శాతం, వరంగల్ జిల్లాలో 13 . 5 శాతం, ఖమ్మం జిల్లా నాగార్జునసాగర్ లెఫ్ట్‌కెనాల్ రావడం వలన 37 . 71 శాతం నీటిసౌకర్యం ఉంది . నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ ఉండడం వలన 32. 39 శాతం నీటిసౌకర్యం ఉంది . మెదక్‌లో చాలా తక్కువగా కేవలం 4 . 63 శాతం మాత్రమే నీటిసౌకర్యం ఉంది . నిజామాబాద్ జిల్లాలో 21 . 83 శాతం, రంగారెడ్డి జిల్లా మీ స్వంత జిల్లాలో 14 . 30 శాతానికి నీటి సౌకర్యం ఉంది . ఇక మహబూబ్‌నగర్ విషయానికి వస్తే కేవలం 4 . 82 శాతం పొలానికి నీటిసౌకర్యం ఉంది . చాలా దురదృష్టకరం . చాలా దారుణం . రాష్ట్రం మొత్తం మీది మెదక్ 4 . 6 శాతం, మహబూబ్ నగర్ 4 . 8 మాత్రమే నీటిసౌకర్యం ఉంది . ఆకలిచావులు గానీ, కరువుకాటకాలు గానీ ఎక్కువగా ఈ జిల్లాల్లోనే సంభవిస్తున్నాయనేది అతిశయోక్తి కాదు . ప్రభుత్వాన్ని కోరేది ఇరిగేషన్ పర్సంటేజిని దృష్టిలో పెట్టుకుని ఇరిగేషన్ పర్సంటేజి ఎక్కువగా ఉన్నచోట ఆ ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి . నీటి పారుదల రంగంలో ప్రధానంగా ఈ విషయం గుర్తించి ఏదయితే అతి తక్కువ నీటిపారుదల శాతం ఉండే జిల్లాలపై ప్రభుత్వం దృష్టి పెట్టుకుని ఎక్కువ నిధులు కేటాయించి, నీటి వనరులు వాడకానికి ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందనే విషయాని తమద్వారా సవినయంగా మనవిచేస్తున్నాను .

అదేవిధంగా తెలంగాణా జిల్లాల్లోని మహబూబ్‌నగర్ విషయానికి వస్తే ఒకనాడు భాషాప్రాతిపదికపై రాష్ట్రాల పునర్విభజన జరిగేదానికి పూర్వం మహబూబ్‌నగర్ జిల్లా, అప్పర్ కష్ణా నుండి, బీమా నుండి 5, 6 లక్షల ఎకరాలు నీరు వచ్చే అవకాశం ఉండేది . భాషా ప్రాతిపదికపై రాష్ట్రాలు ఏర్పడ్డ తరువాత కర్ణాటకలో ప్రాజెక్టులు వారి ప్రాంతంలో కట్టుకుని కెనాల్స్ రెండు రాష్ట్రాల బోర్డరు దగ్గర ఆపడం వలన ఆ సౌకర్యాన్ని మహబూబ్‌నగర్ జిల్లా కోల్పోయిందని చెప్పడానికి బాధపడుతున్నాను . మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి ఆ జిల్లా వెనుకబడిన జిల్లా అయినందున దత్తత చేసుకున్నామనీ, అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు ప్రతిసారీ చెబుతుంటారు . ఆ జిల్లా చాలాకాలం నిజాం పరిపాలనలో ఉన్నప్పుడు ఆర్ . డి . ఎస్, రాజోలిబండ డైవర్షన్ స్కీం గురించి – గౌరవ మంత్రివర్యులు సభలో లేకుండా ఆ ప్రాజెక్టు చూడడానికి వెళ్లినట్లు చెబుతున్నారు . గద్వాల, ఆలంపూర్ నియోజకవర్గలకు సంబంధించిన ప్రాంతాలలో 85 వేల ఆయకట్టు లోకలైజ్ చేశారు . దురదృష్టం ఏమిటంటే, దాదాపు 18 టిఎంసి నీళ్లు ఈ ప్రాజెక్టుకు కేటాయించారు . గణాంకాలు గత 10 సంవత్సరాలుగా గమనించితే ఎప్పుడూ 8 టిఎంసికి మించి ఈ ప్రాంతంలో నీరు పారకం కాలేదు . 87 వేల ఎకరాలు నీటిపారుదలకు సంబంధించి ఆయకట్టు లోకలైజ్ చేస్తే మ్యాగ్జిమం 35 వేల ఎకరాలు మించి ఇరిగేట్ కావడంలేదు .

మ. 12.30

ఈ సంవత్సరం కేవలం 30,000 ఎకరాలలో పంట వేసుకోవడం జరిగింది. ఆ వేసుకున్న పంటకు కూడా పైనుంచి కర్ణాటక నీరు ఒదలకపోతే, పంట ఎండిపోయే పరిస్థితి వుందని రైతులు గగ్గోలు పెడుతూ వుంటే, ఈ రోజు మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు అక్కడకు వెళ్లడం జరిగింది. దీనికి కారణమేమిటో చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. మనకు కర్ణాటక

ప్రాంతం నుండి వచ్చే ఆర్.డి.ఎస్. కెనాల్ క్రింద కేవలం 5,000 ఎకరాలకు మాత్రమే ఆయకట్టను రెగ్యులరైజ్ చేయడం జరిగింది. కర్ణాటకలో వుండే కెనాల్స్ పైన ఈనాడు విపరీతంగా ఇల్లీగల్‌గా మోటార్లు వేసుకుని అనాథరైజ్డ్‌గా ఆయకట్టను దాదాపుగా 30,000 ఎకరాలలో పెంచుకోవడం వల్ల, మహబూబ్ నగర్‌కు రావలసిన నీరు అన్యాక్రాంతమవుతోంది. 18 టి.ఎం.సి.ల నీటిని ఆర్.డి.ఎస్. కెనాల్‌కు కేటాయించగా, ఆ కెనాల్‌కు అంత కెపాసిటీ లేకపోవడం కారణంగా రెండో కెనాల్‌ను త్రవ్వుకోవలసి వుండగా, మనం రెండో కెనాల్‌ను త్రవ్వుకోలేకపోయాము.

ఆ నీటిని టెయిల్ ఎండ్‌లో వుండే భూములకు అందించలేకపోతున్నాము. ఈనాడు కర్ణాటక ప్రభుత్వాన్ని అడుగుతోంటే వారు ఒక మాట చెబుతున్నాయ. హెడ్ రెగ్యులేటర్స్ అన్నీ కర్ణాటక ప్రాంతంలో వున్నాయి. దాని మెయిన్టెనెన్స్ జాయింట్ యాజమాన్యంలో వుంది. దానికయ్యే ఖర్చు దాదాపుగా రు.13.00 కోట్లు మన ప్రభుత్వం వారికి బాకీ పడి వుంది. ఆ డబ్బును కట్టకపోయినందువల్ల, ధైర్యంగా మన వాటాగా వచ్చే నీటిని మన హక్కుగా అడగలేకపోతున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు వచ్చి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి, కర్ణాటక ప్రాంతంలో వున్న ఆయకట్టను తగ్గించవలసిన అవసరం వుంది. ఈనాడు ఆ 18 టి.ఎం.సి.ల నీటిని తీసుకోవడానికి, కెనాల్‌ను వెడల్పు చేయడమా, లేకపోతే పేరలల్ కెనాల్ త్రవ్వుకోవడమా అనేది చూడవలసిన అవసరం వుంది. జూరాల రైట్ కెనాల్ నుంచి కూడా ఒక లింక్‌కెనాల్‌ను ఆర్.డి.ఎస్. కెనాల్‌కు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. కాని ఆ పనులు నత్త నడకగా నడుస్తున్నాయి. రైతులు 30,000 ఎకరాలలో కష్టపడి పంట వేసుకున్నారు. అందులో 25,000 ఎకరాలలో మిర్చి పంట వుంది. ఏప్రిల్ 15వ తారీఖు లోపల నీరు ఇవ్వకపోతే, రైతు పెట్టిన పెట్టుబడి నష్టపోయే అవకాశం వుంది. కాంగ్రెస్ పార్టీ , మా ఫ్లోర్ లీడర్ రాజశేఖర రెడ్డిగారూ కర్ణాటక ముఖ్యమంత్రి గారితో మాట్లాడడం జరిగింది. మీ ప్రభుత్వం నుంచి కనీసం ఆ నీరు ఒదలమనే అభ్యర్థన కూడా రావడం లేదని కర్ణాటక ముఖ్యమంత్రి గారు వారు చెబుతున్నారు. ఇది చాలా శోచనీయం.

(కాంగ్రెస్ బె ంచెస్ నుంచి 'షేమ్', 'షేమ్' )

ప్రభుత్వం ఇప్పటికైనా ఈ ప్రాంతం రైతులను దృష్టిలో పెట్టుకుని 2 టి.ఎం.సి.ల నీరు ఒదిలినట్లయితే ఆ పంటలను కాపాడుకోడానికి ప్రయత్నం చేయగలుగుతాము. ప్రతి సంవత్సరం కర్ణాటక రాష్ట్రాన్న అడిగి నీరు తీసుకునే కంటే, మనకు న్యాయంగా వచ్చే వాటాను తీసుకోవడానకి ప్రయత్నం చేయాలి.

మహబూబ్ నగర్‌లో వుండే రెండవ ప్రాజక్ట్ ప్రియదర్శినీ జూరాల ప్రాజక్ట్. దీనికి 1980 లో అంజయ్య గారు ముఖ్యమంత్రిగా వుండగా శంకుస్థాపన చేయడం జరిగింది. 1980లో శంకుస్థాపన జరిగితే 1985లో పూర్తి చే యాలని నిర్ధారించడం జరిగింది. కేవలం రు.60.00 కోట్లతో బడ్జెట ఎస్టిమేట్లను వేయడం జరిగింది. అటువంటి ప్రాజక్ట్ 1985 కాదు కదా, 2002 వచ్చినా కూడా ఈనాటికీ కూడా దాని క్రింద వుండే 1.03 లక్షల ఆయకట్టను localige చేసి, 30,000 ఎకరాలకూ నీరు ఇవ్వలేని పరిస్థితులలో వున్నాము. డ్యామ్ సైట్ పూర్తయింది కాని, కావలసిన కాల్వలను పూర్తి చేసుకోలేకపోయాము. దాదాపుగా రు.60.00 కోట్ల ఎస్టిమేషన్‌తో వుండేది, ఈ రోజు ఆలస్యం అయినందు వల్ల ఎస్టిమేషన్ పెరిగి పెరిగి దాదాపుగా రు.600.00 కోట్లు అయింది. ఇప్పటికే దాదాపుగా రు.400 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఇంకా కెనాల్స్ పని పూర్తి కావాలి, డిస్ట్రిబ్యూటరీలు పూర్తి కావాలి. ఇవన్నీ పూర్తి అయితేనే ఈ ప్రాజక్ట్ క్రింద ఇంతకు ముందే నిర్ధారించినట్లుగా 1.03 లక్షల ఎకరాల ఆయకట్టకు పూర్తి స్థాయిలో నీరు ఇవ్వడానికి అవకాశం వుంటుంది.

అందుకని నేను కోరేది, ఈ జూరాల ప్రాజక్ట్‌కు రెండు డివిజన్లు వున్నాయి. ఒకటి డ్యామ్ సైట్ దగ్గర సర్కిల్ 1 గాను, పెబ్బేరు దగ్గర సర్కిల్ 2 గాను వున్నాయి. డ్యామ్ పని పూర్తయిందని పెబ్బేరులో వున్న సర్కిల్ 2 ను తీసివేసి, జూరాల సర్కిల్

మొత్తం గద్వాల దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది. పెబ్బేరు దగ్గర వున్న సర్కిల్‌ను బీమా లిఫ్ట్ ఇరిగేషన్ సర్వే డివిజన్‌గా మార్చడం జరిగింది. వాస్తవంగా, నేను ప్రభుత్వం దృష్టికి వస్తున్నాను, డ్యామ్ సైట్ పనులు పూర్తయిన తరువాత మిగిలిపోయిన పనులన్నీ కూడా పెబ్బేరుకు దగ్గర ఉన్నవి. భీమాలిఫ్ట్ ఇరిగేషన్ సర్వే పనులు జూరాల డావ్ సైట్‌కు దగ్గరగా ఉన్నవి. గద్వాల దగ్గర బీమా లిఫ్ట్ ఇరిగేషన్ సర్వే డివిజన్, పెబ్బేరు దగ్గర జూరాల సర్కిల్ వుండవలసినవి వైస్ వర్సాగా మార్చడం జరిగింది. అందువల్ల కెనాల్ పనులు కుంటు పడ్డాయి.

ఇప్పటికైనా జరిగిన తప్పుని సరి చేసుకుని కాల్వల పరిరక్షణ కోసం ఈ ఆఫీసును దగ్గరగా పెట్టుకుని వీలైనంత త్వరలో కాల్వలను పూర్తి చేసుకోగలిగితే, లక్ష ఎకరాలకు నీరు వస్తుంది. అందుచేత చాలా ఎక్కువ నిధులను కేటాయించాలి. ఆ విధంగా చేయకపోవడంవల్ల ఈనాడు మనం చాలా బాధ పడుతున్నాము, ఆకలి చావులను చూస్తున్నాము. వీలైనంత ఎక్కువగా నిధులను కేటాయించి కాల్వల పనులను పూర్తి చేసుకుంటే, 70,000 ఎకరాలకు అదనంగా నీరు తెచ్చుకోగలము. కాని దురదృష్టం ఏమిటంటే ఈ సంవత్సరం జూరాల కెనాల్స్‌కు కేటాయించిన డబ్బులు పోయిన నెలలో విడుదల చేయవలసి వుండగా వాటిని ఈ నెలలో కూడా విడుదల చేయలేదు. ఫ్రీజింగ్ పెట్టారని, ఈ మార్చి 31 లోపల కూడా కేటాయించిన డబ్బులు రావని వింటున్నాము. బడ్జెట్‌ను కేవలం కాగితాల మీదనే చూపించడం కాకుండా, వాటిని విడుదల చేసి పనులు పూర్తి చేస్తే బాగుంటుంది.

తరువాత, ఈనాడు ప్రతిపాదిత ప్రాజక్టలలో బీమా ప్రాజక్ట్, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్టలు వున్నాయి. బీమా ప్రాజక్ట్ కొత్త ప్రాజక్ట్ కాదు. ఆనాడు కర్ణాటక విడిపోవడానికి ముందు నుంచీ వున్న ప్రాజక్ట్. కర్ణాటక భాష ప్రాతిపదిక మీద ఏర్పాటైన తరువాత కర్ణాటక ప్రాంతంలో వారు ప్రాజక్ట్ కట్టుకోవడం జరిగింది. ఒక్క చుక్క నీరు కూడా ఆంధ్ర ప్రదేశ్‌కు రాలేదు. దానికి ప్రత్యామ్నాయంగా పెంచెదేవ్ పాడు దగ్గర లిఫ్ట్ 1, రామన్నపాడు దగ్గర లిఫ్ట్ 2 అని పెట్టుకోవడం జరిగింది. ఈ రెండింటిని కలుపుకుంటే 2.00 లక్షల ఎకరాలకు నీరందించే అవకాశం వుంది. ఈ రెండింటికీ ఎస్టిమేట్స్ ఇప్పుడు కనుక చూసుకుంటే, దాదాపుగా రు.1549.00 కోట్లు అంచనా వేస్తున్నారు. వాటికి సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ వచ్చింది. పర్యావరణ క్లియరెన్స్ కావాలని ప్రభుత్వం పంపించడం జరిగింది. కాని ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ చూపించకపోవడంవల్ల పర్యావరణ క్లియరెన్స్ రాకుండా పోతోంది.

అదే విధంగా మనం ఈ రోజు నల్గొండలో ఎస్.ఎల్.బి.సి.ను మోడల్‌గా చూపించుకుంటున్నాము. దానిని మాధవ రెడ్డి కెనాల్ గా చెబుతున్నాము. ఆ ప్రకారంగా ఎస్టిమేట్స్ చేయగలిగితే ఈ కాస్ట్ రు.1549 కోట్లలో సగానికి సగం తగ్గించడానికి అవకాశం వుందని ఇంజనీర్లు చెబుతున్నారు. అందుకని ఈ ఎస్.ఎల్.బి.సి. మోడల్‌లో కనుక దీనిని రివైజ్ చేయగలిగితే, మనకు కరెంట్ ఆదా అవుతుంది, ప్రభుత్వం మీద భారం తగ్గుతుంది. అలాగే రామన్నపాడు లిఫ్ట్ ఇరిగేషన్‌ను మనం బీమాలో ఫేజ్ 2 అంటున్నాము. దీనిని శంకర సముద్రం వరకు కాకుండా వెనుకబడ్డ ప్రాంతాలుగా వుండే చిట్యాల, అచ్యుతాపురం గ్రామాల వరకు పొడిగించుకోగలిగితే, అదనంగా దాదాపుగా 30 నుంచి 40,000 ఎకరాలకు నీరు పొందగలం. ఇంకొక ముఖ్యమైన ప్రాజక్ట్, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్. గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్న 1999 ఎన్నికల కంటె ముందు ఆదరాబాదరాగా ఆ ప్రాజక్ట్‌కు 50,000 ఎకరాలకు నీరందించే ప్రాజక్ట్‌గా శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ ప్రాజక్ట్ క్రింద 2.50 లక్షల ఎకరాలకు నీరు అందించే ప్రాజక్ట్‌గా, 5 నియోజక వర్గాలకు నీరందించే ప్రాజక్ట్‌గా గతంలో ప్రతిపాదించడం జరిగింది. ఈనాడు వాస్తవం ఏమిటంటే, ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్ట్ దగ్గర ఒరిజినల్ ఎస్టిమేట్‌లో 11 లిఫ్ట్‌లను ప్రపోజ్ చేయడం జరిగింది.

మ.12.40

అదే విధంగా 22 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు పెట్టాలని చెప్పడం జరిగింది. అవన్నీ ఎస్ఎల్‌బిసి మాడల్‌లో చేసుకుంటే కేవలం మూడు లిఫ్ట్‌లతో అవుతుందనే మాట ఇంజనీర్స్ చెబుతున్నారు. ఒరిజినల్‌గా ప్రతిపాదించిన ఈ రెండున్నర లక్షల ఎకరాలే కాకుండా కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మూడు లిఫ్ట్‌ల ద్వారా ఈ నీరును నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని గుడిపల్లి గట్టు వరకు మనం తీసుకువస్తే, దాదాపు అది హైఎస్ట్ కాంటూర్‌లో ఉంది. ఆ ప్రాంతంలో రిజర్వాయరు ఏర్పాటు చేయగలిగితే మూడు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి అవకాశం ఉందనే మాట చెప్పడం జరిగింది. అదే విధంగా, మూడవ ప్రాజెక్ట్ నెట్టెంపాడు. ఇది ముఖ్యంగా గద్వాల్ ప్రాంతంలో గట్టులాంటి ప్రాంతము. ఎడారికి చేరువులో ఉందనే విషయం ప్రతిసారి పేపర్లో చదువుతూ ఉన్నాము. అటువంటి ప్రాంతంలో రెండు లక్షల ఎకరాలకు నీరందించే ప్రాజెక్టు. దీనికి ఈ రోజు ఎస్ఎల్‌బిసి మాడల్‌లో చేయగలిగితే చాలావరకూ ఎస్టిమేట్ కాస్ట్ తగ్గించుకున్నవారమవుతాము. పవర్ కూడా ఎంత తక్కువ వీలయితే అంత తక్కువ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

మహబుబ్‌నగర్ గురించే ఎందుకు మాట్లాడుతున్నానంటే, ఈనాడు వెనకబడిన ప్రాంతమయిన రాయలసీమలో అనంతపురం ఏ విధంగా ఉందో, అంతకన్నా దయనీయమయిన పరిస్థితిలో ఈ జిల్లా ఉంది. ఇక్కడ ఇరిగేషన్ సోర్సెస్ ఉన్నాయి. కానీ ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ప్రభుత్వం డబ్బు ఖర్చు పెట్టలేకపోవడం వల్ల అన్ని ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ మూడు ప్రాజెక్టులు తీసుకువస్తే దాదాపు ఏడు లక్షల ఎకరాల వరకూ ఈ జిల్లాలో నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా ఈ జిల్లాను అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని చాలా మంది మనవిచేస్తున్నారు.కృష్ణా నదిలో నీరు ఎక్కడుంది, ప్రాజెక్టులు అడుగుతున్నారని చాలా మంది అంటుంటరు. ఈనాటి తెలుగుగంగ ప్రాజెక్ట్ ఆనాడు ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మద్రాసు, చెన్నైకి మంచి నీరు ఇవ్వడానికి 15 టియంసిలు డిజైన్ చేశారు. కేవలం మంచినీరుకు డిజైన్ చేశారు. 5 టియంసి ఆంధ్రప్రదేశ్, 5 టియంసి కర్ణాటక, 5 టియంసి మహారాష్ట్ర ఇవ్వడానికి ఆ విధంగా డిజైన్ చేశారు. అటువంటి ప్రాజెక్టును ఇరిగేషన్ పర్పస్‌కి కన్వర్ట్ చేసి 29 టియంసి నీరును ఈనాడు నీటిపారుదలకు కేటాయించడం జరిగింది. 29 టియంసి నీరు నీరు ఇరిగేషన్ పర్పస్‌కి ఇవ్వాలని నిర్ణయం చేసుకున్నప్పుడు, ఈనాడు ఎన్ని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు కడుతున్నారంటే, వెలిగోడు వద్ద 17 టియంసి, బ్రహ్మంగారి మఠం వద్ద 17 టియంసి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు కట్టడం జరుగుతోంది.

ఈ కృష్ణా బేసిన్‌లో ఉన్న నీరు పెన్నా బేసిన్‌లోపడవేస్తున్నారు. ఇక్కడున్న సోమశిల ప్రాజెక్టుకు 78 టియంసి నీరు అందించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అదేవిధంగా, ఖండలేరుకు 65 టియంసి నీరు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ విధంగా దాదాపు 180 టియంసి నీరు నిల్వ చేయడనికి ఈనాడు తెలుగుగంగ ప్రాజెక్ట్ మీద నిర్మాణాలు జరుగుతున్నాయని సవినయంగా మనవిచేస్తున్నాను. నీరు ఎక్కువున్న వారికి హక్కు ఉంది. మహబూబ్‌నగర్ ప్రాంతం కృష్ణా పరీవాహక ప్రాంతంలో ఉంది. మాకు కావలసిన వాటా మాకు ఇచ్చి మిగులు జలాల క్రింద ఎన్ని ప్రాజెక్టులు చేసినా ఎవరికీ అభ్యంతరం లేదు. ఈ విషయం దృష్టిలో పెట్టుకొన వలసిన అవసరం ఉంది.

గోదావరీ నదీ జలాలకు వస్తే, ఇచ్చంపల్లి ప్రాజెక్టు కావాలని ఆనాడు ఫ్రెంచ్ ఇంజనీర్లు ఈ స్థలాన్ని సందర్శించారు. ఇక్కడ అనుకూలంగా ఉంటుందని అక్కడ కొన్ని కట్టడాలు కట్టడం జరిగింది. అటువంటి ఇచ్చంపల్లి ప్రాజెక్ట్‌గతంలో ఆదరణకు నోచుకోలేదు. ఇచ్చంపల్లి, గోదావరి జలాల విషయంలో చాలా ఎక్కువగా తెలంగాణా ప్రజలందరూ మాట్లాడుతున్నారనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు ఆదరాబాదరాగా అక్కడొక శంఖుస్థాపన చేశారు. ఈ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ని రెండున్నర లక్షల ఎకరాలకు నీరు ఇవ్వవలసిన ప్రాజెక్ట్‌ని 50,000 ఎకరాలకు మాత్రమే తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నారు, అదే భీమా రెండు లక్షల ఎకరాలు ఉంటే కేవలం 15,000 ఎకరాలకు , సంగుముండల పేరుతో శంఖుస్థాపన చేశారు. ఇచ్చంపల్లి 8 లక్షల ఎకరాలకు

నీరిచ్చేప్రాజెక్ట్‌ని ఈనాడు కేవలం ఒకటిన్నర, రెండు లక్షల నీరు ఇస్తున్న మాట చెబుతున్నారు, న్యాయం కాదు. ఇచ్చంపల్లి ప్రాజెక్ట్‌ని సరిగ్గా సర్వే ఎక్స్‌పర్ట్స్‌తో రిసర్వే చేయిస్తే, ఉత్తర తెలంగాణా ప్రాంతానికి నీరు ఇవ్వడానికి అవకాశం ఉంది.

కేవలం నీటి పారుదలే కాకుండా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంది కాబట్టిఈ ప్రాజెక్ట్‌ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవలసిన అవసరం ఉంది. ఇచ్చిన ఇరిగేషన్ డిమాండ్స్‌తోఈ పెండింగ్ ప్రాజెక్ట్ అన్నీ పూర్తి కావాలంటే దాదాపు రు.46,000 కోట్లు అవసరం ఉందని చెప్పడం జరిగింది. కాబట్టి ఈ మధ్య మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారు మాట్లాడుతూ చెబుతున్నారు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులు గోదావరి నది మీద ఉండే ప్రాజెక్టులు పూర్తి చేయడానికి రు.20,000 కోట్లు ప్రపంచ బ్యాంక్ నుండి అప్పు తీసుకుంటామని పదే పదే వారు చెబుతున్నారు. ప్రపంచ బ్యాంక్‌కు మనం ఎలాగూ దాసోహం అయ్యాము. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు రు.40,000 కోట్లు ప్రపంచ బ్యాంక్ నుండి అప్పు తీసుకోవడం జరిగింది. ఏ మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మీది, కొత్తగా పెట్టిన ప్రాజెక్ట్ మీద ఖర్చు పెట్టలేకపోయాము. కొత్తగా ఏర్పడిన పవర్ ప్రాజెక్ట్ మీద ఖర్చు పెట్టలేకపోయాము. ఉన్న గ్యాప్ అరికట్టి త్రాగునీటి సౌకర్యం కల్పించడం కోసం ఈ డబ్బు వాడుకోవడం జరిగింది. ఇప్పటికి మేము కోరేదేమంటే, నీరు అప్పు తీసుకున్నది సద్వినియోగం కావాలి.

ఇరిగేషన్ పైన ఖర్చు పెట్టిన ప్రతి పైసా కూడా ప్రొడక్టివ్ ఇన్వెస్ట్‌మెంట్ అవుతుంది కాబట్టి ప్రత్యేకంగా అప్పు తీసుకుంటే కాదనడం లేదు. కానీ ఏదయితే ప్రాంతానికి బాగా అన్యాయం జరిగిందో ఆ ప్రాంతం మీద ఎక్కువ శ్రద్ధ చూపమంటున్నాను. ఏ ప్రాంతంలో చాలా తక్కువ ఇరిగేషన్ పర్సంటేజ్ ఉందో అటువంటి ప్రాంతానికి ఎక్కువ ఖర్చు పెట్టాలని కోరుతున్నాను. మేజర్ ఇరిగేషన్ మినిస్టర్ గోదావరి నదీ జలాలగురించి ప్రస్తావిస్తున్నారు. అదే విధంగా కృష్ణా జలాల విషయంలో ప్రస్తావించవలసిన అవసరం ఉంది. కృష్ణా, గోదావరి నదులమీద పెండింగ్ ప్రాజెక్టులన్నీ ఒక ప్రణాళిక పెట్టుకొని వీలయినంత త్వరలో ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రయత్నం చేయాలి. కర్ణాటక రాష్ట్రంతో చూస్తే, మన రాష్ట్రంలో వార్షిక బడ్జట్‌లో ఇరిగేషన్‌కు మూడువేల కోట్లు కేటాయిస్తున్నాము. కర్ణాటక రు.13,000 కోట్లు కేటాయిస్తుంది. క్రితం సంవత్సరాలు చూసినట్లయితే ఈ ఇరిగేషన్ పైన చాలా ఎక్కువ కేటాయింపులు కర్ణాటకలో చేసుకోవడం జరిగింది. ఆ విధంగా ఆల్‌మట్టిలాంటి పెద్ద ప్రాజెక్టులు వారుపెట్టుకుంటున్నారు. భవిష్యత్తులో నీటి పారుదలను నిర్లక్ష్యం చేస్తే మనం మన రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పలేము. వారికి అన్యాయం చేసిన వారమవుతాము.

నేను ముఖ్యమంత్రిగారికి తమ ద్వారా చెప్పేదేమంటే, ఈ నీటిపారుదల రంగం ప్రాముఖ్యతను గుర్తించి ఎక్కువ కేటాయింపులు దీనికి చేయవలసిన అవసరం ఉంది. గోదావరి నదిపై ఉండే ప్రాజెక్ట్‌లు చాలా ఉన్నాయి. దుమ్ముగూడెం, ఎల్లంపల్లి, లెండి, ప్రాణహిత,లోవర్ పెనుగంగ, పోలవరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ , ఇచ్చంపల్లి, నిజాంసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ఇటువంటి స్కీమ్స్ ఎన్నో చూపిస్తున్నారు. కేవలం కొంతవరకే పరిమితం కాకుండా ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈప్రాజెక్టులపైన ప్రత్యేకమయిన శ్రద్ధ చూపించాలని కోరుతున్నాను. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ , మాధవరెడ్డిగారి ప్రాజెక్ట్ చాలా తక్కువ సమయంలో నిర్మాణం పూర్తి అయింది. దానికి ప్రధానమయిన కారణం ఇక్కడుండే నల్గొండ శాసనసభ్యులే చెప్పాలి.

ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతంలో ఉండే శాసనసభ్యులతో నాయకులతో ఒక కమిటి వేయడం జరిగింది. ఈ కమిటి కన్వీనర్‌గా ఇమేజర్ ఇరిగేషన్ శెక్రటరి వ్యవహరించారు. కాబట్టి ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి పనులు చేయడానికి నిర్ణయాలు తీసుకుంటారు. ఈ కమిటి చాలా తరచుగా కలవడం వల్ల ప్రాజెక్ట్ త్వరగా పూర్తి అయింది. నేను కోరేదేమంటే, ఈ రాష్ట్రంలో ఉన్న ఈ మేజర్ స్కీమ్స్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్. ప్రతి ప్రాజెక్ట్‌కి ఆ లోకల్‌గా ఉండే ప్రజాప్రతినిధులతో ఒ క కమిటిని వేయమనండి. ఆ విధంగా అయితే ఈప్రాజెక్ట్‌లన్నీ త్వరగా పూర్తి కావడానికి అవకాశం ఉంటుంది. ఎస్ఎల్‌బిసిని మాడల్‌గా తీసుకోండని మనవిచేస్తున్నాను. భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, జూరాల, ఆర్‌డిఎస్ ప్రాజెక్ట్స్‌కు లోకల్‌గా ఉండే ప్రజాప్రతినిధులతో కమిటీలు వేస్తే

ఆ కమిటీలలో పూర్తి స్వేచ్ఛ ఇస్తే డబ్బు ఎక్కువ కేటాయిస్తే, ఇవన్నీ ప్రాజెక్టులు వారి పర్యవేక్షణలో త్వరగా పూర్తి కావడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను.

మ.12.50

ఈనాడు రాష్ట్రములో దాదాపు 40% పొలాలకు నీరందిస్తున్నాము. వ్యత్యాసము చాలా ఎక్కువగా ఉంది. దీనిని వీలైనంత వరకు 80% చేయడానికి ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. నీటిపారుదల సౌకర్యాలు ఉన్నంతవరకు, నీటిని వాడుకోడానికి మనం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. 2000 సంవత్సరం నాటికి బచావత్ ట్రిబ్యునల్ కాల పరిమితి పూర్తి అయింది. 2000సంవత్సరం వరకు మిగులు జలాలు వాడుకొనే అవకాశం ఉండేది. ఎగువన ఉన్న రాష్ట్రాలు, క్యాచ్‌మెంట్ ఏరియాల్లో ఉన్న కర్నాటక, మహారాష్ట్ర లు మన అథారిటీని, మనం వాడు కొనే విధానాన్ని క్వశ్చన్ చేస్తే సమాధానాలు చెపుతామనే విధంగా మరో అవార్డు నిమిత్తం కేంద్ర ప్రభుత్వంకి విన్నవించుకొని చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. క్రొత్తగా మరో ట్రిబ్యునల్ కాన్‌స్టిట్యూట్ చేయాలి. మన పొరుగున ఉన్న రాష్ట్రాలు కోర్టుకి వెళ్లడం జరిగింది. మనం కూడా రాష్ట్రం యొక్క వాదన కూడా వినిపించాలని కోరుతున్నాను.

విద్యుత్ రంగానికి వస్తే, రాష్ట్రంలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణా ప్రాంతములోని రైతాంగం దాదాపు 12 లక్షల బావులను, బోర్లను సొంతముగా త్రవ్వుకోవడం జరిగింది. కాగా, అందు కేవలం 8 లక్షల బావులకు మాత్రమే కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. నాలుగు లక్షల విద్యుత్ కనక్షన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. చాలామంది రైతుల నుండి, విద్యుత్ సదస్సుల పేరిట చాల డబ్బులు కలెక్ట్ చేశారు. విద్యుత్ కనక్షన్స్ ఇచ్చినట్లు పాస్ బుక్స్ ఇచ్చారు. నేటి వరకు ఒక పోల్ ఇవ్వలేదు. వైర్లు ఇవ్వలేదు. గతంలో ట్రాన్స్‌ఫారాలు టెక్నికల్‌గా ఎక్కడైతే అవసరం ఉందో, అక్కడ ఇచ్చేవారు. నేను 1989 నుండి 1994 వరకు ఎమ్.ఎల్.ఏ. గా ఉన్నాను. మేము ఈ ట్రాన్స్‌ఫారాల అలాట్‌మెంట్ విషయంలో ఇంటర్‌ఫియరయ్యే వారమే కాదు. కానీ నేడు ఎమ్.ఎల్.ఏ చెపితేనే ట్రాన్స్‌ఫారం పెట్టే పరిస్థితి ఉంది. జిల్లా మంత్రి అలాట్ చేస్తేనే ట్రాన్స్‌ఫారం వచ్చే పరిస్థితి ఉంది ఈ పరిస్థితులకు స్వస్తి చెప్పాలని కోరుతున్నాను. చాలా ఊళ్లలో పోల్స్ లేక, వైర్స్ లేక ఇబ్బంది పడుతున్నారు. ఉన్న పోల్స్, వైర్స్ దేవాలయాల దగ్గర, గ్రామ పంచాయితీల దగ్గర, తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల ఇళ్ల ముందు పడి ఉన్నాయి. ఈ ట్రాన్స్‌ఫారాలను నీడ్ బేస్డ్‌గా, టెక్నికల్ అడ్వైజ్ ప్రకారంగా ఇవ్వాలి. రైతులు లక్షలాది రూపాయలు ఇన్‌వెస్ట్ చేసి కష్టపడుతున్నారు. సొంతంగా పంట పండించుకోడానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఈ నాడు రాష్ట్రములో వ్యవసాయానికి గిట్టుబాటు ధర రావడం లేదు. ప్రతికూల పరిస్థితులు ఉన్నాయి. రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. రైతులకు కావాల్సిన ఇన్‌పుట్స్‌ని ప్రభుత్వం సహాయం చేయకపోతే, రైతులకు ఆత్మహత్యలు తప్ప మరో మార్గం లేదు. భారతదేశంలో నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకోగా అందు ముగ్గురు మన రాష్ట్రం వారే చనిపోవడం చాలా విచారకరం. ఇటువంటి పరిస్థితుల్లో రైతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. మహబూబ్‌నగర్ విద్యుచ్ఛక్తి విషయానికి వస్తే, జూరాల ప్రాజక్టు కట్టినప్పుడు 250 మెగా వాట్ల విద్యుచ్ఛక్తి ప్రొడ్యూస్ చేయడానికి అక్కడ మ్యాసనరీ వర్క్స్ పూర్తి చేయడం జరిగింది. బ్రిటీష్ ప్రభుత్వం ముందుకు వచ్చి ఓ.డి.ఏ. స్కీమ్ ద్వారా అప్పుగా, గ్రాంటుగా డబ్బు ఇస్తామన్నా మన ప్రభుత్వం ముందుకు రాలేదు. ప్రభుత్వానికి ఎన్నో మార్లు ఓ.డి.ఏ. సంస్థ రిమ్పైండర్లను పంపినా స్పందించకపోతే, వారు వేరే ప్రాంతాల వారికి ఆ సహాయాన్ని ఇవ్వడం జరిగింది. అవకాశం ఉండే ప్రతి చోటా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసుకోవాలి. హైడల్ ద్వారా చాలా తక్కువ ధరకి విద్యుత్‌ని ఉత్పత్తి చేయవచ్చు. మెయింటెనెన్స్ కూడా చాలా తక్కువగా ఉంటుంది. జూరాల దగ్గర 250 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. వీలైనంత వరకు తొందరగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. జూరాల దిగువన గుండాల వాటర్ ఫాల్ ఉంది. అక్కడ 200 మేగావాట్ల విద్యుత్‌ని ప్రొడ్యూస్ చేయవచ్చని ఎక్స్‌పర్ట్స్ చెప్పడం జరిగింది. ఇరిగేషన్ కెనాల్స్‌పై మినీ హైడల్ ప్రాజక్టులను తీసుకోవచ్చని చాలా మంది ఎక్స్‌పర్ట్స్ చెపుతున్నారు. చైనా లాంటి దేశంలో దాదాపు ఒకలక్షా 50వేల మేగావాట్ల వరకు మినీ హైడల్ ప్రాజక్టుల ద్వారా జరుగుతోంది. చైనా లాంటి కమ్యూనిస్ట్ దేశాలు ప్రయివేటు పార్టీలకు మినీ హైడల్ ప్రాజక్టులు ఇవ్వడం

జరిగింది. నేడు డిస్ట్రిబ్యూషన్ అంతా వారే చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. రాష్ట్రములో జీవ నదులు ఉన్నాయి. ప్రాజక్టు కెనాల్స్ ఉన్నాయి. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ విద్యుత్ ఉత్పత్తి చేయాలని కోరుతున్నాను. జి.వి.కె. స్పెక్ట్రం, బి.పి.ఎల్. వంటి పెద్ద ప్రయివేటు సంస్థలకి మనం ఇస్తున్నాము. వారి ద్వారా లబ్ధి పొందాలనే ఆశ కాకుండా రైతులను కాపాడాలి. పరిశ్రమలు రావాలంటే సర్‌ప్లస్ పవర్ ఉండాలి. ఆ విధంగా పవర్‌ని ఇంప్రూవ్ చేయాలని కోరుతున్నాను.

ఇరిగేషన్ శాఖ ప్రధానమైనదని తెలియజేస్తున్నాను. దీంట్లో కేవలం మూడు వేల కోట్లు సరిపోవని తెలియజేస్తున్నాను. రాజమండ్రి, ప్రకాశం బ్యారేజీలను కట్టి ఆయా ప్రాంతాలను సస్యశ్యామలం చేసినందుకు కోస్తా, ఆంధ్రా ప్రాంతములోని వారు ఈనాటికి 'కాటన్ దొర' పేరుని గుర్తు చేసుకొంటున్నారు. నేడు శ్రీహరి గార్ని కూడా తెలంగాణా ప్రాంతములో ఉన్న ప్రాజక్టులను పూర్తి చేస్తే 'శ్రీహరి దొర ' గా గుర్తు పెట్టుకొంటామని తెలియజేస్తున్నాను. కృష్ణ, తుంగభద్ర పైన ప్రాజక్టులను కట్టాలని కోరుతున్నాను. మీరు అప్పు తీసుకురండి. ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ, తెచ్చిన అప్పులను సద్వినియోగం చేయండి. తెలంగాణా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా.కె. హరిబాబు (విశాఖపట్నం - 1):- అధ్యక్షా, నేడు నీటిపారుదల శాఖ, విద్యుచ్ఛక్తి శాఖ, శాస్త్ర సాంకేతిక శాఖల పద్దులపై జరిగే చర్చ ముఖ్యమైనది. నీటిపారుదల సౌకర్యం కూడా చాలా ప్రాధాన్యత సంతరించుకొని ఉంది. ఎక్కువ డబ్బుతో కట్టుకొని, ప్రజలకు ఎక్కువగా లబ్ధి జరగాలని ఆకాంక్షించే శాఖ కాబట్టి, ఈ శాఖపైన ఎక్కువ సేపు మాట్లాడాల్సిన అవసరం ఉంది. దీంట్లో విద్యుచ్ఛక్తి శాఖని కూడా జోడించారు. నేటి పరిస్థితుల్లో ఇది కూడా ప్రధానమైన శాఖ. ఈ రెండింటి మధ్య మిగిలిన సైన్స్ అండ్ టెక్నాలజీ పద్దుని చర్చకు పెట్టారు. నేను కొన్ని విషయాలు సభ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాను.

మేజర్ ఇరిగేషన్‌కి రూ.3010 కోట్లు, మీడియం ఇరిగేషన్‌కి రూ.330 కోట్లు, మైనర్ ఇరిగేషన్‌కి 277 కోట్లు బడ్జెటులో ప్రతిపాదిస్తూ, వివిధ పథకాలను ఏ విధంగా చేపడతారనే విషయాలను, వివిధ శాఖల మంత్రులు సభముందు ఉంచారు. ఈ మూడు వేల కోట్ల రూపాయలు చాలవు. ఇంకా అవకాశం ఉంటే, ఎక్కువ నిధులు కేటాయిస్తే అందరం సంతోషిస్తాము. కానీ, నిధుల లభ్యతమేరకు ఈ సంవత్సరం మనం మూడు వేల కోట్ల రూపాయలను కేటాయించుకోవడం జరిగింది. మంత్రి గారు ఇచ్చిన పుస్తకం చాలా ఉపయోగకరంగా ఉంది. రాష్ట్రములో నదీ వనరులు, జలవనరులు ఎట్లా ఉన్నాయి, ఏ విధంగా ఈ వనరులను రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగించాలి, ఏమేమి పనులు చేయాలి, ఏ ఏ పథకాలు చేపట్టాలనే విషయాలు ఎటువంటి సందిగ్ధము, సందేహము లేకుండా, అన్ని ప్రాజక్టుల పేర్లతో సహా ఈ పుస్తకంలో పొందుపరిచారు. చాలా సంతోషం. రాబోయే కాలంలో ఈ ప్రాజక్టు తీసుకొంటే బాగుంటుందని సూచన చెప్పే అవకాశం ఆంధ్ర దేశంలో ఎవరికీ ఇవ్వకుండా అన్ని విషయాలు ఈ పుస్తకంలో పొందుపరిచారు.

మ. 1.00

చాలా సంతోషం . దీనికి నేను మంత్రి గారిని, పాత మంత్రులను అలాగే ఈయొక్క ప్రాజెక్టులయొక్కఆలోచన చేసిన అధికారులు అందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ పుస్తకం చూసిన తరువాత వివరాలను చూసినట్లయితే ఇందులో చాలా కాలమ్స్ ఇచ్చారు. ఒక కాలంలో లేటెస్ట్ ఎస్టిమేటెడ్ కాస్ట్ ఆఫ్ ద ప్రాజెక్ట్,అల్టిమేట్ ఇరిగేషన్ ప్రొవిజన్స్ 2001 మార్చి వరకు ఎంత ఖర్చు పెట్టాము, రాబోయే సంవత్సరంలో మనం ఎంత ఖర్చు పెట్టాలి, ఈ సంవత్సరం ఎంత ప్రొవైడ్ చేయడం జరిగింది అన్న లెక్కలు ఇచ్చారు. ఈ లెక్కలలో ఈ పుస్తకంలో ఎక్కడైనా కనపడుతుందేమో చూస్తే, పుస్తకం చివరిదాకా కూడుదామని చూశాను. మీరు చెప్పిన ప్రాజెక్టుల యొక్క ఎస్టిమేటెడ్ కాస్ట్ అంతా ఎంతో చివరగా కూడి చివరి కాలంలో వేసి వుంటే బాగుండేది.

నా అంచనాల మేరకు అది అంతా కూడి లెక్క చేస్తే రూ. ఒక లక్షా 50 వేల కోట్ల కు తగ్గదు. అందువల్ల ఆ సంఖ్యను చూసినట్లయితే భయపడతారన్న ఉద్దేశ్యంతో ఈ పుస్తకంలో ఆ అంకెలు వేయలేదనుకుంటాను. రూ. ఒక లక్షా, 50 వేల కోట్ల ఖర్చయ్యేటటువంటి ప్రాజెక్టులను మనం ఈ రాష్ట్రంలో అమలు చేయాలన్న ఆలోచన చేస్తూ వుంటే , మరి ఈ సంవత్సరానికి మనం రూ. 3 వేల కోట్లను ఖర్చు పెట్టినట్లయితే, మొత్తం మనం తలపెట్టిన ప్రాజెక్టులను మనం వేసుకున్న అంచనా ప్రకారం నిధులను కూర్చుకుని పూర్తి చేయాలంటే , ఎంతకాలం పడుతుందో ఆలోచించండి.

మనం ఏదయితే రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు ఉపయోగం చేయాలని భావిస్తున్నామో ఆ ప్రాజెక్టులను మనం పూర్తి చేయాలంటే , ప్రాజెక్టులను తీసుకుని రావాలంటే 50 X 3 వేల కోట్ల చొప్పున 50 సంవత్సరాలు అవుతుంది. ఎస్కలేషన్, ఇన్ఫ్లేషన్‌లను తీసుకుంటే కనీసం వంద సంవత్సరాలు పడుతుంది. కాబట్టి నేను ప్రభుత్వం దృష్టికి తెచ్చేది మనం మెదలకుండా కూర్చోవడం కాదు. ఈ రోజు వున్న ఈ ప్రజల ఆకాంక్షలకు కావలసిన నిధులను మనం సమకూర్చుకునే పరిస్థితి లేదు. కాబట్టి ఉన్నటువంటి నిధులను ఏ విధంగా ఖర్చు చేస్తే మనకు మంచి ఉపయోగం జరుగుతుంది అన్న ఆలోచన చేయవలసిన అవసరం వుంది .

ఇందులో చెప్పారు. దాదాపుగా ఇప్పటివరకు ఇంకా ఒక కోటి ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమిని నీటి పారుదల రంగంలోకి తీసుకురావడానికి అవకాశం ఉంది. 2005 సంవత్సరం నాటికి 15 లక్షల ఎకరాల భూమిని సాగులోకి తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ నిధులను పెచ్చించడం చాలా సంతోషకరం . కానీ ఈ నిధులను ఏ ప్రాజెక్ట్ మీద, ఏ విధంగా ఎంతవరకు ఖర్చు పెడితే మనకు లాభం జరుగుతుంది అనే ఆలోచన, విశ్లేషణ చేయవలసిన అవసరం వుంది .

ఈ రోజు ఒక పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం చేసినట్లయితే ఒక ఎకరానికి సాగునీటి సదుపాయం అందించడానికి దాదాపు అక్కడ వున్న పరిస్థితులను బట్టి రూ. 40 వేల నుండి 70 లేక 80 వేల వరకూ పెట్టుబడి పెట్టవలసిన అవసరం వుంది. అయితే మన రాష్ట్రంలో కొన్ని చోట్ల అతి తక్కువ డబ్బుతో ఎక్కువ ఎకరాలను మనం సాగులోకి తెచ్చే అవకాశాలు వున్నాయి. అలా అని అపార్థాలు కూడా రావచ్చు. ఈ రోజు మన రాష్ట్రంలో కొన్ని ప్రత్యేక మైన పరిస్థితుల ద్వారా కొన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయి, కొన్ని ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయి. కాబట్టి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం మనం దృష్టిని సారించాలి.

కాబట్టి ఈ విధంగా నిర్ణయం తీసుకోవడం సాధ్యమవుతుందా, కాదా అన్నది మనం ఆలోచించుకో వలసిన అవసరం వుంది. ఈ రోజు మనం రాజకీయ కారణాల వలన, రాజకీయ ఒత్తిడుల వలన ప్రాంతీయ ప్రజల యొక్క ఆకాంక్షలకు తల ఒగ్గి కొన్ని పనులు చేయవలసి వస్తుంది. ఆ ప్రాజెక్ట్ ఖర్చు రూ. 10 కోట్లు అయితే మనం కేటాయించే ఒక లక్షో, 10 లక్షలో ఆ ప్రాజెక్ట్ మీద ఏ విధంగానూ ఉపయోగ పడవని తెలిసినా ఈ ప్రాజెక్ట్‌కు ఈ బడ్జెటులో రూ. 10 లక్షల నిధులు మనం కేటాయించక పోతే మా ప్రాంతంలో వున్న ప్రాజెక్ట్‌ల మీద ప్రభుత్వం అశ్రద్ధ చేస్తున్నదన్న భావం ఆ ప్రాంత ప్రజలలో కలుగుతుందేమోనన్న భయంతో మనం ఈ ప్రాజెక్ట్‌లకు తలా కొంచెం ఇస్తున్నాము. తద్వారా మనం ఆశించిన ఫలితం రాష్ట్రానికి అందడం లేదని నేను నిర్మొహమాటంగా సభ దృష్టికి తెస్తున్నాను.

ఈ విషయమై అన్ని పార్టీల వారు ఆలోచించాలి. ఏ ప్రాజెక్ట్ మీద ఎంత ఖర్చు పెడితే ఏ విధంగా వినియోగంలోకి మనం దానిని తీసుకురాగలుగుతాము అన్న ఆలోచన చేయాలి. జ్యుడీషస్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫ్ ది రిసోర్సెస్ దీనిని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది.

చిన్న నీటి పారుదల శాఖా మంత్రి గారు శాసనసభకు ఒక పుస్తకం ఇచ్చారు. రూ. ఒక లక్ష పైబడిన పనుల జాబితాను జిల్లాల వారీగా వారిచ్చిన పుస్తకంలో చూసినట్లయితే, అందులో రూ. పది లక్షలు అవసరమయిన పనికి ఈ సంవత్సరం బడ్జెటులో రూ. 10 వేలు కేటాయించారు. అదీ 80 శాతం పనులకు. పది లక్షల రూపాయల విలువ గల మైనర్ ఇరిగేషన్ పనికి రూ. 10 వేలు కేటాయించారు. ఎందుకు కేటాయించినట్లు? అది దానికి సరిపోతుందా? ఎందుకు కేటాయిస్తున్నారు. పేరు రాశారు కాబట్టి ఈ పనికి రూ, 5 ,10, 15 వేలు కేటాయించారు. అయినా ఈ డబ్బు అంతా కూడా ఉత్పాదక రంగంలోకి వెళ్లడం లేదు. మనం వృధా చేస్తున్నాము. మన లక్ష్యం నెరవేరదు. ఎందుకు ఉత్పాదకత లేని పనుల మీద ఎంత వెదజల్లుతున్నామో మంత్రి గారు ఆలోచించవలసిన అవసరం ఉంది. ఒకసారి మీరు ఈ పుస్తకం చూసినట్లయితే మేజర్ ఇరిగేషన్ లో అటువంటి పరిస్థితే ఉంది. ఈ రోజు అనేక ప్రాజెక్ట్‌లకు కావలసిన నిధుల గురించి ప్రాజెక్ట్ గురించి ఆలోచిస్తున్నాము. కాబట్టి కొన్ని నిధులు కేటాయించాలి కాబట్టి కేటాయించాము. రూ. మూడు వేల కోట్లలోనూ, ఈ విధంగా చేయడం వల్ల చాలా డబ్బు వృధా అవుతున్నది. సరైనటువంటి పరిస్థితులలో మనం ఖర్చుపెట్టడం లేదు. మీరు ఎన్నుకోండి, ఏ ప్రాజెక్ట్ మీద ఖర్చు పెడితే డంత త్వరలో ఎంత భూమిని సాగులోకి తేగలుగుతాము అనే దానికి ప్రాధాన్యం యివ్వవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

ఎక్కడ నీరు ఉంటే , అక్కడ అభివృద్ధి ఉంటుంది. ఎక్కడ నీరు ఉంటే అక్కడ నాగరికత పెరుగుతుంది. ప్రజల జీవన ప్రమాణము, ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది . ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. నీరు మనం అందించవలసిన అత్యంత ఆవశ్యకం అన్న విషయంలో రెండవ అభిప్రాయం లేదు.

మనకు ఉన్న కృష్ణా, గోదావరి, వంశధార, పెన్నా నదీ జలాలను మనం ఒక్క బొట్టు కూడా సముద్రం లోకి వెళ్లకుండా మన రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడాలన్న ఆకాంక్ష అందరికీ ఉంది.

రాష్ట్రంలో కొత్త భూమిని సాగులోకి తెచ్చేందుకు మనం ఆలోచించడంతోబాటు , రాష్ట్రం మరొక ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాము. ఇందాక గౌరవ సభ్యులు చిన్నా రెడ్డి గారు చెప్పారు. గత 5 లేక 6 సంవత్సరాలుగా కాలువల క్రింద ఉన్న వ్యవసాయ భూమి తగ్గుతున్నది . దాదాపుగా రెండు లక్షల ఎకరాల భూమి తగ్గింది. అయితే ఓవరాల్‌గా ఒక ప్రక్క పెరుగుతున్నది. ఎందుకంటే బోర్ బావుల వల్ల, లేకపోతే ట్యాంకుల వల్ల మరొక కారణం వల్ల గానీ పెరుగుతున్నది తప్ప ఈ రాష్ట్రంలో కాలువల ద్వారా వ్యవసాయం అవుతున్న భూముల సాగు యొక్క ఎకరాల శాతం తగ్గుతుంది.
మ.1.10

ఏ కారణాన తగ్గుతున్నాయో ప్రభుత్వం ఆ కారణాలు కనుకొన్నారా, వాటిని సరిదిద్దడానికి ఏ విధమైనటువంటి చర్యలు తీసుకోవాలో ఆలోచించవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. కృష్ణానది మీద ప్రాజెక్టులు కట్టుకుంటే శ్రీసైలం ప్రాజెక్టు నిండితే నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీరు వస్తుంది, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండితే ప్రకాశం బ్యారేజికి నీరు వస్తుంది. కాని ఏ సంవత్సరమైన వర్షాలు పడకపోతే ఈ ప్రాజెక్టుల క్రింద ఉన్న ఆయకట్టు ప్రాంతానికి నీరు ఇవ్వలేక పంటలు నష్టపోతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? దానిని సరిచేయడానికి ఏ విధమైనటువంటి చర్యలు తీసుకుంటున్నారు? ఉదాహరణకు ఈ రోజు కృష్ణానది కుడి కాలువ కొమ్మమూరు కాలువ క్రింద గుంటూరు, ప్రకాశం జిల్లాలో నీరు అందక , నీరు ఇవ్వమని రైతులు మొరపెట్టుకుంటే , 2,3 నెలలకు నీటిని విడుదల చేస్తే , రైతులు ఆలశ్యంగా నాట్లు వేస్తే ఈల్డు పర్ ఏకర్ రైతులు నష్టపడుతూవుంటే ఏవిధమైన చర్యలు తీసుకోవాలో ఆలోచించుకోవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. ఉన్న ఆయకట్టు తగ్గిపోతున్న విషయమై మనం ఆలోచించవలసిన అవసరం వున్నది. నాగార్జునసాగర్ కాలువ క్రింద టైలాండ్ భూములకు నీరు అందడం లేదు. కొత్త భూములను సాగులోకి తీసుకురావడంతోబాటు , స్టెబిలైజేషన్ ఆఫ్ ఎగ్జిస్టింగ్ ఆయకట్టు

, ఎక్కడైతే ఆయకట్టులో చేర్చబడి అది స్దిరత్వంలేదో దాని సంగతి కూడా ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. గోదావరి జలాలో దాదాపు 800 టిఎంసిల నీరు మనకు ఉపయోగంలేకుండా సముద్ర జలాలలోకి పోతున్నాయి. కాబట్టి ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, దొమ్మగూడెం, పోలవరం ప్రాజెక్టులు ప్రభుత్వం తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం కూడా ఆలోచిస్తుంది. భారతీయ జనతా పార్టీ కూడా వృధాగా పోతున్నటువంటి గోదావరి జలాలను సద్వినియెగాంలోకి తీసుకొచ్చినట్లయితే ఆంధ్రప్రదేశ్ను స్వర్ణాంధ్రగా మనం తయారు చేసుకొనే అవకాశం ఉంటుందని భావిస్తున్నాను. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల ప్రజలు పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు వస్తుంది గోదావరి జలాలు మా ప్రాంతానికి వస్తాయని ఎదురు చూస్తున్నారు. మన రాష్ట్రంలో జంటనగరాల తరువాత అత్యంత వేగంగా విశాఖపట్టణం అభివృద్ధి చెందుతుంది. విశాఖనగర ప్రజలు కూడా గోదావరి జలాలు ఎప్పుడు వస్తాయి ప్రజలయొక్క దాహర్తి ఎప్పుడు తీరుతుందా అనే మాట, మంచినీరు ప్రారిశ్రామిక అవసరాలకు ఎప్పుడు మరలిస్తారని ఎదురు చూస్తున్నారు. ఈ పుస్తకంలో ఇండస్ట్రీయల్ వాటర్ సప్లయి ప్రాజెక్టు అనే విషయాన్ని మెన్షన్ చేశారు. దాదాపుగా 158 మిలియన్ల గ్యాలెన్సు పర్డే వాటర్ని అంటే దాదాపుగా 9.54 టిఎంసి లను గోదావరి నుంచి ఇప్పుడు ఉన్నటువంటి ఏలేరు లెఫ్ట్ మెయిన్ కాలువ ద్వారా విశాఖపట్టణానికి తరలించాలనేటటువంటి ఆలోచన 1995లోనే ఆలోచించినప్పటికి దీనికి 390 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఈ పుస్తకాలలో ప్రతిపాధించినప్పటికి ని , 20022003 లో మూడు లక్షల 54 వేల రూపాయలు ఇచ్చారు, ఇది దేనికి ఖర్చు పెడతారు? ఈ 400 కోట్ల రూపాయలు ప్రాజెక్టు కోసం ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నటువంటి ప్రాజెక్టు విజయవంతం అవడానికి ఇది కారణమవుతుంది. హైద్రాబాదు రాజకీయ రాజధాని అయితే విశాఖపట్టణం ఒక పారిశ్రామిక రాజధానిగా, ఆర్థిక రాజధానిగా , సాంస్కృతిక రాజధానిగా , ఒక పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం విశాఖపట్టణాన్ని అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నప్పుడు తప్పకుండా ఈ ప్రాజెక్టుని త్వరగా తీసుకోవలసిన అవసరం వున్నది. పారిశ్రామిక అవసరాలతోబాటు ఈ ప్రాజెక్టు నీటిని విశాఖపట్టణంయొక్క ప్రజలకు మంచినీటి అవసరాలకు వాడతామనే విషయాన్ని ఎక్కడ ప్రతిపాదించలేదని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఈ యొక్క ఇండస్ట్రియల్ వాటర్ సప్లయి ప్రాజెక్టులో విశాఖపట్టణంలో ఉన్న ప్రజలయొక్క మంచినీటి అవసరాలకు ఉపయోగించాలని చెప్పి మనవిచేస్తున్నాను. మరి కొన్ని ప్రాజెక్టులు ఇంటర్ స్టేట్ డిస్పూట్సు ఉన్నాయి. ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలకు ఉపయోగపడేటటువంటి జంద్యావతి ప్రాజెక్టు ఒరిస్సా రాష్ట్రంతో కొన్ని వివాదాలు వచ్చాయి. ఇటీవలనే అధికారులతో మాట్లాడారు పరిష్కరిస్తామని ప్రభుత్వం చెప్పింది. వివాదాలు ఎంతవరకు వచ్చాయి? ఎప్పుడు పరిష్కరిస్తారు? ఎప్పటికి ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అవుతుంది?దాదాపు నాలుగవ వంతు డబ్బులు ఖర్చు పెట్టి ఉన్నాము. ఈ ప్రాజెక్టు పూర్తి అయినట్లయితే మంచినీటి అవసరాలు తీరుతాయి, విశాఖనగరానికి సాగునీటి తీరేఅవకాశం ఉంది. ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి విశాఖనగర ప్రజలయొక్క మంచినీటి అవసరాలు తీర్చడం కోసం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. గోదావరి జలాలను రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు సద్వినియోగం చేసుకోవడం కోసం తప్పకుండా ఆలోచించాల్సిన అవసరం వుంది. మన రాష్ట్ర బడ్జెటుతో లభ్యం అయ్యే నిధులతో ఈ ప్రాజెక్టులు అన్నీ చేస్తాము అనేది సఫలం అయ్యే అవకాశం కనపడడం లేదు. కాబట్టి ఈ ప్రాజెక్టులను అమలు చేయడం కోసం కావలసిన నిధులను సమకూర్చడానికి ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించుకోవలసిన అవసరం వుంది. దాని గురించి ఆలోచించవలసిన అవసరం వున్నది. రైతులను భాగస్వామ్యం చేయడం లేకపోతే ఇంకొక విధంగా నిధులు తీసుకురావడం కావచ్చు అనేక విషయాలు ఆలోచించి తప్పకుండా ఈ నీటి పారుదల విషయంలో ప్రభుత్వం శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

ఈ రోజున విద్యుత్ విషయానికి వస్తే ప్రత్యేకమైన పరిస్థితి కనిపిస్తుంది. సంతోషకరమైన విషయం ఏమంటే 14 2001నాటికి ఈ రాష్ట్రంలో ఇన్స్టాల్డు కెపాసిటి ఆఫ్ పవర్ జనరేషన్ 7,978 మెగావాట్లు వుంది. ఇందులో జల విద్యుత్, థర్మల్ విద్యుత్, రెండు మెగావాట్లు విండ్ పవర్ వుంది. వెయ్యి మెగావాట్లు సెంట్రల్ సెక్టార్ నుంచి వస్తావుంది. ప్రయివేటు సెక్టారులో 1,079 మెగావాట్లు వుంది. జాయింట్ సెక్టారులో 272 మెగావాట్లు వుంది . ఈ సంవత్సరం మరో సుభసూచికమైనటవంటి విషయం , విశాఖపట్టణం దగ్గర సింహాద్రీ థర్మల్ పవర్ ప్రాజెక్టు నుంచి 500 మెగావాట్ల ఇన్స్టాల్డు కెపాసిటీ వుంది చాలా

సంతోషం .   అట్లాగే  ప్రయివేటు సెక్టారు ప్రాజెక్టు నుంచి 200 మెగావాట్ల పైగా వస్తుంది.  ఈ సంవత్సరం 20022003లో అదనంగా  మరొక వెయ్యి మెగావాట్లు  ఉత్పాదన చేసుకొనేటటువంటి ప్రతిపాదనలు ఉన్నాయి,  గత సంవత్సరం నేను మాట్లాడినప్పుడు కూడా ఒక సూచన చేశాను.   ఈ రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు పూర్తిగా నెరవేరాలంటే ప్రతిసంవత్సరానికి కనీసం 600 నుంచి 800  మెగావాట్లు అదనపు విద్యుత్ పొందినప్పుడే  దానికి కావలసినటువంటి ప్రతిపాదనలు తయారు చేసుకున్నప్పుడే  మనయొక్కఅవసరాలు తీరుతాయి.  దీర్ఘకాల దృష్టితో ఈ యొక్క విషయాన్ని ఆలోచించుకోవాలని ప్రతి సంవత్సరం   మన ప్రొడక్షన్ పెంచుకోవలసిన అవసరం   వున్నదని విషయాన్ని నేను మాట్లాడడం జరిగింది. మ.1.20

ఉత్పత్తి పెరుగుతోంది.  విద్యుత్ లభ్యత పెరుగుతుందని సంతోషిస్తున్నాము.  ఈ విద్యుత్ లభ్యతతోపాటు మన రాష్ట్రం విద్యుత్ మిగులు రాష్ట్రంగా స్థాయి పెంచుకోబోతున్నదని తెలుసుకోవటానికి నేను సంతోషిస్తున్నాను.  ఎక్కడైనా పరిశ్రమలో ఉత్పత్తి పెరిగితే, ఉత్పాదన పెరిగితే వస్తువులు చౌకగా లభిస్తాయి.  ఎక్కువ తయారయ్యే కొద్దీ వస్తువులు తక్కువ ధరకు లభిస్తాయి. విద్యుత్‌శాఖ పనితీరు ఏమిటో, మన పనితీరు ఏమిటోగాని విద్యుత్ ఉత్పత్తి పెరుగుతుంటే ఆ శాఖకు నష్టం పెరుగుతోంది, ప్రజలపై భారం పెరుగుతోంది, విద్యుత్ ఛార్జీలు పెరుగుతున్నాయి.  ప్రపంచంలో అన్ని రంగాలలో ఉత్పత్తి పెరుగుతుంటే ధరలు తగ్గుతున్నాయి, ఉత్పత్తి పెరగుతుంటే ప్రజలకు సౌకర్యవంతం అవుతుంది.  కాని ఈ రంగంలో భయంకరమైన పరిస్థితులు కన్పిస్తున్నాయి.  ఉత్పత్తి పెరిగితే శాఖకు నష్టం వస్తోంది.  ఏ సిద్ధాంతం ప్రకారం ఈవిధంగా జరుగుతుందో తెలియటంలేదు.  ఈ పరిస్థితి ఎందుకు ఉత్పన్నమౌతోంది?  ఎక్కడ తప్పు జరుగుతోంది?  ఎందుకు ఈవిధంగా వస్తోంది?  ఈ విషయాలపై సమగ్ర పరిశీలన అవసరం ఉన్నది.  ఈ కారణాలన్నీ మనం అన్వేషించవలసిన అవసరం ఉన్నది.

గత సమావేశాలలో చెప్పారు, ధరలు పెంచినప్పుడు చెప్పారు.  అన్ని చర్యలు తీసుకోబోతున్నాము, ఈ ఇబ్బందులకు కారణం విద్యుత్‌శాఖ పనితీరు బాగోలేకపోవటమేనని, పంపిణీ మరియు సరఫరా నష్టాలు పెరుగుతున్నాయని, విద్యుత్ చౌర్యం జరుగుతోందని, విద్యుత్ మీటరింగ్ సరిగాలేదని, మీటర్స్ సరిగా పనిచేయటంలేదని, 100 యూనిట్లు సరఫరా చేస్తే 41 యూనిట్లకు మాత్రమే బిల్లు అవుతోందని, కనుక అటువంటి విపత్కర పరిస్థితుల్లో ధరలు పెంచుతున్నామని, అయినప్పటికీ రూ.1570 కోట్లు సబ్సిడీ ఇస్తున్నామని ఆనాడు చెప్పారు.  విద్యుత్‌శాఖ పనితీరు బాగోలేని కారణంగా పెంచవలసి వచ్చిందని ఆనాడు అనుకున్నాము,  అప్పుడు మీరు చెప్పారు.  పంపిణీ, సరఫరా నష్టాలు తగ్గించబోతున్నామని, బిల్లింగ్ యూనిట్స్ పర్సంటేజ్ పెంచబోతున్నామని, పనిచేయని మీటర్స్‌ను తీసివేయబోతున్నామని, జీరో వాట్స్ బల్స్ వేసుకున్నా కనిపెట్టగలిగే హై యాక్యురసీ ఎలక్ట్రానిక్ మీటర్స్ పెట్టబోతున్నామని, సంస్కరణలు అమలుచేయబోతున్నాము కాబట్టి వాటన్నింటి ద్వారా విద్యుత్‌శాఖ పనితీరు మెరుగుపరచి మెరుగైన సేవలను ప్రజలకు అందిస్తామని ఆనాడు చెప్పారు. కష్టపడైనా రెండు సంవత్సరాలు బిల్లులు కడదామని నేను అప్పుడు ఏమనుకున్నాను.  ప్రభుత్వం తీసుకున్న చర్యలన్నింటిద్వారా ఈసారి బడ్జెట్‌లో విద్యుత్‌శాఖా మంత్రిగారు చాలా సంతోషంగా లేచి తాము రెండు సంవత్సరాల కాలంలో తీసుకున్న ఆయా చర్యల కారణంగా పంపిణీ, సరఫరా నష్టాలు 17% తగ్గించామని, క్రొత్త మీటర్స్ పెట్టటంవలన బిల్లింగ్ యూనిట్స్‌ను 41% నుండి 60% పెంచామని, సంస్కరణల ఫలితాన్ని రాష్ట్ర ప్రజానీకానికి అందించబోతున్నామని, కరెంట్ ఛార్జీలను 5 పైసలు లేక 2 పైసలు లేక 1 పైసా తగ్గించబోతున్నామని సభలో సగర్వంగా ప్రకటిస్తారని నేను ఎదురుచూస్తున్నాను.  ఈనాడు ప్రైవేటు విద్యుత్ ప్రాజెక్ట్‌ల విషయంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా మనం అతి తక్కువ ధరకు ఒప్పందాలు కుదుర్చుకున్నాము.  గౌతమి పవర్ ప్రాజెక్ట్ ఫిక్స్‌డ్ కాస్ట్ అతి తక్కువ ధరకు ఇచ్చాను.  మిగిలిన ప్రాజెక్ట్‌లు కూడా అంత తక్కువ ధరకే ఇవ్వమని చెప్పాము. అతి తక్కువకు ఒప్పందం కుదుర్చుకున్నాము. ప్రైవేటు ప్రాజెక్ట్‌ల ద్వారా ఉత్పత్తయ్యే విద్యుత్‌ను మనం యూనిట్ రూ.2.14 పైసలకు, సెంట్రల్ సెక్టార్‌నుండి రూ.1.94 పైసలకు కొంటున్నాము.  ఎ.పి. జెన్‌కో ద్వారా హైడల్ పవర్ ప్రాజెక్ట్‌లనుండి విద్యుత్‌ను ప్రొడ్యూస్ చేయటానికి 50 పైసలు నుండి 70

పైసలు వరకు ఖర్చవుతుంది.  అదే థర్మల్‌ద్వారా అయినట్లయితే రూ.1.80 పైసలు ఖర్చవుతుంది.  ఎప్పుడైనా అవసరం వస్తే ఇతర రాష్ట్రాలనుండి కొనుగోలు చేస్తున్నామంటున్నారు.  ఇతర రాష్ట్రాలకు రూ.2.80 పైసలు పే చేస్తున్నామని చెబుతున్నారు.

నేను ఒక్కటే అడుగుతున్నాను.  ఇంత తక్కువకు కొనుగోలు చేస్తున్నప్పటికీ ఈనాడు దుకాణాలలో, వాణిజ్య సంస్థలలో యూనిట్‌కు వసూలు చేస్తున్నది రూ.7.45 పైసలు.  మా ఇంట్లో 400 యూనిట్ల పైన కాలిస్తే  నా వద్ద రూ.5.50, అదే పరిశ్రమలైతే వారివద్ద రూ.4.50 యూనిట్‌కు వసూలు చేస్తున్నారు.  మావద్ద ఇంత ఎక్కువ వసూలుచేస్తున్నారు.  ఇంత తక్కువకు విద్యుత్ కొనుగోలుచేసి పరిశ్రమలవద్ద, డొమెస్టిక్ కన్‌జ్యూమర్స్‌వద్ద, షాప్ యజమానులవద్ద ఇంత ఎక్కువ ఎందుకు వసూలు చేస్తున్నారు? రూ.1550 కోట్లు సబ్సిడీ ఇచ్చి ఈనాడు మరలా మీరు ఛార్జెస్ పెంచుతామనే ప్రతిపాదన చెబితే అది ఎంతమాత్రం సమర్థనీయం కాదు, కాదని మనవిచేస్తున్నాను.  ఈరోజు ప్రజలు మరలా విద్యుత్ ఛార్జీలు మోసే పరిస్థితిలో లేరు.  గత శాసనసభ సమావేశాలలో మీరు జిల్లాలవారీగా ఎన్ని యూనిట్లు సరఫరా చేస్తున్నారు, ఎన్ని యూనిట్లు బిల్ అవుతున్నాయనే సమాచారం ఉంచారు. నియోజకవర్గాలవారీగా, ఎమ్.ఎల్.ఎ.లు అధ్యక్షులుగా పరిస్థితులను మెరుగుపరచాలని మీరు సలహా ఇచ్చారు.  గతంలో 41% మాత్రమే బిల్లింగ్ అవుతున్నాయని చెప్పారు.  మీరు తీసుకున్న చర్యల కారణంగా రాష్ట్రంలో ఎన్ని యూనిట్లు సరఫరా అవుతున్నాయి, ఎన్ని యూనిట్లు బిల్లింగ్ అవుతున్నాయి, బిల్లింగ్ ఎంత శాతం  మెరుగైనవనే విషయాలన్నీ స్పష్టంగా చెప్పాలి. మీరు సగర్వంగా లేచి మేము ఈ చర్యలుతీసుకోవటంవలన 5%, 10%, 20% బిల్లింగ్ ఇంప్రూవ్ చేయగలిగామని చెబితే దానియొక్క ఫలితాన్ని మాకు ఇవ్వరా?  ఒకవేళ మెరుగైన అటువంటి చర్యలు తీసుకోకపోతే, విద్యుత్‌శాఖ పనితీరు మెరుగుపడకపోతే విద్యుత్‌శాఖ అవినీతికి, అసమర్థతకు తప్పక మూల్యం చెల్లించాలని చెబుతున్నాను.  మీరు సరైన చర్యలు తీసుకుని దీనిని సక్రమంగా నిర్వహించక భారాన్ని ప్రజలపై మోపాలని చూస్తే ఇబ్బందులు వస్తాయి.

మ. 1.30

ఇంకొక సలహా చెప్పదలచుకున్నాను.  ఈనాడు హైడల్ పవర్ ప్రాజెక్ట్‌లద్వారా చౌక ధరకు విద్యుత్ లభిస్తుంది.  జూరాల ప్రాజెక్ట్‌ను హైడల్ ప్రాజెక్ట్‌గా తీసుకునే అవకాశం ఉన్నది.  అత్యంత చౌకగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునే విద్యుత్ కేంద్రాలను ఏర్పాటుచేసుకోవటానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నం చేయదు?  చౌకగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలిగే విద్యుత్ ప్రాజెక్ట్‌లన్నింటినీ ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వవలసిన అవసరం ఏమిటి?  మాచ్‌ఖండ్‌లో కొంత విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉన్నది. హైడల్ ప్రాజెక్ట్‌లద్వారా 50 నుండి 80 పైసలు లోపే విద్యుత్‌ను ఉత్పత్తి చేసకునే వీలుంది.  చౌకగా దొరికే విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునేందుకు ఎ.పి.జెన్‌కో ఎందుకు ప్రయత్నించదు?  అతి తక్కువ ధరకే ఉత్పత్తి చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఎందుకు ఆలోచించటంలేదు?  ఇది ఆలోచించాలి, ఇది ఆలోచించండి.

మా జిల్లా మంత్రిగారి శాఖగురించి మాట్లాడకపోతే వారు బాధపడతారు.  అధ్యక్షా, ఎ.పి. స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆంధ్రప్రదేశ్ సైన్స్ సెంటర్, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్, ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అనే నాలుగు విభాగాలు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ క్రిందే ఈ రాష్ట్రంలో పనిచేస్తున్నాయి, చాలా సంతోషం.  శాస్త్రీయ పరిజ్ఞానాన్ని సామాన్య ప్రజలకు చేరువగా తీసుకెళ్లి  మన చుట్టుప్రక్కల లభ్యమయ్యే శాస్త్రీయ పరిజ్ఞానంతో తమతమ  వృత్తులను వృద్ధిచేసుకుని, వాటి యొక్క నాణ్యతను పెంచుకుని, వారియొక్క ఆర్థికపరిస్థితిని వృద్ధి చేసుకునేందుకు తీసుకునే కొన్ని కార్యక్రమాలు బాగున్నాయి.  ఆర్గానిక్ ఫామింగ్ విషయంలోగాని, బాంబ క్రాఫ్ట్‌విషయంలోగాని శిక్షణ ఇవ్వటం, హ్యాండ్లూమ్స్, నేచురల్ డైస్, ఆర్నమెంటల్ పాటరీ (అందమైన కుండల తయారీ), బొమ్మల తయారీ అంశాలలో ఆధునిక పద్ధతులను ఉపయోగించుకుని మంచి సేవలు అందిస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాలలో మంచిమంచి  వెదురు ఉత్పత్తులు తయారు చేసే ప్రక్రియ

ఏదైతే ఉన్నదో దానిని స్టడీచేయటానికి మన ప్రాంతంలోని వెదురు తయారీ వృత్తిలో ఉండేవారిని అక్కడకు పంపించి, అక్కడనుండి కొందరిని పిలిపించి ట్రైనింగ్ ఇప్పించటం, మంచి స్కిల్స్‌ను ఇంపోర్ట్ చేసుకునే అవకాశం విశాఖపట్టణం జిల్లాలో అటవీశాఖవారు వారి ఆధ్వర్యంలో కల్పించటం చాలా సంతోషకరమైన విషయం. Ham Rado మీద అవగాహన కల్పించటానికి మంచి కార్యక్రమాలు చేస్తున్నారు.

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కూడా ఈ శాఖ అధీనంలో పనిచేస్తున్నది. హైదరాబాదువంటి నగరాలలో ఒక్క అరగంట కారులోనో, మోపెడ్ పైననో ప్రయాణం చేస్తే ఎంత దుమ్ము, మడ్డి అంటుకుంటుందో మనం చూస్తూనే ఉన్నాము. ముక్కులు పూడిపోతున్నాయి, గొంతు ఎండిపోతున్నది. ఈనాడు మోటార్ వెహికిల్స్ పొల్యూన్ తగ్గించాలనే ఆలోచనతో మోటారు వాహనాలలోఉపయోగించే ఇంధనానికి వేరే ఇంధనాన్ని ఉపయోగిస్తే బాగుంటుందనే ఆలోచన ఉన్నది. సి.ఎన్.జి. మరియు మిగిలిన వాటి విషయాలగురించి ఆలోచంచవలసిన అవసరం ఉన్నది. ఎల్.పి.జి. వాడుకునే వాహనాలను ఎంకరేజ్ చేస్తే రోడ్లమీద మోటారు వాహనాల పొల్యూషన్ తగ్గుతుంది. రెండవ విషయం ఏమంటే పొల్యూషన్ కంట్రోల్‌కు అనుగుణంగా పారిశ్రామిక యూనిట్స్‌గురించి ఆలోచించాలి. ఏదైనా ఒకచోట ఇండస్ట్రీ వస్తే పొల్యూషన్ కంట్రోల్ బోర్డువారు దానికి నిబంధనలు చూడటం సహజం. ఎ.పి. ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ తయారుచేసింది. ఈనాడు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో పరిశ్రమలు నెలకొల్పినవారు వారియొక్క వ్యర్థపదార్థాలను ఏవిధంగా డిస్పోజ్ చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం ఎక్కడైతే పారిశ్రామికవాడలను నిర్మాణం చేయాలని కోరుకుంటుందో అక్కడ తప్పనిసరిగా కామన్ ఎఫ్లుయెంట్ ప్లాంట్‌ను నెలకొల్పే విధంగా నిబంధనలు విధించాలి.

కామన్ ఎఫ్లుయెంట్ ప్లాంట్ లేకుండా ఏ పారిశ్రామికవాడ ఈ రాష్ట్రంలో రాకూడదనే నిబంధన పెట్టాలి. ఇండివిడ్యువల్ యూనిట్స్, ఇండస్ట్రీస్ పొల్యూషన్ కంట్రోల్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలంటే పెట్టుబడులు ఎక్కువ పెట్టాలి. ఎవరూ ఎక్కువ పెట్టుబడులు పెట్టరు కాబట్టి వెనుకాడుతున్నారు, ఇబ్బందులు వస్తున్నాయి. ప్రభుత్వం ఈ విషయంలో, కామన్ ఎఫ్లుయెంట్ ప్లాంట్ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలి. పెరుగుతున్న నగరాలలో వస్తున్న సమస్య ఏమంటే బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్. హాస్పటల్స్ పెరుగుతున్నాయి, ఫెసిలిటీస్ పెరుగుతున్నాయి. వ్యర్థ పదార్థాలు చాలా ప్రమాదకరమైనవి, ప్రజల ఆరోగ్యానికి హానికరమైనవి. పెద్దపెద్ద నగరాలలో, చిన్నచిన్న పట్టణాలలో ప్రజలకు మెడికల్ వేస్ట్ ఏవిధంగా డిస్పోజ్ చేయాలనే తక్కువ ఖర్చుతో అవలంభించదగిన చర్యలను ఆలోచించవలసిన అవసరం ఉన్నది. నేను ప్రస్తావించిన అంశాలపై సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్, విద్యుత్‌శాఖ, ఇరిగేషన్ శాఖలన్నీ కూడా తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ శెలవుతీసుకుంటున్నాను.

MR. DEPUTY SPEAKER: The House is adjourned to meet at 8.30 a.m., on Wednesday, the 13th March, 2002.

(Then the House adjourned at 1.37 p.m., to meet again at 8.30 a.m., on Wednesday, the 13th March, 2002)

* * *